Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

బుధవారం, ఫిబ్రవరి 26, 2025 | సంపుటి - 20 | సంచిక 148 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## సర్వాంగసుందరంగా వేములవాడ



### శివరాత్రి జాతరకు ప్రత్యేకంగా ముస్తాబు

వేములవాడ : ప్రముఖ శైవ పుణ్యక్షేత్రం వేములవాడ రాజరాజేశ్వరస్వామివారి దేవస్థానం మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఆలయంలో మహాశివ రాత్రి వేడుకలు ప్రారంభమయ్యాయి. శివరాత్రి సందర్భంగా 3 రోజులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం ఆచారంగా వస్తోంది. స్థానిక ఎమెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక శ్రద్దతో కార్యక్రమాలు పర్యవేక్షించారు. శివరాత్రి సదర్భంగా రాత్రి 9 గంట లకు నిశిపూజ, అనంతరం మహాశివ రాత్రి పూజలు నిర్వహిస్తారు.

2

# ట్రిలియన్ డాలర్ల ఆర్థికశక్తిగా తెలంగాణ

## లైఫ్ సైన్సెస్ రంగంలో గణనీయమైన ప్రగతి
## బయో ఏషియా సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్ :

హైదరాబాద్‌లో నిర్వహించిన బయో ఏషియా–2025 కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకే పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను అందించే సంస్థలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది. మేము ఇంతకాలం ఉన్నత విద్యపై పెట్టుబడులు పెట్టాం. ఎందరో శాస్త్రవేత్తలు, శాస్త్ర, సాంకేతిక నిపుణులు, ఇంజినీర్ల సమూహాన్ని తయారు చేశాం. జీనోమ్ వ్యాలీని కూడా ఏర్పాటు చేసుకున్నాం. హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియా సేవల రంగానికి ప్రాధాన్యమిస్తాం. హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీతోపాటు ఎన్నో భారీ ప్రాజెక్టులు చేపడుతున్నాం. దేశంలో ఇప్పుడు హైదరాబాద్ ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా అవతరించింది. దేశంలోనే అత్యధిక ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు ఇక్కడే జరుగుతున్నాయి. 3,000 ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెడుతున్నాం. కోర్ సిటీ వెలుపల ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకూ మాన్యుఫ్యాక్షరింగ్ హబ్‌ను అభివృద్ధి చేస్తాం. ప్రపంచంలోని అతిపెద్ద తయారీ కేంద్రాలలో ఒకటిగా దీన్ని నెలకొల్పుతాం. ప్రపంచం నలుమూలాల నుంచీ పెట్టుబడులను ఆహ్వానిస్తాం. ఓఆర్ఆర్.. ఆర్ఆర్ఆర్.. ఈ రెండు రింగ్‌లను రేడియల్ రోడ్లతో అనుసంధానిస్తాం. ఈ రహదారులకు ఇరువైపులా క్లస్టర్లను అభివృద్ధి చేస్తాం. తెలంగాణ భూ పరివేష్టిత రాష్ట్రం. ఒక మెగా డ్రై పోర్టును అభివృద్ధి చేసి ఏపీలోని సీ పోర్టుకు అనుసంధా నించేందుకు ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా సదుపాయాలు మెరుగుపరుస్తాం. 2లో

**ప్రతి ఏటా నిర్వహించే బయో ఏషియా సదస్సు హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా నిలబెట్టిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హెల్త్ కేర్ రంగం భవిష్యత్ నిర్దేశించటంతోపాటు ప్రపంచానికే మార్గదర్శనం చేసేలా బయో ఏషియా దేశ విదేశాలను ఆకర్షిస్తోందని చెప్పారు. దీని ద్వారా అంతర్జాతీయ స్థాయిలో పేరుపొందిన ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్స్, బయోటెక్ కంపెనీలు ఎన్నో హైదరాబాద్ నుంచి పనిచేస్తున్నాయని సీఎం చెప్పకొచ్చారు.**

## కాంగ్రెస్ అంటేనే కరువు

**బీఆర్ఎస్ లేకుండా చేయాలని బీజేపీ, కాంగ్రెస్ కుట్రలు**
**ఎన్ని కుట్రలు చేసినా జనం గుండెల్లో నిలిచేది బీఆర్ఎస్సే**
**హామీల పేరుతో గద్దెనెక్కి.. మాటమార్చిన రేవంత్**

### మాజీ మంత్రి కేటీఆర్



హైదరాబాద్ : రాష్ట్రంలో బీఆర్ఎస్ లేకుండా బీజేపీ, కాంగ్రెస్‌లు కలిసి కుట్రలు పన్నుతున్నాయని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కానీ వారు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల గుండెల్లో నిలిచేది బీఆర్ఎస్సే అని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన మాజీ జడ్పిటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నేత మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. పేదింటి ఆడపిల్లల వివాహాలకు రూ. లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పి మోసం చేశారన్నారు. రూ. 15 వేలు రైతు భరోసా, రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తా అని మాయమాటలు చెప్పారని పేర్కొన్నారు. మిగతా 2లో

## మార్చి 1నుంచే కొత్త రేషన్‌కార్డులు




2

**లక్ష కార్డులు పంపిణీ చేయనున్న అధికారులు**

హైదరాబాద్ : ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్తను అందిం చింది. గత పదేళ్లకు పైగా అన్ని అర్హతలు ఉన్న తెల్లరేషన్‌కార్డు

## హైదరాబాద్‌లో మోగుతున్న డేంజర్ బెల్స్

**గాలిలో తగ్గుతున్న నాణ్యత ప్రమాణాలు**
**24న ఏకంగా 431 ఏక్యూఐ నమోదు**
**సనత్‌నగర్‌లో పరిస్థితులు మరీ దారుణం**

హైదరాబాద్ : హైదరాబాద్ డేంజర్ బెల్స్ మోగుతున్నాయి. ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యంతో.. పరిస్థితి ఆందోళనకరంగా మారగా.. ఇప్పుడు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోనూ ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా.. సనత్‌నగర్‌లో పరిస్థితులు మరీ దారుణంగా మారాయి. సనత్‌నగర్‌లోని ఎయిర్ క్వాలిటీ ప్రమాదకర స్థాయికి చేరుకుంది. సోమవారం (ఫిబ్రవరి 24న) రోజున ఏకంగా 431 ఏక్యూఐ నమోదైంది. మిగతాది 2లో






## పండుగ రోజే ఫ్లైఓవర్ అందుబాటులోకి...

**ఎట్టకేలకు అంబర్‌పేట ఫ్లైఓవర్ పూర్తి**
**ఫ్లైఓవర్‌ను పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి..**
**సిఎం వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**రేవంత్ రెడ్డికి దమ్ము ఉంటే తాను ఎప్పుడు ఎక్కడ తెలంగాణకు అడ్డుపడ్డానో రుజువు చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. పదవుల కోసం పార్టీలు మారి కాళ్లు పట్టుకొనే వాడిని తాను కాదని తేల్చిచెప్పారు.**

హైదరాబాద్ : హైదరాబాద్‌వాసులకు మహా శివరాత్రి కానుక అందించనున్నట్టు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. నగరంలో కొన్నేళ్లుగా నిర్మాణ దశలో ఉన్న అంబర్‌పేట ఫ్లైఓవర్ ఎట్టకేలకు పూర్తయిన నేపథ్యంలో.. బుధవారం నుంచి అందుబాటులోకి రానున్నట్టు కిషన్ రెడ్డి ప్రకటించారు. అంబర్ పేట ఫ్లైఓవర్‌పై రేపటి నుంచి రాకపోకలు ప్రారంభించనున్నట్టు తెలిపారు. మంగళవారం ఉదయం అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను కిషన్ రెడ్డి పరిశీలించారు. గోల్నాక నుంచి అంబర్‌పేట ఇరానీ హొటల్ వరకు

## గల్లంతైన వారి రక్షణకు చర్యలు

**ప్రమాదవశాత్తు ఘటనలపై విమర్శలు తగవు**
**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**



**ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం చోటు చేసుకుని మూడు రోజులు గడుస్తుంది. టన్నెల్‌లో గల్లంతైన ఎనిమిది మంది ఆచూకీపై ఇంకా స్పష్టత లేదు. రెస్క్యూ టీమ్స్ పలుమార్లు టన్నెల్‌లోకి వెళ్లి ముందుకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో తిరిగి వచ్చాయి. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రెస్క్యూ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.**

నల్లగొండ : టన్నెల్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తిరిగి తీసుకురావడానికి సర్వ శక్తులా ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో అత్యంత నిపుణులైన 10 ఏజెన్సీలు ఈ రెస్క్యూలో పనిచేస్తు న్నాయి.. ఇండియన్ ఆర్మీ, ఇండియన్ నేవీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి, జియాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ అన్నీ కలిసి పనిచేస్తున్నాయని మంత్రి ఉత్తమ్ తెలిపారు. ముఖ్యమంత్రి కూడా ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు.. ప్రమాదం జరిగిన వెంటనే వేగంగా స్పందించామని మంత్రి పేర్కొ?న్నారు. ఇలాంటి ప్రమాదాల్లో రెస్క్యూ ఆపరేషన్స్ చేసే అనుభవం ఉన్న వాళ్ళను కూడా ఆహ్వానిస్తున్నాం.. మేము ఇంత చేస్తుంటే.. కొందరు చిల్లర రాజకీయం చేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి దుయ్యబట్టారు. 2లో



## చికెన్‌గున్యా వ్యాక్సిన్ తయారీకి బయోలాజికల్-ఈఫార్మా బవేరియన్ నార్డిక్ కంపెనీతో ఒప్పందం


హైదరాబాద్ : చికెన్ గున్యా వ్యాధి నివారణ కోసం బయోలాజికల్–ఈఫార్మా బవేరియన్ నార్డిక్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్నది. పేద, మధ్య తరగతి ఆదాయం ఉన్న దేశాలకు.. చికెన్ గున్యా వ్యాక్సిన్‌ను అందించాలన్న ఉద్దేశంతో ఈ ప్రాజెక్టు చేపడుతున్నారు. బవేరియన్ కంపెనీతో కుదిరిన వ్యూహాత్మక ఒప్పందంపై .. హైదరా బాద్‌కు చెందిన బయోలాజికల్ కంపెనీ పత్రికా ప్రకటనలో పేర్కొన్నది.

## ఎన్నికల హామీలన్నీ అమలు చేస్తాం

ఎన్నికల హామీలన్నీ అమలు చేస్తాం

**వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని గట్టెక్కిస్తున్నాం**
**సకాలంలో పెన్షన్లు, జీతాలు చెల్లిస్తున్నాం**
**త్వరలోనే డిఎస్సీ కూడా నిర్వహిస్తాం**
**గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంలో సిఎం చంద్రబాబు**

అమరావతి : ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి హామీని తప్పకుండా అమలు చేసి తీరుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే బయటకు తెస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో సీఎం మాట్లాడారు. తల్లికి వందనం సహా.. అనేక పథకాల అమలును ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. తల్లికి వందనం పథకం అమలు వ్యవహారంపై మాట్లాడిన సీఎం..




# సర్వాంగ సుందరంగా వేములవాడ

ఈ క్రమంలో ఆలయంలో ఆర్జిత సేవలు రద్దు చేశారు. ఏటా శిరాత్రి జాగారం కోసం వేలాదిగా భక్తులు తరలివస్తారు. వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇవో తెలిపారు. అలాగే రాజన్నను దర్శించుకునే భక్తులు రాజన్న ప్రసాదాలపై అంతే మక్కువ చూపుతారు. మహాశివరాత్రి జాతరకు రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలనుంచి మూడు నుంచి నాలుగు లక్షల మంది వస్తారన్న అంచనాలో అధికార యంత్రాంగం ఉంది. భక్తులకు రాజన్న లడ్డూ ప్రసాదం అందించేందుకు ఏర్పాట్లు చేసారు. పెద్ద ఎత్తున లడ్డూ ప్రసాదాన్ని అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకున్నారు. మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు స్వామివారి ప్రసాదం అందుబాటులో ఉండేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. మహాజాతర కోసం భారీ ఏర్పాట్లు చేపట్టారు. ఇందులో భాగంగా రాజరాజేశ్వరస్వామివారి ఆలయంతోపాటు అనుబంధ ఆలయాలకు రంగులు వేసి విద్యుద్దీపాలతో అలంకరించారు. యాత్రికుల సౌకర్యార్థం ఆలయ అధికారులు విస్తృతస్థాయిలో ఏర్పాట్లు చేశారు. గతంలో ఎదురైన అనుభవాలను దృష్ట్యా మెరుగైన ఏర్పాట్లు చేపట్టాలనే లక్ష్యంతో పనులను దాదాపుగా పూర్తి చేశారు. ఉత్సవాల్లో ఇబ్బందులు తలెత్తకుండా చూసేందుకు ప్రత్యేక అధికారులను నియమించారు. వివిధ ప్రాంతాలలో బాధ్యతలు కేటాయించారు. జాతర ఉత్సవాలలో పాల్గొనే భక్తుల వసతి సౌకర్యం కోసం చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. ప్రధాన ఆలయం, అనుబంధ ఆలయాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. నిరంతర విద్యుత్ సరఫరా కోసం జనరేటర్లను సిద్ధంగా ఉంచారు. పారిశుధ్య నిర్వహణపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. ఆలయ పారిశుధ్య సిబ్బందితోపాటు తాత్కాలికంగా ఇతర ప్రాంతాల నుంచి పారిశుధ్య కార్మికులను రప్పించింది. చెత్త సేకరణకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసింది. పోలీసు అధికారులు పకడ్బందీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. మహాశివరాత్రి జాతర ఉత్సవాల సందర్భంగా ఆర్టీసీ సంస్థ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను నడిపిస్తోంది. రాజరాజేశ్వరస్వామివారి ఆలయంతోపాటు అనుబంధ ఆలయాలకు రంగులు వేసి విద్యుద్దీపాలతో అలంకరించారు. ఆలయ అధికారులతోపాటు రెవెన్యూ, మున్సిపల్, పోలీసు, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగం, సెస్, ఆర్అండ్బీ, వైద్య ఆరోగ్య శాఖ, ఆర్టీసీ, ఎక్సైజ్, అగ్నిమాపక విభాగం తదితర ముఖ్య శాఖల అధికారులు ఏర్పాట్లలో పాలుపంచుకున్నారు. జాతర ఉత్సవాల్లో ఇబ్బంది లేకుండా జరగడానికి వీలుగా ప్రత్యేక అధికారులను నియమించి ప్రాంతాలు, అంశాల వారీగా బాధ్యతలు కేటాయించారు. యాత్రికులకు వసతి సౌకర్యం, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, క్యూలైన్ల క్రమబద్ధీకరణ, వాహనాల పార్కింగ్, బందోబస్తు తదితర ఏర్పాట్లు పూర్తయ్యాయి. జాతరకు వచ్చే భక్తులకు సమాచారం తెలియడానికి వీలుగా పట్టణంలో పలు చోట్ల జాతర ఏర్పాట్లకు సంబంధించిన వివరాలు, చిత్రాలతో కూడిన మ్యాపుల ఫ్లెక్సీ బోర్డులను ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వేములవాడకు చేరుకోవడానికి వీలుగా ఆర్టీసీ సంస్థ హైదరాబాద్, వరంగల్, నర్సంపేట, కోరుట్ల మెట్పల్లి, ఆర్మూర్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల, కొండగట్టు తదితర ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులు నడిపిస్తోంది.

# ఎన్నికల హామీలన్నీ అమలు చేస్తాం

ఈ పథకాన్ని మే నెలలో అమలు చేస్తామని చెప్పారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా.. పథకాన్ని అమలు చేస్తామన్నారు. మే నెలలో ఈ పథకం డబ్బులు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. రైతుకు భరోసా కల్పించే విషయంలో తాము చెప్పినట్లుగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు సీఎం. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా కేంద్రం ఇచ్చే కిసాన్ సమ్మాన్ నిధి యోజన రూ. 6000, రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.14 వేలు కలిపి మొత్తం రూ. 20వేలు ఇస్తామన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతిదీ అమలు చేస్తామని ముఖ్యమంత్రి మరోసారి ఉద్ఘాటించారు. ఇక దివ్యాంగులకు రూ. 3 వేల నుంచి రూ. 6 వేలు పింఛను పెంచామన్నారు. సాధారణ పింఛన్‌ను రూ. 3 వేల నుంచి 4 వేలకు పెంచామన్నారు. రూ. 33 వేల కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం పింఛన్లు ఇచ్చే దేశంలోనే ఏకైక కార్యక్రమం ఇది అని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఎన్ని కష్టాలు ఉన్నా గవర్నమెంట్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అందరికీ సమయానికి జీతాలు ఇస్తున్నామని, ఈ విషయాన్ని గర్వంగా చెబుతున్నామని సీఎం చెప్పారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక.. అన్న క్యాంటిన్లు మూసేశారని.. ఇప్పుడు తాము తిరిగి ప్రారంభించామన్నారు. పేదలకు దీపం కార్యక్రమం ద్వారా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని హామీ ఇచ్చామని.. ఆ హామీని అమలు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఈ పథకం ద్వారా 93 లక్షల మందికి దీపం 2 అందుతోందన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి డీఎస్సీ సెలక్షన్ పూర్తి చేసి బడులు తెరుస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇక మత్స్యకారులకు సైతం అండగా ఉంటామని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. మత్స్యకారులకు రూ. 20 వేలు ఇస్తామన్నారు. ప్రతి సంవత్సరం వారికి హాలిడే ఇస్తామని.. ఆ హాలిడే కంటే ముందుగానే ఆర్థిక సాయం చేసి ఆదుకుంటామన్నారు. వైకాపా హయాంలో జరిగిన సభ కౌరవ సభ. కౌరవసభను గౌరవసభ చేశాకే అసెంబ్లీలో అడుగుపెడతానని శపథం చేశా. గౌరవసభను అవమానించే పార్టీ ఇవాళ అసెంబ్లీలో లేకుండా పోయింది. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాననడం ఎప్పుడూ చూడలేదు. సంప్రదాయాలను మరిచి ప్రతిపక్ష హోదా ఇవ్వాలనడం సమంజసమా? ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది మేం కాదు.. ప్రజలు. నిన్న వైకాపా నేతలు కేవలం 11 నిమిషాలే సభలో ఉన్నారని గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తాం అన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం మేం కలిసి పోటీ చేయలేదు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాలనే లక్ష్యంతోనే కలిసి పోటీ చేశాం. వైకాపా పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యమైంది. డబుల్ ఇంజిన్ సర్కార్ లేకుంటే రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయలేమని భావించాం. రాష్ట్రవృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తున్న కేంద్రానికి ధన్యవాదాలని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు 16,384 టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం. మే నెలలో తల్లికి వందనం పథకం అమలు చేస్తాం. ఎంత మంది పిల్లలున్నా అందరికీ అమలు చేస్తాం. కేంద్ర పథకాలకు ఇచ్చిన గ్రాంట్‌ను కూడా గత ప్రభుత్వం వాడేసింది. జల్‌జీవన్ కోసం రూ.80వేల కోట్లు కావాల్సి ఉంటే.. గత ప్రభుత్వం కేవలం రూ.20వేల కోట్లు అడిగింది. అందరూ గర్వపడేలా రాజధాని నిర్మిస్తాం గత ప్రభుత్వంలో రంగుల పిచ్చి ఎక్కువయ్యింది.. సర్వే రాళ్లపైనా బొమ్మలు వేసుకున్నారు. పేదరికం లేని సమాజాన్ని తయారు చేయడమే మా లక్ష్యం. ఇళ్లు లేని పేదలకు ఐదేళ్లలో ఇళ్లు నిర్మిస్తాం. గ్రామీణ పేదలకు 3 సెంట్ల ఇంటి స్థలం ఇస్తాం. ఉగాది రోజున పీ-4 విధానాన్ని ఆవిష్కరిస్తాం. 20లక్షల ఉద్యోగాల కల్పన మా ప్రభుత్వ బాధ్యత. రూ.6.50లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూ పూర్తి చేశాం. తాజా పెట్టుబడుల ద్వారా 5లక్షల ఉద్యోగాలు వస్తాయి. నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు భృతి ఇస్తాం'అని సీఎం బాబు ప్రకటించారు.



# ట్రిలియన్ డాలర్ల ఆర్థికశక్తిగా తెలంగాణ



బయోసైన్సెస్, బయోటెక్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో ప్రపంచంలోనే అత్యుత్తమ పర్యావరణ వ్యవస్థకు చిరునామాగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆవిష్కరణలు, పరిశోధన, అభివృద్ధి, తయారీ, నైపుణ్యాల కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ప్రణాళికతో పని చేస్తున్నాం. నిన్ననే హైదరాబాద్‌లో ఆమ్జెన్ సంస్థ తమ కార్యకలాపాలను విస్తరించింది. ఇది మా సహకారానికి నిదర్శనం. తెలంగాణలో ఉన్న అనుకూలతలు, మా ప్రభుత్వ సహకారాన్ని అందుకోవాలని, మాతో భాగస్వామ్యం పంచుకోవాలని ప్రపంచస్థాయి దిగ్గజ కంపెనీలు అన్నింటినీ ఆహ్వానిస్తున్నాం. సులభమైన పారిశ్రామిక విధానం, మౌలిక సదుపాయాలు, ఆశించినంత మద్దతు అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. దేశ విదేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షించడంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉంది. ఇక్కడ అత్యల్ప ద్రవ్యోల్బణం, అత్యధిక ఉద్యోగాల కల్పన ఉంది. ఇటీవల దావోస్ ప్రపంచ ఆర్థిక వేదికలోనూ తెలంగాణ రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది. విభిన్న రంగాలలో దాదాపు 50,000 ఉద్యోగాలు రానున్నాయి. గతేడాది లైఫ్ సైన్సెస్ రంగంలోనూ రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులను విజయవంతంగా ఆకర్షించాం. దాదాపు 150పైగా ప్రాజెక్టుల్లో ఈ పెట్టుబడులు విస్తరించాయి. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ఫార్మా గ్రామాలు అభివృద్ధి చేస్తున్నాం. ఐదు లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించాలని ఆశిస్తున్నాం. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ కింద కీలకమైన గ్రీన్ ఫార్మా సిటీ వేగంగా అభివృద్ధి చెందుతోంది. అతిపెద్ద ఫార్మాస్యూటికల్ కంపెనీలు అవగాహన ఒప్పందాలపై సంతకం చేశాయి. జర్మన్ కంపెనీ మి÷-టలెని బయోటెక్ జీనోమ్ వ్యాలీలో తన సెల్, జన్యు చికిత్సను ప్రారంభించింది. ఈ వేదిక పైనుంచి మరో నాలుగు బహుళజాతి కంపెనీలను మా పర్యావరణ వ్యవస్థలోకి స్వాగతిస్తున్నాం. 25 సంవత్సరాల్లో ఫార్మా తయారీ, ఐటీ, డిజిటల్ హెల్త్ పవర్ హౌస్‌గా హైదరాబాద్ పేరు నిలుపుకుంది. గతేడాది ఏఐ హెల్త్‌కేర్ సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించాం. దేశవిదేశాల నుంచి బయో ఏషియా సదస్సుకు హాజరైన ప్రముఖుల గొప్ప మనస్సుకు అభినందనలు. మీరందరూ తెలంగాణను అనువైన వేదికగా ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నా. జీనోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డ్ పొందిన ప్రొఫెసర్ పాట్రిక్ టాన్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని' చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఐటి సెక్రటరీ జయేశ్ రంజన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే కరువు

రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి 450 రోజులు అవుతుందని.. రోజుకు ఒకరి చొప్పున 450 మంది రైతులు ఆత్మహత్య చేసుకుకున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఇలాంటి పరిస్థితి ఉందా అని ప్రశ్నించారు. భారతదేశంలో రైతు ఆత్మహత్యలు అత్యధికంగా తగ్గించింది కేసీఆర్ ప్రభుత్వం అని కేంద్రం పార్లమెంట్‌లో చెప్పిందని గుర్తు చేశారు. మరి కాలం తెచ్చిన కరువా..? కాంగ్రెస్ తెచ్చిన కరువా..? అర్థం చేసుకోవాలన్నారు. కేసీఆర్ మీద కోపంతోనే మేడిగడ్డ రిపేర్ చేయడం లేదని ఆరోపించారు. శివుడు గంగను కిందకు తీసుకువస్తే.. కేసీఆర్ గంగను పైకి తెచ్చిండని పేర్కొన్నారు. కానీ రైతులకు మాయమాటలు చెప్పి ఓట్లు కొల్లగొట్టారు అని కేటీఆర్ తెలిపారు. కాళేశ్వరంలో ఒక బ్యారేజ్‌లో ఒక పర్రె వడితే.. దానికి కాంగ్రెస్ నేతలతో పాటు మీడియా ప్రతినిధులు కూడా లొల్లి పెట్టిండ్రు. మరి ఇవాళ సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే ఎవరు మాట్లాడరు. కాంగ్రెస్, బీజేపోడు నోరెత్తడు. ఎస్ఎల్బీసీ టన్నెల్ కూలిపోతే మాట్లాడరు. ఖమ్మం వద్ద పెద్దవాగు కొట్టుకుపోతే ఎవరు మాట్లాడరు. రేవంత్ రెడ్డికి రక్షణ కవచంలా బీజేపీ ఉంది. కాళేశ్వరంలో ఒక పిల్లర్‌కు పర్రె వడితే.. ఎన్డీఎస్ఏ వాలిపోయింది. మరి ఇవాళ ఎస్ఎల్బీసీలో టన్నెల్ కూలి దాదాపు 72 గంటలు అవుతుంది మరి ఎందుకు ఎన్డీఎస్ఏ రాలేదు. ఏ బీజేపోడు మాట్లాడడు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు మాట్లాడం లేదు. ఏం ఇబ్బంది వచ్చింది. సుంకిశాల కూలిపోతే గవినోళ్ల శ్రీనివాస్ ఆర్టీఐ కింద రఖాస్తు పెట్టుకుంటే.. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం.. సమాధానం ఇవ్వమని చెప్పారు అని కేటీఆర్ గుర్తు చేశారు. ఈ రెండే కాదు.. ఎన్నికల ప్రచారంలో మోదీ వచ్చి.. కాంగ్రెస్ పార్టీ అవినీతి ప్రభుత్వాన్ని నడుపుతుంది.. ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ప్రధాని గర్జించిండు. కానీ ఇంత వరకు చర్య లేదు. రేవంత్ రెడ్డి బామ్మర్ది కంపెనీ శోధా 2 కోట్ల లాభం ఆర్జించింది. అమృత్ స్కీంలో రూ. 1137 కోట్ల కాంటాక్ట్ ఇచ్చిండు బామ్మర్ది కంపెనీకి రేవంత్ రెడ్డి. దీని మీద విచారణ చేయాలని సంబంధిత కేంద్రమంత్రికి ఫిర్యాదు చేశాం. ఆరు నెలలు అవుతంది.. ఇప్పటి వరకు స్పందన లేదు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ రైడ్ అయింది.. ఏం జరిగిందో తెలియదు కానీ ఇప్పటి వరకు ఎవరూ నోరు విప్పడం లేదు. ఇవన్నీ దేనికి సంకేతం.. ఎవరు ఎవర్ని కాపాడుతున్నారు. రేవంత్ రెడ్డి బీజేపీ మీద పల్లెత్తు మాట మాట్లాడం లేదు. కేసీఆర్ మీదనే మాట్లాడుతున్నడు. ఈ రాష్ట్రంలో కేసీఆర్ పార్టీ ఉంటే.. కాంగ్రెస్, బీజేపీ ఆటలు సాగవని తెలుసు కాబట్టి.. ఆ ఇద్దరు కలిసి కేసీఆర్ పార్టీని ఖతం చేయాలన్నదే ఆలోచన. అసెంబ్లీ ఎన్నికల్లో కుమ్మక్కై సక్సెస్ అయ్యారని కేటీఆర్ తెలిపారు.

# మార్చి 1 నుంచే కొత్త రేషన్‌కార్డులు

లేకపోవడంతో అనేక మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులు ఇస్తామని హామీ ఇచ్చింది. ఆ హామీ మేరకు మార్చి ఒకటి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు రేవంత్ రెడ్డి సర్కార్ ప్రకటించింది. మార్చి ఒకటిన ఒకే రోజు లక్ష కార్డులు జారీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ మేరకు హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో లక్ష కార్డులను అధికారులు పంపిణీ చేయనున్నారు. కొత్త జిల్లాల ప్రకారం.. హైదరాబాద్- 285, వికారాబాద్ జిల్లా- 22 వేలు, నాగర్‌కర్నూల్ జిల్లా- 15 వేలు, నారాయణపేట జిల్లా- 12 వేలు, వనపర్తి జిల్లా- 6 వేలు, మహబూబ్‌నగర్ జిల్లా- 13 వేలు, గద్వాల్ జిల్లా- 13 వేలు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా- 6 వేలు, రంగారెడ్డి జిల్లా- 24 వేలు చొప్పున లక్ష కార్డులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మార్చి 8 తర్వాత అన్ని జిల్లాల్లో పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. కాగా, 2014 నుంచి తెలంగాణలో నూతన రేషన్ కార్డులు జారీ చేయలేదు. ఈ పదేళ్లలో లక్షల మంది వివాహాలు చేసుకుని వేరుకాపురాలు పెట్టారు. ప్రభుత్వ పథకాలు ఏమైనా అందాలంటే రేషన్ కార్డులు కీలకం. కార్డులు లేక అనేక మంది సంక్షేమ పథకాలను కోల్పోయిన సందర్భాలూ అనేకం ఉన్నాయి. ఈ సమస్యను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలకు నూతన కార్డులు జారీ చేస్తున్నట్లు తీపి కబురు చెప్పింది. ఇందులో భాగంగానే ఈ ఏడాది జనవరి 26న కూడా 16,900 కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేశారు. మరోసారి ఈ ప్రక్రియ చేపట్టి మరికొన్ని కుటుంబాలకు లబ్ధి చేకూర్చేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ప్రజాపాలన, గ్రామ సభల్లో దరఖాస్తులు స్వీకరించిన అధికారులు.. తాజాగా మీ సేవా కేంద్రాల ద్వారా కూడా అప్లికేషన్లు తీసుకుంటున్నారు. వాటిని పరిశీలించిన అనంతరం అర్హులకు నూతన కార్డులను మంజూరు చేయనున్నారు.

# పండుగ రోజే ఫ్లైఓవర్ అందుబాటులోకి...

ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించిన విషయం తెలిసిందే. అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. చాదర్‌ఘట్ నుంచి వరంగల్ వెళ్లే జాతీయ రహదారికి.. గతంలో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రోడ్డు విస్తరణ చేశారని.. కానీ అంబర్‌పేట ఛే నెంబర్ వద్ద రెండు వైపులా శ్మశాన వాటిక ఉండటం వల్ల రోడ్డు విస్తరణ కుదరలేదని తెలిపారు. తాను అంబర్ పేట శాసనసభ్యుడిగా, ఎంపీగా చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి.. శ్మశాన వాటిక ఉన్నందున ఫ్లైఓవర్ నిర్మాణం చేయాలని కోరానని చెప్పుకొచ్చారు. ఈ మార్గంలో విపరీతమైన రద్దీ ఉంటుందని.. స్థానిక ప్రజలు కూడా నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతుంటారని తెలిపారు. ఈ జాతీయ రహదారి గుండా వెళ్లే వరంగల్, ఖమ్మం ప్రజలు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలోనే ఫ్లైఓవర్ మంజూరు చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని అడగ్గా.. ఆయన వెంటనే ఒప్పుకొని మంజూరు చేశారని కిషన్ రెడ్డి తెలిపారు. మరోవైపు.. ఫ్లైఓవర్ కింద రెండు వైపులా స్మశాన వాటికలు ఉండటం వల్ల.. రోడ్డు విస్తరణ ఇబ్బందిగా మారిందని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భూసేకరణ పూర్తి చేయాలని కోరారు. అంబర్‌పేట ప్రజలు అన్ని విధాలుగా సహకరించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చి మిగతా ఐదు చోట్ల భూసేకరణ చేసి రోడ్డు విస్తరణకు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకచోట భూసేకరణకు సంబంధించి రూ.2 కోట్ల 51 లక్షలు చెక్కు తీసుకున్న తర్వాత కూడా స్థలం నేషనల్ హైవే అథారిటీకి అప్పగించలేదని గుర్తుచేశారు. దాన్ని త్వరగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కిషన్ రెడ్డి కోరారు. జీహెచ్ఎంసీ, నేషనల్ హైవే అధికారులతో ఇటీవల తాను ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించినట్టు కిషన్ రెడ్డి తెలిపారు. ఫ్లైఓవర్ కింద మంచి రోడ్డు వేయడంతో పాటు, గ్రీనరీ, బ్యూటిఫికేషన్ చేయాలని అధికారులను సూచించినట్టు తెలిపారు. అయితే.. ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా సాధ్యం కాదని చెప్పారని వెల్లడించారు. ఫ్లైఓవర్ పనులు పూర్తి చేసి ట్రాఫిక్‌ను పైనుంచి పంపిస్తూ.. కింద రోడ్డు, బ్యూటిఫికేషన్ పనులు చేయాలని అధికారులకు సూచించినట్టు విరరించారు. కాబట్టి మిగిలిపోయిన చోట్ల కూడా రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేసి నేషనల్ హైవే అథారిటీకి అప్పగిస్తే ఫ్లైఓవర్ పనులు త్వరగా పూర్తి చేస్తామని చెప్పుకొచ్చారు. ఈ శివరాత్రి నుంచి ఫ్లైఓవర్ మీనుంచి ట్రాఫిక్ వదిలి.. కింద రోడ్డు నిర్మాణం, బ్యూటిఫికేషన్ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. ఈ ఫ్లైఓవర్కు సంబంధించి తాను గతంలో కేసీఆర్‌కు, ఇప్పుడు రేవంత్ రెడ్డికి అనేక ఉత్తరాలు రాసినట్టు తెలిపారు. భూసేకరణను వేగవంతం చేయాలని ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశానన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి.. మిగిలిపోయిన ఆరు చోట్ల భూసేకరణను చేపట్టాలని కోరారు. ఈ ఫ్లైఓవర్ కోసం ఇప్పటి వరకు రూ.338 కోట్లు ఖర్చు చేసినట్టు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ట్రాఫిక్ కష్టాలకు శివరాత్రితో కొంత ఉపశమనం కలుగుతుందని కిషన్ రెడ్డి తెలిపారు.

# ఎండాకాలం రాకముందే నీటికష్టాలు

## కాంగ్రెస్ పాలనలో గడ్డుకాలం తప్పదు : హరీశ్‌రావు

హైదరాబాద్ : కేసీఆర్ పాలనలో హైదరాబాద్ నగరంలో ఏ ఒక్కరోజు కూడా నీటి కష్టాల్లేవని.. కానీ ఇవాళ ఎండాకాలం రాకముందే.. నీళ్ల కష్టాలు మొదలయ్యాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే హైదరాబాద్‌లో తాగునీటి కష్టాలు మొలయ్యాయని హరీశ్‌రావు తెలిపారు. హైదరాబాద్‌లో తాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోంది. వేసవి రాకముందే బోర్లు ఎండిపోతున్నాయి. ప్రజలు డబ్బులు పెట్టి వాటర్ ట్యాంకర్లు తెప్పించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇంతకు ముందెప్పుడూ హైదరాబాద్‌లో ఇలాంటి తాగునీటి సంక్షోభం రాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదికే పరిస్థితి విషమించింది. దేశంలోనే భూగర్భ జలాలు భారీగా క్షీణించిన రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలిచింది. సామాన్యులు నీటి ట్యాంకర్ల కోసం భారీగా డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తోంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అని ఊదరగొట్టుకోవడం సిగ్గుచేటు. బీఆర్ఎస్ హయాంలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించాం. మిషన్ కాకతీయతో చెరువులను పునరుద్ధరించాం. ఎండాకాలంలో కూడా చెరువులు మత్తడులు దుంకినయి. కాంగ్రెస్ పాలనలో చెరువులు ఎండిపోతున్నాయి. నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారంలో మునిగిపోయింది. పాలనపై శ్రద్ధ పెట్టకుండా రాజకీయ కక్ష సాధింపు చర్యలలో బిజీగా ఉన్నారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

# హైదరాబాద్‌లో మోగుతున్న డేంజర్ బెల్స్

సోమవారం మధ్యాహ్నం 3.05 గంటల ప్రాంతంలో ఈ వ్యాల్యూ నమోదైనట్టు పేర్కొన్న టీటీపీసీబీ అధికారులు.. క్రమంగా ఈ లెవెల్స్ తగ్గుతూ వచ్చినట్టు తెలిపారు. మరోవైపు.. నగరంలో సగటున 108 ఏక్యూఐ నమోదైనట్టు అధికారులు తెలిపారు. మరోవైపు.. జూపార్క్‌లో 135, పటాన్ చెరువులో 112 తప్ప గ్రేటర్లో గాలి నాణ్యతను సూచించే 14 స్టేషన్లలో ఎక్కడా 100 ఏక్యూఐ దాటలేదని అధికారులు స్పష్టం చేశారు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్లో గాలి నాణ్యత 0 నుంచి 50లోపు నమోదైతే ఆ గాలి స్వచ్ఛంగా ఉన్నట్టని.. అదే 51 నుంచి 100 వరకు ఉంటే గాలి నాణ్యత సంతృప్తికర స్థాయిలో ఉందని తెలిపిన అధికారులు.. 101 నుంచి 200 మధ్య ఉంటే కాస్త అనారోగ్యకరమని, 200 నుంచి 300 వరకు ఉంటే పూర్ క్వాలిటీ అని, 301 నుంచి 400 వరకు ఉంటే వెరీ పూర్ క్వాలిటీ అని పేర్కొన్నారు. ఇక.. 401 నుంచి 500 వరకు ఉంటే మాత్రం అది అత్యంత ప్రమాదకర స్థాయి అని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో.. సోమవారం సనత్నగర్లో 431 ఏక్యూఐ నమోదు కావటం కాస్త ఆందోళన కలిగించే అంశంగా అధికారులు పేర్కొన్నారు. గతేడాది.. నవంబర్ 25వ తేదీన సనత్నగర్లో 298, డిసెంబర్లో 229, జనవరిలో 171 ఏక్యూఐ నమోదైంది. అయితే.. సనత్ నగర్ ఇండస్ట్రియల్ ప్రాంతం కావడంతో అక్కడ సాధారణంగానే అసాధారణ వ్యాల్యూస్ నమోదవుతుంటాయని అధికారులు తెలిపారు. అయితే.. ఎప్పుడూ లేనంతగా సోమవారం రోజున ప్రమాదకర స్థాయిలో వ్యాల్యూస్ నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. ఇదిలా ఉంటే.. హైదరాబాద్లోని సనత్ నగర్లో ఎయిర్ క్వాలిటీ లెక్కించే మీటర్ పక్కన.. రెండు కంపెనీలకు చెందిన జనరేటర్లు ఉన్నాయని టీజీ పీసీబీ సీనియర్ శాస్త్రవేత్త ప్రసాద్ తెలిపారు. ఒక్కోసారి గాలి ఎక్కువ వీచినప్పుడు ఎయిర్ క్వాలిటీ లెవల్స్ పడిపోతుంటాయని చెప్పుకొచ్చారు. జనరేటర్ల కారణంగానే సోమవారం మధ్యాహ్నం 431 ఏక్యూఐ నమోదై ఉండొచ్చని.. దానికి భయపడాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. కాగా.. సనత్నగర్లో ఉన్న మీటర్ను అక్కడి నుంచి మారుస్తామని ప్రసాద్ తెలిపారు.

# గల్లంతైన వారి రక్షణకు చర్యలు

కాళేశ్వరంలో ఏడుగురు చనిపోతే మేము మాట్లాడలేదు.. శ్రీశైలం పవర్ ప్లాంట్ లో కూడా ఎనిమిది మంది చనిపోతే కూడా ఏనాడు మాట్లాడలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన ప్రమాదం దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. దేశంలోనే గొప్ప ప్రాజెక్టు ఇది.. 45 కి.మీలలో 30 కి.మీ పూర్తి అయ్యిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రతిపక్షాలు మినిమం సెన్స్ లేకుండా మాట్లాడుతున్నాయి.. ప్రాజెక్ట్ పూర్తి ఐతే నల్గొండ జిల్లాలో లక్షల ఎకరాలకు నీరు అందుతుంది.. ఫ్లోరైడ్ బాధ తొలుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో 10 ఏళ్ల పాటు ప్రాజెక్ట్ పనులు నిలిపివేశారని మంత్రి ఆరోపించారు. మరోవైపు.. టన్నెల్‌లో చిక్కుకున్న వారి ప్రాణాలు కాపాడటానికి సర్వ శక్తులా కృషి చేస్తున్నాం.. ప్రమాదం జరిగిన స్థలంలో నీరు లీక్ అవుతోంది.. నీటి ఉధృతి కూడా పెరిగిందని రెస్క్యూ టీమ్స్ చెప్తున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.

## చికెన్‌గున్యా వ్యాక్సిన్ తయారీకి బయోలాజికల్-ఈఫార్మా బవేరియన్ నార్డిక్ కంపెనీతో ఒప్పందం

ఒప్పందంలో భాగంగా తొలుత టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ జరగనున్నది. ఆ తర్వాత వ్యాక్సిన్ ఉత్పత్తి ప్రక్రియ జరుగుతుంది. దిగువ, మధ్య ఆదాయ దేశాలకు వ్యాక్సిన్ సరఫరా చేయాలన్న టార్గెట్‌తో రెండు ఫార్మాల కంపెనీలు డీల్ చేసుకున్నాయి. టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ తర్వాత.. రెగ్యులేటరీ ఆమోదం కోసం కంపెనీ ప్రయత్నించనున్నది. ఆ తర్వాత కమర్షియల్‌గా చికెన్ గున్యా వ్యాక్సిన్‌ను ఉత్పత్తి చేస్తారు. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో ఉన్న ఉత్పత్తి కేంద్రంలోనే వ్యాక్సిన్ తయారీ జరగనున్నది. బయోలాజికల్-ఈ సంస్థ దీని ద్వారా కొత్తగా 300 కొత్త ఉద్యోగాలను కల్పించనున్నది. చికెన్ గున్యా వ్యాక్సిన్‌ను ప్రపంచ దేశాలకు అందించాలన్న ఉద్దేశంతో ప్రాజెక్టును చేపట్టినట్లు బీఈ వెల్లడించింది. అమెరికాలో చికున్ గునియా వ్యాక్సిన్‌కు ఆమోదం దక్కింది. 12 ఏళ్ల వయసు పిల్లలు కూడా అక్కడ ఆ వ్యాక్సిన్ ఇస్తున్నారు. బవేరియన్ నార్డిక్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకోవడం సంతోషంగా ఉన్నట్లు బయోలాజికల్ ఈ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మహిమా ధాట్ల తెలిపారు. దిగువ, మధ్య ఆదాయ దేశాల ప్రజలకు చికెన్ గున్యా వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. వ్యాక్సిన్ ఉత్పత్తి విధానం, సక్సెస్‌ఫుల్ ట్రాక్ రికార్డు వల్ల.. బవేరియన్ నార్డిక్ కంపెనీతో ఒప్పందం కుదర్చినట్లు ఆమె తెలిపారు. తమ కంపెనీ వద్ద ఉన్న అడ్వాన్స్‌డ్, నిష్ణాత తయారీ టెక్నాలజీతో.. పేద దేశాల ప్రజలకు వ్యాక్సిన్‌ను అందించనున్నట్లు ఆమె వెల్లడించారు. తమ ప్రయత్నం ద్వారా ప్రపంచవ్యాప్తంగా చికెన్ గున్యా వ్యాధి నియంత్రణలోకి వస్తుందని, తద్వారా ప్రజా ఆరోగ్య వ్యవస్థ బలపడుతుందని ఆశిస్తున్నట్లు మహిమ పేర్కొన్నారు. చికెన్ గున్యా వ్యాక్సిన్‌కు గ్లోబల్ యాక్సెస్ దక్కేందుకు.. బీఈతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు బవేరియన్ నార్డిక్ కంపెనీ సీఈవో పాల్ చాప్లిన్ తెలిపారు. చిక్ వీఎల్‌పీ పేరుతో వ్యాక్సిన్ రూపొందిస్తున్నారు. దీన్నే వీఎల్పీ రికాంబినాంట్ ప్రోటీన్ వ్యాక్సిన్‌గా పిలుస్తారు.

## పర్యాటకులను ఆకర్షించేలా కుందనపల్లి

# అర్బన్ ఫారెస్ట్ పార్క్ అభివృద్ధికి ప్రణాళికలు

- అర్బన్ ఫారెస్ట్ పార్క్‌లో మరింత గ్రీనరీ పెంచేలా మొక్కలను నాటాలి
- కుందనపల్లి అర్బన్ ఫారెస్ట్ పార్క్ సందర్శించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పర్యాటకులను ఆకర్షించేలా కుందనపల్లి అర్బన్ ఫారెస్ట్ పార్క్ అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అంతర్గాం మండలం కుందనపల్లి అర్బన్ ఫారెస్ట్ పార్కును సందర్శించారు. కుందనపల్లి అర్బన్ ఫారెస్ట్ పార్క్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను, వృక్ష సంపదను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అర్బన్ ఫారెస్ట్ పార్కు సంబంధించిన గేట్ ఆర్చ్, వాకింగ్ ట్రాక్ పనులను పూర్తిచేయాలని అన్నారు. అర్బన్ ఫారెస్ట్ పార్క్ కు సందర్శకులు అధికంగా వచ్చే విధంగా ఏ పనులు చేపట్టాలో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, అర్బన్



ఫారెస్ట్ పార్కును పర్యాటకులకు ఆకర్షణీయంగా తయారు చేయాలని అన్నారు. అర్బన్ ఫారెస్ట్ పార్క్ లో మరింత గ్రీనరీ పెంచే విధంగా మొక్కలను నాటికి సంరక్షణకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా అటవీ అధికారి శివయ్య, ఫారెస్ట్ రేంజ్ అధికారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై పోరాటం

- సిపిఎస్ రద్దుకు కృషి చేస్తా
- ఉపాధ్యాయులు నిజాయితీతో ఓటేయండి
- టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అశోక్ కుమార్

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై పోరాటం చేస్తానని గత 36 ఏండ్లుగా ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడానని, తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే శాసన మండలిలో ఉపాధ్యాయుల గొంతుకనై ప్రశ్నిస్తానని కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై. అశోక్ కుమార్ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉపాధ్యాయులు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీతో మన హక్కుల కోసం పోరాడుతున్న నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీగా గెలిపిస్తే సిపిఎస్ రద్దుకు కృషి చేస్తానని, కాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేసేలా ప్రభుత్వంతో పోరాడుతానని హామీ ఇచ్చారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు చెల్లింపు, హెల్త్ కార్డుల జారీ,



రెసిడెన్షియల్ వసతి గృహ భవనాల నిర్మాణాలు, తదితర సమస్యల పరిష్కారంలో ముందుంటానని హామీ ఇచ్చారు. శాసన మండలిలో ఉపాధ్యాయుల పక్షాన పోరాడే అవకాశాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నబోయిన తిరుపతి, బిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము రమేష్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కాంపెల్లి లక్ష్మన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల కోసం నిరంతరం పోరాడే వ్యక్తి అశోక్ కుమార్ గెలుపుకు సంఘాలకు అతీతంగా ఉపాధ్యాయులు ఓటేయాలని కోరారు. కార్పొరేట్ సంస్థలకు చెందిన వ్యక్తులు గెలిస్తే ప్రభుత్వ విద్య నిర్వీర్యం చేస్తారని, ప్రభుత్వ పాఠశాలలో పని చేసే గెజిటెడ్ హెచ్ఎం, నిరంతర పోరాట నాయకులు అశోక్ కుమార్ అభ్యర్థిత్వాన్ని బలపరచి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కోరారు. సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ పోచయ్య, పర్శరాములు గౌడ్, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు జీవన్ రాజు, సీనియర్ ఉపాధ్యాయులు కోల రాజమల్లు, విశ్రాంత ఎంఈఓ డానియల్, సీనియర్ విశ్రాంత ఉపాధ్యాయులు దేవదానం, సీనియర్ విశ్రాంత హెచ్ఎం నేదునూరి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బీద బిడ్డకు సాయం చేయాలనే ఆలోచన చేయరా...

- శ్రీపాద ట్రస్టు ద్వారా ఒక్కరికైనా సాయం చేసిండ్లా
- చిన్నసారు పుట్టిన రోజున బీద బిడ్డ గుర్తుకు రాలేదా
- 40 ఏండ్ల అధికారానికి కాటారమే కేంద్ర బిందువు
- అబద్ధాలతో సాయం చేసే స్థితిలో లేకుండా చేసిండ్లు
- కులాలను వాడుకోవడం తప్పా పైసా సాయం చేయరు
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 25:** తన ఉన్నత విద్యకు ఆర్థిక స్థోమత అడ్డుగా ఉందని, మెడికల్ సీటు వచ్చినా ఫీజు కట్టలేని స్థితిలో ఉన్న ఓ బీదబిడ్డకు సాయం చేయాలనే ఆలోచన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎందుకు రావడం లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రశ్నించారు. మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాటారం మండల కేంద్రానికి చెందిన జ్యోత్స్న అనే బీద బిడ్డకు మెడికల్ సీటు వచ్చిందని, అయితే ఫీజు కట్టలేని స్థితిలో ఉన్నానని, తన తండ్రి బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్నాడని సాయం చేయాలని నెల రోజుల క్రితం సోషల్ మీడియా, పత్రికల్లో వచ్చిన కథనాలు చక్కర్లు కొట్టాయని ఆయన తెలిపారు. అయితే రెండు రోజుల క్రితం శ్రీపాద ట్రస్టు చైర్మన్ పుట్టిన రోజు సందర్భంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారని, ఈ వేడుకలు నిర్వహించిన వారిలో ఎక్కువగా బీసీ, ఎస్సీ బిడ్డలే ఉన్నారన్నారు. అయితే వేడుకలు నిర్వహించే కాంగ్రెస్ పార్టీ నాయకులకు బీద బిడ్డ గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. శ్రీపాద ట్రస్టు చైర్మన్ పుట్టినరోజు సందర్భంగా ఆ బీద బిడ్డకు సాయం చేస్తారని అనుకున్నానని, కానీ అలాంటి ఆలోచన చేయకపోవడం బాధాకరమన్నారు. స్వాతంత్రం వచ్చిన 78ఏండ్ల చరిత్రలో ఏనాడైనా శ్రీపాద ట్రస్టుద్వారా ఒక్క పేదవాడికి సాయం చేశారా అని ప్రశ్నించారు. అయితే ఎప్పుడు ఎన్నికలు వచ్చినా




సింహబాగంలో కాటారం మండలం కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఇస్తుందని, అలాంటి మెజార్టీ ఇచ్చే కాటారం మండలంలోని ఏ ఒక్కరికైనా సాయం చేశారో చెప్పాలన్నారు. కేవలం మూడు ఓట్లు ఉన్న ఆ కుటుంబానికి 40ఏండ్లు అధికారం ఇవ్వడంలో కాటారమే కీలక పాత్ర పోషించిందన్నారు. అలాంటి కాటారం మండల కేంద్రానికి చెందిన ఓ బీద బిడ్డ తనకు సాయం చేయాలని కోరితే సాయం చేయకపోవడం విడ్డూరమన్నారు. తాను పదేళ్ల కాలంలో మెడికల్ సీట్లు వచ్చిన కనీసం ఐదుగురికి ఫీజు కట్టానని, మరికొంత మంది బీద బిడ్డలకు అమెరికా వెళ్లేందుకు సాయం చేశానన్నారు.కానీ తనపై అబద్దాలు, అబండాలు వేసి సమాజానికి దూరం చేశారని, కనీసం సాయం చేయలేని స్థితికి తీసుకువచ్చారని అన్నారు. బీదబిడ్డ జ్యోత్స్న మెడికల్ సీటు కోసం తాను సాయం చేయలేని పరిస్థితిలో ఉన్నానని



ఆ కుటుంబం తనను క్షమించాలన్నారు. ఓట్లు వస్తేనే నోట్ల కట్టలతో వచ్చే నాయకులు కలెక్షన్ కోసం కార్యాలయాలు సైతం ఏర్పాటుచేశారని ఆయన ఆరోపించారు. అనేక ఏండ్లుగా అమెరికాలోనే ఉంటున్న దుద్దిళ్ల కుటుంబం తమ ఏ సంస్థ ద్వార నైనా బీద బిడ్డకు సాయం చేసే అవకాశం ఉన్నా ఆ దిశగా ఆలోచన చేయలేదని, ఈ మట్టిలో పుట్టిన వాళ్లు ప్రజాప్రతి నిధులైతే ఏ విధమైన పాలన ఉంటుందో, మట్టితో సంబంధం లేకుండా ఉన్న వ్యక్తులకు అధికారం ఇస్తే ఎలా ఉంటారో ప్రజలు గమనించాలన్నారు. మన ఆకలి, కష్టాలు తెలియని వాళ్లు నోట్లతోనే అధికారం వస్తుందనే ఆలోచనలో ఉన్నారని, కులాలను వాడు కుంటారే తప్ప పైసా సాయం చేయరన్నారు. ఇప్పటికైనా ప్రజలు గమనించి ఆలోచన చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## పేదల కష్టాలు తెలిసిన మేధావిని

# ఎన్నికల్లో గెలిపించండి

- తీన్మార్ మల్లన్నటీం జిల్లాధ్యక్షుడు స్వామి..



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మెదక్, అదిలాబాద్, నిజామబాద్, కరీంనగర్ పట్టాభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేదల కష్టాలు తెలిసిన అభ్యర్థిని గెలిపించాలని తీన్మార్ మల్లన్నటీం పెద్దపల్లి జిల్లాధ్యక్షుడు గుండవేణ స్వామి కోరారు. జిల్లాకేంద్రంలోని కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తిగా, పేదవర్గాల నుండి ఎదిగిన విద్యావంతుడిగా, మేధావిగా, బహుజన బిడ్డగా, 19యేళ్ళ ప్రొఫెసర్ ఉద్యోగాన్ని వదలి నిరుద్యోగుల సమస్యను శాసన మండలిలో బలంగా వినిపించగల ప్రసన్న హరిక్రిష్ణకు తాము మద్దతునిస్తున్నట్లు స్వామి పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని నిలదీసి నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం, మెరుగైన విద్యావిధానం కోసం, బడ్జెట్ కేటాయించేలా పోరాటం చేయగల శక్తి హరిక్రిష్ణకు ఉందన్నారు. విద్యను కార్పొరేట్ చేసి వ్యాపారంచేస్తూ, ఆస్తులు సంపాదించు కోడానికి విద్యాసంస్థల యజమానులు పోటీ చేస్తున్నారని, ఈ ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్పాలని స్వామి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు విజయ్ యాదవ్, ములుగు జిల్లా అధ్యక్షులు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, పెద్దపల్లి మండల అధ్యక్షులు నుంపెల్లి శివదాస్, తైతరులు పాల్గొన్నారు.

## సింగరేణి రెస్క్యూ జట్టులో చేరిన

# తొలి మహిళ మౌనిక





**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి కంపెనీలో మహిళా ఉద్యోగులను సైతం రెస్క్యూ సభ్యులుగా శిక్షణ ఇచ్చేందుకు యాజమాన్యం చేస్తున్న యోచనకు అనుగుణంగా అండర్ మేనేజర్ అంబటి మౌనిక నేడు రెస్క్యూ జట్టులో చేరి తొలి మహిళ ఉద్యోగి గా నిలిచింది. ఈ మేరకు ఇటీవలే అండర్ మేనేజర్ ఉద్యోగంలో చేరి కొత్తగూడెం రీజియన్ లోని పి.వి.కే 5వ గనిలో విధులు నిర్వహిస్తున్న అంబటి మౌనిక తొలి మహిళా రెస్క్యూ టీంలో సభ్యులు గా చేరారు. హెచ్.జడ్.ఎల్ కంపెనిలో ఉద్యోగం చేస్తున్న కాలంలో రెస్క్యూ లో శిక్షణా పొందిన మౌనిక సోమవారం సింగరేణి రామగుండం రీజియన్ రెస్క్యూ స్టేషన్‌లో రెస్క్యూ సభ్యురాలిగా చేరింది. ఇక్కడికి వచ్చిన మౌనిక ను రెస్క్యూ స్టేషన్ సూపరిండెంట్ మాధవరావు, అడిషనల్ మేనేజర్ భాస్కర్ రెడ్డి సాధారణంగా ఆహ్వానించి, రెస్క్యూ యూనిఫాం, రెస్క్యూ కిట్లను అందజేశారు. యూనిఫాం, రెస్క్యూ కిట్లను ధరించి ఆమె రీఫ్రెషర్ సాధన ను ప్రారంభించింది.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద

# అన్న ప్రసాద వితరణ






**శామీర్ పేట, ఫిబ్రవరి 25 (ది క్రైమ్ న్యూస్):** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం తరఫున గౌడ సంఘం ఆధ్వర్యంలో, అలాగే శామీర్ పేట గ్రామానికి చెందిన దొంతరబోయిన హన్విక శ్రీ జన్మదినం సందర్భంగా వారి తల్లిదండ్రులు దొంతరబోయిన కార్తీక్- వర్షిత దంపతులు, అలాగే కూకట్ పల్లి కి చెందిన బి వీరేష్ - బి విజయ మహేశ్వరి దంపతులు, వారి కుటుంబ సభ్యులు సాయి తేజస్విని, సాయి చరణ్ లు అన్నదానానికి నిర్వహించారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

# సంపాదకీయం

## చారిత్రక ఘట్టంగా మహాకుంభమేళా

భారతదేశంలో మహోజ్వల ఘట్టం ముగింపు దశకు చేరుకుంది. 144 ఏళ్లకోమారు వచ్చే మహాకుంభమేళా మహాశివరాత్రి పర్వదినంతో ముగియనుంది. ఇప్పటికే 65కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి నట్లు యూపి ప్రభుత్వం లెక్కలు చెబుతున్నాయి. శివరాత్రి బుధవారం మరింతమంది చేరితే అసలు లెక్కలు తేలుతాయి. అయితే పవిత్ర స్నానాలు ఆచరించిన వారి సంఖ్యను చూస్తే ఆశ్చర్యం కలుగక మానదు. ఈ జనాభా భారత జనాభాకు సగంగా ఉండడం విశేషం. దేశవిదేశాల నుంచి కూడా కోట్లాది సంఖ్యలో భక్తులు వచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు, సిఎ యోగి ఆదిత్యనాథ్, ఎపి మంత్రులు పవన్ కళ్యాణ్, లోకేవ్ దంపతులు ఇలా ఒక్కరేమిటి ఎందరో విఐపిలు పుణ్యస్నానాలు ఆచరించారు. స్వల్ప ఘటనలు మినహా ఓ రకంగా కుంభమేళా అద్భుతంగా సాగిందనే చెప్పాలి. మౌని అమావాస్య రోజు జరిగిన తొక్కిసలాట ఒక్కటే కొంత ఆందోళనకు గురిచేసింది. రెండుమూడు చిన్నచిన్న ఘటనలు..అంటే స్వల్ప అగ్నిప్రమాదాల్లాంటివి జరిగాయి. ఇవి మినహా అంతా ప్రశాంతంగా ముగిసింది. ఇందుకు యూపి ప్రభుత్వాన్ని అభినందిం చాల్సిందే. దాదాపు రెండేళ్ల ముందునుంచే ఈ మహాఘట్టం కోసం ఏర్పాట్లు మొదలయ్యాయంటే .. ఎంతగా జాగ్రత్తలు తీసుకున్నారో అర్థం చేసుకోవచ్చు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహాకుంభమేళా ఇక చివరిదశకు చేరింది. ఇవరాత్రి పర్వదిన స్నానాలతో ఈ మహాకుంభమేళా ముగియనుంది. ఈ నేపథ్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు తరలివెళ్తున్నారు. చివరి అమృత్ స్నానం కోసం కోటి మందికిపైగా భక్తులు వస్తారని యూపీ సర్కార్ అంచనా వేస్తోంది. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగానే ప్రయాగ్‌రాజ్‌లో ట్రాఫిక్ ఆంక్షలు విధించింది. భద్రతా ఏర్పాట్లు మరింత పటిష్టం చేశారు. భక్తుల స్నానాలకు ఇబ్బందులు లేకుండా తొక్కిసలాటకు అవకాశం లేకుండా గట్టి ఏర్పాట్లు చేశారు. మంగళవారం సాయంత్రం నుంచి కుంభమేళా ప్రాంతాన్ని 'నో వెహికల్ జోన్' గా అధికారులు ప్రకటించారు. ప్రయాగ్‌రాజ్ మొత్తం ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించారు. అత్యవసర, నిత్యావసర సర్వీసులకు చెందిన వాహనాలను మాత్రమే అనుమతించనున్నట్లు ప్రకటించారు. యాత్రికులంతా ఈ మార్గదర్శకాలను పాటించాలని, అధికారులకు సహకరించాలని ప్రభుత్వం కోరింది.చివరి రోజు అమృత స్నానాల కోసం కోటి మందికిపైగా భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో కుంభమేళా ప్రాంతంలో రద్దీని నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా లక్నో, ప్రతాప్‌గఢ్ వైపు నుంచి వచ్చే యాత్రికుల కోసం ఫాఫామౌ ఘాట్‌ను నియమించారు. రేవాన్, బండా, చిత్రకూట్, మిర్జాపూర్ వైపు నుంచి వచ్చే వారికోసం ఆరైల్ ఘాట్‌ను రిజర్వ్ చేశారు. కౌశాంబి నుంచి వచ్చే భక్తుల కోసం సంగం ఘాట్‌ను కేటాయించారు. మరోవైపు ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే అన్ని ప్రధాన రహదారుల్లో పోలీసులు భారీగా మోహరించారు. వాహనాలు సాఫీగా ముందుకు సాగేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే.. 40 పోలీసు బృందాలు మోటార్‌బైక్‌లపై ఆయా మార్గాల్లో మోహరించారు. ప్రయాగ్‌రాజ్‌ను కలిపే ఏడు ప్రధాన రహదారుల్లో అదనపు డైరెక్టర్ జనరల్, ఇన్‌స్పెక్టర్ జనరల్ స్థాయి అధికారులు విధుల్లో ఉండనున్నారు. కాగా, పౌష్ పూర్ణిమ సందర్భంగా జనవరి 13న ప్రారంభమైన ఈ మహాకుంభమేళా.. ఫిబ్రవరి 26న శివరాత్రితో ముగియనుంది. దాదాపు 45 రోజుల పాటు సాగే ఈ కుంభమేళాకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు కోట్లాదిగా తరలివస్తున్నారు. అక్కడ గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమం (÷సతిల।నితి ÷ాజీనిణజీప)లో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. కుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ దాదాపు 64 కోట్ల మందికిపైగా భక్తులు త్రివేణీ సంగమంలో స్నానాలు ఆచరించినట్లు యూపీ సర్కార్ ప్రకటించింది. ఇక చివరి రోజు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది. ఇదే సమయంలో గిన్నిస్ రికార్డు లక్ష్యంగా పారిశుద్ధ్య కార్మికులు కుంభమేళా ప్రాంతంలో క్లీన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 15,000 మంది పారిశుధ్య కార్మికులు ఇక్కడ నాలుగు జోన్లలో క్లీన్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా చీపురుపట్టి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమాన్ని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు, ప్రయాగ్‌రాజ్ మేయర్ గణేశ్ కేసర్వాని, మహాకుంభ్ ప్రత్యేక ఈవో ఆకాంక్ష రాణా పర్యవేక్షించారు. ఈ రికార్డుకు సంబంధించిన వివరాలను మూడు రోజుల్లో వెల్లడించనున్నట్లు గిన్నిస్ రికార్డు ప్రతినిధులు తెలిపారు. 2019లో ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన కుంభమేళా లో 10 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు పాల్గొని గిన్నిస్ రికార్డులో చోటు దక్కించుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ రికార్డును బ్రేక్ చేయబోతున్నారు. పౌష్ పూర్ణిమ సందర్భంగా జనవరి 13న ప్రారంభమైన ఈ మహాకుంభమేళా.. ఫిబ్రవరి 26న శివరాత్రితో ముగియ నుంది. దాదాపు 45 రోజుల పాటు సాగిన ఈ కుంభమేళాకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు కోట్లాదిగా తరలివచ్చారు. అక్కడ గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. కుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ దాదాపు 63 కోట్ల మందికిపైగా భక్తులు త్రివేణీ సంగమ స్నానం ఆచరించారు. శివరిత్రి చివరిరోజుతో ఈ సంఖ్య మరింత పెరగనుంది. మొత్తంగా మహాకుంభ మేళాతో ప్రపంచం దృష్టిని భారత్ ఆకర్శించిందనడంలో సందేహం లేదు.

# శివుడు అభిషేక ప్రియుడు



జాగరణం శివరాత్రి ప్రత్యేకం

ఏడాదికి ఒక్కరోజైనా శివార్చన చేస్తే ముక్తి

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): శివుడు అభిషేక ప్రియుడే గాకుండా.. అలాగే బిల్వదళ ప్రియుడు. శివుడు ఎలా పిలిచినా అనుగ్రహిస్తాడని అందుకే భోళాశంకరుడని పురాణాలు కూడా చెబుతున్నాయి. అందుకే అభిషేకాలు, బిల్వార్చనలను శివరాత్రినాడు విధిగా చేస్తుంటారు. పరమశివుడు లింగాకారంలో పుట్టినరోజు కావడంచేత శివుడికి ఇష్టమైన ఆ రోజున శివపూజ జరపడం మంచిదని శైవం చెబుతోంది. త్రిమూర్తులలో మూడోవాడు శివుడు. బ్రహ్మ సృష్టికర్త. విష్ణువు సంరక్షకుడు. మహాశివరాత్రి వ్రతాచరణను గురించి లింగ పురాణం పేర్కొంటోంది. వ్రత ఉద్యాపన గురించి స్కందపురాణంలో వివరంగా ఉంది. శివరాత్రి నాడు పగలంతా ఉపవాసం, రాత్రిపూట లింగార్చన, జాగరణం చేస్తారు. లింగార్చన తరువాత పార్వతీ, పరమేశ్వరుల కల్యాణం చేయడం కూడా ఓ అలవాటుగా వస్తోంది. శివరాత్రులు అయిదు రకాలు. అవి.. నిత్య శివరాత్రి, పక్ష శివరాత్రి, మాస శివరాత్రి, మహాశివరాత్రి, యోగశివరాత్రి. నిత్యశివరాత్రి అంటే ప్రతిరోజూ రాత్రిపూట చేసే శివారాధన. పక్ష శివరాత్రి అంటే ప్రతి పదిహేను రోజులకొకసారి శివార్చన కోసం నిర్దేశిరచిన రాత్రి. మాసశివరాత్రి అంటే ప్రతి మాసంలోనూ శివపూజకు ఉద్దేశించిన రాత్రి. మిగతా శివరాత్రులు ఏవి కుదిరినా కుదరకపోయినా ఏడాదికొకసారి వచ్చే మహాశివరాత్రినాడు శివపూజ చేయడం పుణ్యప్రదం. తెలిసైనా, తెలియకైనా కొన్ని నీళ్ళు శివలింగం మీద పోసి మరికొన్ని మారేడు దళాలు ఆ శివలింగంమీద పెడితే భోళాశంకరుడు పరవశించి అలా చేసినవారిని అనుగ్రహించిన కథలు ఎన్నెన్నో మన పురాణాల్లో కనిపిస్తున్నాయి. శివరాత్రినాటి లింగోద్భవ సమయంలో చేసే అభిషేకాలలో కూడా కొన్ని నియమాలున్నాయి. రాత్రి జాగరణం చేస్తూ నాలుగు జాములలోనూ నాలుగు సార్లు నాలుగు రకాలుగా అభిషేకాలు చేస్తుంటారు. మొదటి జాములో పాలతో అభిషేకించి, పద్మాలతో పూజచేసి పెసర పప్పు, బియ్యం కలిపి పులగం వండి శివుడికి నైవేద్యం పెడతారు. రుగ్వేద మంత్ర పఠనం జరుపుతారు. రెండో జాములో పెరుగుతో అభిషేకం, తులసీ దళార్చనచేసి, పాయసం నైవేద్యంపెట్టి యజుర్వేద మంత్రాలను చదువుతారు. మూడోజాములో నేతితో అభిషేకించి, మారేడు దళాలతో అర్చించి, నువ్వుల పొడి కలిపిన తిను బండారాలను నివేదిస్తారు. సామవేద మంత్రపఠన చేస్తారు. నాలుగో జాములో తేనెతో అభిషేకంచేసి నల్ల కలువలతో పూజించి అన్నం నివేదిస్తారు. అధర్వణ వేద మంత్రాలను చదువు తారు. ఇలా అభిషేకాలు చేసే శక్తిలేనివారు అభిషేకం చేసేటప్పుడు శివదర్శనం చేసుకున్నా పుణ్యమే నంటారు. నాలుగో జాము ముగిశాక ఉదయంపూట శివుడిని ఊరేగిస్తారు. ఇలా ఊరేగించడం వెనుక ఓ సామాజిక అంతరార్థం ఉంది. అందుకే భక్తులు శివరాత్రి రోజు అభిషేకం చేసి జాగారం చేయడం ఆనవాయితీగా వస్తోంది. శివుడు మిగతా దేవతలతో పోలిస్తే సులువగా అనుగ్రహం ఇస్తాడని నమ్మిక. శివనామంతో సర్వపాపాలు హరించుకుని పోతాయని అంటారు. అందుకే మనదేశంలో అనే శైవాలయాలు ప్రత్యేకతను సంతరించు కున్నాయి. శివుడు లయకారకుడు. శివారాధకులకు మహాశిరాత్రి పర్వదినం. ఉపవాసం ఈ పండగ ప్రత్యేకత. శివుడు భోళా శంకరుడు కావడంతో అడకుండానే వరాలిచ్చే దేవుడుగా ప్రతీతి. శివరాత్రి రోజు ఉపవాసంతో... రాత్రి అభిషేకించి జాగారం చేస్తే ముక్తి లభిస్తుందని ఆర్యోక్తి. అందుకే శివరాత్రి జాగారాలకు ప్రాధాన్యం ఉంది. ఈశాన సంహిత ప్రకారం శివుడు అర్థరాత్రి సమయంలో తేజోలింగంగా ఆవిర్భవించాడు. అదే లింగోద్భవ కాలం. మహాశివరాత్రి మాఘమాసం కృష్ణపక్షంలో అర్థరాత్రి ఉండే చతుర్దశి తిథినాడు వస్తుంది. చతుర్దశి ఈతిథి శివుడికి ఎంతో ప్రీతికరమైంది. అందులోనూ కృష్ణచతుర్దశి అంటే అమావాస్యకు ముందు వచ్చే చతుర్దశి తిథి మరీ ప్రీతికరమైంది. ఆ కారణంగానే ప్రతి మాసంలోనూ వచ్చే కృష్ణచతుర్దశి తిథులు మాసశివరాత్రులుగా ఉంటాయి. సంవత్సరం లోని పన్నెండు శివరాత్రులలో మాఘమాసంలో వచ్చే శివరాత్రి శివుడికి బాగా ఇష్టమైంది కాబట్టి దాన్ని మహాశివరాత్రి అని అంటారు. కాశితో పాటు జ్యోతిర్లింగ క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు జరుపుతారు. వినాయక చవితి, శ్రీరామ నవమి లాంటి పండుగలలో దేవుళ్లను పగటిపూట పూజిస్తారు. శివరాత్రినాడు శివుడిని రాత్రిపూట మాత్రమే పూజించడం, మిగిలిన పండుగలలా పంచభక్ష్య పరమాన్నా లతో కాక ఉపవాస దీక్షతో శివరాత్రి పండుగను జరుపుకోవడం ఓ విశేషం. యోగి అయినవాడు తన యోగబలం చేత యోగనిద్రలోకి వెళ్లే రాత్రిని యోగ శివరాత్రి అని అంటారు. సాధారణంగా రాత్రిపూట దేవీపూజను, పగటిపూట దేవపూజను చేయడం ఒక ఆచారంగా ఉంటుంది. కానీ శివరాత్రి విషయంలో మాత్రం ఇది భిన్నంగా కనిపిస్తుంది. శివరాత్రి రోజున రాత్రిపూటే శివపూజ జరుగుతుంది. ఇలా శివ ఆరాధన రాత్రిపూట జరగడానికి ఓ కారణం కూడా ఉంది. పూర్వం ఓసారి ప్రళయం వచ్చినప్పుడు అంతా కటికచీకటిగా మారిపోయింది. ఆ సమయంలో లోక కల్యాణం కోసం పార్వతీదేవి శివుడిని గురించి తపస్సు చేసింది. ఆనాటి పార్వతి తపస్సు మెచ్చిన శివుడు ఆ చీకటిని పోగొట్టి మళ్లీ మామూలుగా రాత్రి, పగలు ఏర్పడేలా చేశాడు. దాంతో జీవులన్నీ మళ్లీ ఆనందించాయి. తాను చేసినట్లుగా అంత రాత్రివేళ శివుడిని గురించి పూజలు చేసినవారికి సర్వసుఖాలు కలిగేలా అనుగ్రహిం చమని పార్వతీదేవి శివుడిని ప్రార్థించింది. శివుడు అందుకు అంగీకరించాడు. పార్వతి చేసిన శివపూజకు గుర్తుగా ఆనాటి నుంచి మహాశివరాత్రి పూజా పర్వదినం ఏర్పడింది. ఎవరైనా ఏ కారణం చేతనైనా ఆలయాలకు వెళ్ళి శివదర్శనం చేసుకోలేకపోతే వారికి ఆ ఊరేగింపును చూసి పుణ్యం పొందే భాగ్యం కలుగుతుందని అంటారు.

# శ్రీకాళహస్తిలో ఘనంగా బ్రహ్మోత్సవాలు

### శివరాత్రి దర్శనాలకు భారీగా ఏర్పాట్లు

శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేశారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని వేకువజామున రెండు గంటలకే సర్వదర్శనం ప్రారంభించాలని ముక్కంటి ఆలయాధికారులు నిర్ణయించారు. వేకువజామున ఒంటి గంటలకు లింగోద్భవ దర్శన ఏర్పాట్లు చేయనున్నారు. భవుడి మహా శివరాత్రి ఉత్సవాలకు శ్రీకాళహస్తి సర్వాంగసుందరంగా ముస్తాబైంది. ఇప్పటికే ప్రధాన ఆలయాన్ని ముచ్చటైన రంగవల్లులతో తీర్చిదిద్దారు. గోపురాలకు కొత్త రంగులద్దడంతో కళకళలాడుతున్నాయి. భక్తకన్నప్ప, రామసేతు వంతెనలపైనా, పట్టణవ్యాప్తంగా ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణలు ఆకట్టుకుంటున్నాయి. అరటిచెట్లు, మామిడాకుల పచ్చతోరణాలు, కాషాయరంగు జెండాలతో వీధులు దర్శనమిస్తున్నాయి. తరలి వచ్చే భక్తుల కోసం ఆలయంలో చలువపందిళ్లు ఏర్పాటు చేశారు. చతుర్మాడ వీధులు, సాంస్కృతిక కార్యక్రమాల వేదికైన ధూర్జటి కళాప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు. సన్నిధివీధిలో ఏర్పాటు చేస్తున్న కైలాసం సెట్టింగ్ పనులు జోరందుకున్నాయి. రథాలు, నారద పుష్కరణిలోని తెప్పలను రంగులతో ముస్తాబు చేస్తున్నారు. ఉత్సవ ఏర్పాట్లు ఆలస్యం కావడంతో, ఇప్పటికీ సాంస్కృతిక కార్యక్రమాల షెడ్యూలు ఖరారు కాలేదు. అయితే పలువురు పీఠాధిపతులు, సినీనటులు, గాయకులు, కళాకారులకు ఉత్సవాలకు రావాలని అధికారులు ఆహ్వానం పంపారు. సర్వజగత్తును పరిపాలించే.. సర్వ జగద్రక్షకుడైన సోమస్కంధమూర్తికి.. యాగరక్ష పెట్టాక పురవీధుల్లో ఊరేగింపునకు తీసుకెళ్లడం ఇక్కడి సంప్రదాయంగా వస్తోంది. బ్రహ్మోత్సవ రోజుల్లో ఉత్సవమూర్తులతో నిర్వహించే ఊరేగింపు మహోత్సవానికి ఎంతో ప్రాభవం ఉంటుంది. అందుకే సాధారణ రోజుల వలే కాకుండా.. బ్రహ్మోత్సవ రోజుల్లో.. దేవతామూర్తులు బయటకు వెళ్లాలంటే.. ఆలయంలోని యాగశాల వద్ద నిలిపి యాగరక్ష పెట్టాక మాత్రమే బయటకు తీసుకెళ్లడం సంప్రదాయంగా వస్తోంది. ఆలయంలోని అలంకార మండపంలో ఉత్సవ అలంకరణలు పూర్తయిన శ్రీజ్ఞానప్రసూనాంబిక సమేత సోమస్కంధమూర్తి ఉత్సవమూర్తులను యాగశాల వద్ద యాగకలశాలకు రోజూ హోమాది కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సిద్ధం చేసిన యాగరక్షను ఉత్సవర్లకు అద్దిన తరవాత.. వీళ్లను ఊరేగింపుగా తీసుకెళ్తుంటారు. ఈ విశేషోత్సవాన్ని సందర్శించేందుకు జనం అధిక సంఖ్యలో రావడం విశేషం. ఉత్సవాలను పురస్కరించుకుని గంగాభవానీ సమేత శివయ్య దశకంఠుడిపై పురవిహారం చేస్తాడు.


# భక్తుల రాకతో కిటకిటలాడుతున్న శ్రీశైలం

### భారీగా తరలి రావడంతో సందడిగా గిరులు

శ్రీశైలం : ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీశైలం శ్రీభ్రమరాంబి కామల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు కన్నులపండువగా జరుగుతున్నాయి. భక్తులతో శ్రీశైలం కిటకిటలాడుతోంది. శివనామస్మరణతో ఆలయ పురవీధులు మారుమ్రోగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీభ్రమరాంబా సమేత మల్లికార్జునస్వామి వారికి వాహనసేవలు వైభవంగా సాగుతున్నాయి. శ్రీశైల పుణ్యక్షేత్రం భక్తులతో రద్దీగా మారింది. శివరాత్రి పర్వదినం సందర్భంగా స్వామిదర్శనం చేసుకోవటానికి నల్లమల అటవీప్రాంతం నుంచి భారీగా భక్తులు తరలి రావడంతో శ్రీగిరులు భక్తులతో కోలాహలంగా మారయి. ఆదిదంపతులైన శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లు కల్యాణశోభతో ముస్తాబయ్యారు. ఆలయ ప్రాంగణంలోని అలంకారమండపంలో స్వామి అమ్మవార్లకు అర్చకులు, వేదపండితులు వేదమంత్రోచ్ఛరణ లతో విశేషపూజలు నిర్వహించారు. అనంతరం వేలాది మంది భక్తజనం నడుమ గ్రామోత్సవానికి తీసుకొచ్చారు. ఉత్సవం ముంగిట మహిళల కోలాటాలు, వేషధారణలు, డోలు విన్యాసాలు, నందికోళ విన్యాసాలు, బుట్టబొమ్మలు వంటి సాంస్కృతిక కళారూపాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆలయ ప్రాంగణం నుంచి అడుగడుగునా ఉత్సవమూర్తులకు మంగళహారతులు ఇచ్చుకుంటూ పురవీధుల్లోకి తీసుకువచ్చారు. గంగాధరమండపం వద్ద రంగు రంగుల పుష్పాలు, విద్యుద్దీపాలంకరణలతో ముస్తాబు చేసిన పుష్పపల్లకీలో శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను అధిష్టింపజేసి అర్చకులు మంగళహారతులిచ్చారు.

# నేటికీ నాటకం ఆచరణీయమే

సాహిత్య ప్రక్రియల్లో నాటకానికి విశిష్ట స్థానం ఉంది. అందుకే మహాకవి కాళిదాసు 'నాటకాంతంహి సాహిత్యం' అన్నారు. అనగా అన్ని సాహిత్య ప్రక్రియలలోనూ చివరిగా స్పర్శించవలసిన అంకం నాటకం అని అర్థం. నాటకం, బాణ, ప్రకరణ, ప్రహసన, డిమ, వ్యాయోగ, సమవాకార, వీథి, అంక, ఈహామృగ వంటి దశ రూపకాలలో నాటకం ఉత్తమమైనది. శ్రవణ సహిత దృశ్య రూపకం నాటకం. కాకతీయుల కాలంలో ప్రదర్శించిన క్రీడాభిరామం కూడా ఒక నాటకమే అని చెప్పవచ్చును. అయితే క్రీడాభిరామంలో నాటక లక్షణాలు లేవని కొందరంటారు. మహా పండితులు చెప్పిన నాటక లక్షణాలు సమస్తం అనుసరిస్తూ నాటకం వ్రాయడం, ప్రదర్శించడంలో తప్పులేదు కానీ భాస మహాకవి వంటి వారు వ్రాసిన 'ఊరు భంగం', 'దూత వాక్యం', 'కర్ణ భారం', 'దూత ఘటోత్కచం', 'పాంచరాత్రం', 'అవిమారకం', 'స్వప్న వాసవదత్తము' వంటి రచనలలో నాటక లక్షణాలు సమస్తం ఉండవు అని కొందరు పండితులు అంటారు. నాటకంలో పదిమందిని ఆకర్షించే సన్నివేశాలు, చక్కని సంభాషణలు, ఆకర్షణీయమైన సంగీతంతో కూడుకున్న పద్యాలు, పాటలు, రంగస్థలంపై ఉన్న నటుల నటన పదిమందిని ఆకర్షిస్తే అలాంటి నాటకాలన్నీ ప్రజాదరణ పొందుతూనే ఉంటాయి. అప్పుడు పండితులు చెప్పిన నాటక లక్షణాలు లెక్కలోకి రావు. నిజం చెప్పాలంటే పండితుల నాటక లక్షణాలకు ప్రజాదరణ పొందిన నాటక లక్షణాలకు సంబంధం ఉండదు.. నాటక లక్షణాలలో నాయకుడు ఉత్తముడై ఉండాలి అంటారు. దుష్యంతుడు, హరిశ్చంద్రుడు వంటి నాయకులు ఉత్తములా? అంటే ఎవరి అభిప్రాయం వారిది. ఎవరు ఉత్తములు? ఎవరు మధ్యములు? ఎవరు అధములు? అనే చర్చోపచర్చలు మహా పండితుల నడుమ సాగుతుంటాయి. ఎక్కువ శాతం, నాటక ప్రజాదరణ, పండితుల చర్చోపచర్చలకు భిన్నంగా ఉంటుంది. ఏదేమైనా ఒకప్పుడు తెలుగు నాటకాలు ప్రజలను విపరీతంగా ఆకర్షించాయి. తెలుగు తొలి నాటకం 1860 ప్రాంతాన కోరాడ రామచంద్రశాస్త్రి గారు వ్రాసిన 'మంజరీ మధుకరీయం' అని నాటక చరిత్రకారులు చెబుతున్నారు.



ఆధ్యాత్మికం

# బి.ఆర్.ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా గులాభీ సైనికులు పనిచేయాలి

• భవిష్యత్తు మనదే కలసికట్టుగా ముందుకు సాగుదాం • ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ • కాంగ్రెస్ చేసిన మ్మోసాలను ప్రజలకు వివరించాలి • రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్



**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రాన్ని సాధించింది గులాభీ జెండా తెలంగాణ శ్రేయస్సే లక్ష్యంగా పనిచేసింది తొలి సిఎం కేసీఆర్. బి. ఆర్ ఎస్ శ్రేణులు గులాబీ పార్టీ పటిష్టత గెలుపే లక్ష్యంగా పనిచేయాలని భారత రాష్ట్ర సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. మంగళవారం గోదావరిఖని పట్టణంలోని మార్కండేయ కాలనీలో బిఆర్ఎస్ రామగుండం నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోరుకంటి చందర్ టిఆర్ఎస్ శ్రేణులు ఉద్దేశించి మాట్లాడారు. అబద్దాల హామిలతో గద్దెనేక్కినా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందన్నారు. రాబోయే రోజులు మనవే నని గులాబీ శ్రేణులు వ్యూహాత్మకంగా ముందుకు సాగాలని చందర్ కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన టిఆర్ఎస్ లోనే కొనసాగుతున్న శ్రేణు ల నిబద్ధత ఎంతో గొప్పదన్నారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని, కాంగ్రెస్ మోసపూరిత హామీలను గ్రామ గ్రామాన ప్రతి ఇంటికి వివరించాల్సిన అవసరం ఉందని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రతి పల్లెలో గులాబీ శ్రేణులు కలియతిరగాలని, బిఆర్ఎస్ గెలుపు లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు. రాష్ట్ర సాధన ఉద్యమమే లక్ష్యంగా తాము పని చేశామని అయితే పదవుల కోసం మాత్రం ఉద్యమంలో తిరగ లేదని చెప్పారు. పదవులే ప్రధానంగా, హొదలే లక్ష్యంగా ఉద్యమ పార్టీలో తిరగడం సాధ్యం కాదని పేర్కొన్నారు. ఈ విస్తృతస్థాయి సమావేశంలో ప్రజాక్షేత్రంలో టిఆర్ఎస్ శ్రేణులు తీసుకోవాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణ పై నేతలు, శ్రేణులతో కోరుకంటి చందర్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలోఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మూల విజయ రెడ్డి మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు మాజీ జడ్పిటీసీ అముల నారాయణ మాజీ కార్పోరేటర్లు పెంట రాజేష్ పాముకుంట్ల భాస్కర్ కుమ్మరి శ్రీనివాస్ గాధం విజయ కల్వచర్ల కృష్ణ వేణీ బాదె అంజలి ముదాం శ్రీనివాస్ గోపు అయిలయ్య నడిపెల్లి మురళీధర్ రావు యాదవ్ అచ్చ వేణు నూతి తిరుపతి రాకం వేణు జె .వి.రాజు, బోడ్డు రవీందర్,బోడ్డుపల్లి శ్రీనివాస్ కాల్వ శ్రీనివాస్ చెలకలపల్లి శ్రీనివాస్ మేతుకు దేవరాజ్ కన్నూరి సతీష్ కుమార్ కొలిపాల మధుకర్ రెడ్డి బండారి ప్రవీన్ అర్శనపల్లి శ్రీనివాస్ తుంగపిండి సతీశ్ మెరుగు పోశం జక్కుల తిరుపతి మామిడాల ప్రభాకర్ కొల లత పిల్లి రమేష్, తోట వేణు మేడి సదానందం, బోబ్బిలి సతీష్ కుడుదుల శ్రీనివాస్,మాదాసు రామమూర్తి నిట్టూరి రాజు మహేందర్ ఆవునూరి వెంకటేష్ కొడి రామకృష్ణ చల్లా రవీందర్ రెడ్డి ఆడప శ్రీనివాస్, సత్యం సట్టు శ్రీనివాస్ వీరాలాల్ నీరటి శ్రీనివాస్ ప్రశాంత్ ముదిరాజ్ యాసర్ల తిమ్మెతి ముద్దసాని సంధ్యా రెడ్డి కిరణ్ రామారాజు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 20 లోపు రోడ్లు , డ్రైన్ పనులు పూర్తి చేయాలి

- టీబీ అనుమానితులలో ప్రతి ఒక్కరికి పకడ్బందీగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి
- ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగేలా పటిష్ట కార్యాచరణ
- రామగుండం నగరంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టిన రోడ్డు, డ్రైయిన్ అభివృద్ధి పనులు మార్చి 20 లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం నగరంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద రామగుండం నగరంలోని లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్ ప్రాంతాల్లో 29 కోట్లతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను, 5 కోట్లతో సింగరేణి ఆఫీస్ నుంచి బస్ డిపో వరకు జరుగుతున్న డ్రైయిన్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించి, మార్చి 20 లోపు ఈ పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం అడ్డగుంటపల్లె లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. అర్బన్ ప్రైమరీ సెంటర్ పరిధిలోని గర్భిణీ స్త్రీలకు ప్రసవాలు ఎప్పుడు జరుగుతాయో అంచనా వేస్తూ వివరాలు నమోదు చేయాలని, ప్రసవానికి సమీపంలో గల గర్భిణీ స్త్రీలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగేలా చూడాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగేలా ప్రతిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో టిబి అనుమానితులందరికీ నిర్ధారణ పరీక్షలు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఎన్.సి.డి సర్వే పూర్తి చేసి అభా కార్డులను జనరేట్ చేయాలని అన్నారు. అనంతరం రామగుండం నగర పురపాలక సంస్థ కార్యాలయంలో జరుగుతున్న టీబీ శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఒకేసారి జనం అధికంగా గుమి కూడకుండా, ప్రణాళిక బద్ధంగా అనుమానితులందరికీ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ ఎస్ఈ శివానంద్, ఈఈ రామన్, ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి మణికేశ్వర్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్సు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) సభ్యత్వ నమోదును పెద్దపల్లి జిల్లాలో మంగళవారం జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ సభ్యత్వం స్వీకరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వల్లాల జగన్ హాజరై సభ్యత్వాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న సంఘం టిడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. జిల్లాలోని జర్నలిస్టులు మార్చి 25 తేదీలోపు సభ్యత్వాలను స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పైడాకుల బిక్షపతి,జిల్లా కార్యదర్శి సుంక మహేష్, రవి, సాగర్,సాబీర్ పాషా, శోభన్,ప్రభాకర్ స్వామి లతో పాటు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బాగంగా చివరి రోజు మంగళవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ సభ్యులు స్థానిక 18వ డివిజన్ లో ప్రచారం నిర్వహించారు. కమిటీ సభ్యులు డివిజన్ పరిధిలోని వాడలలో ఇంటింటికి తిరుగుతూ.. పట్టబద్రులను కలుసుకొని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపుకై ఓట్లు అభ్యర్థించారు. ఈ ప్రచారంలో నాయకులు మారేల్లి రాజిరెడ్డి, గుండేటి రాజేష్, మార్క రాజు, జేఏసీ చైర్మన్ టంగుటూరి రాజయ్య, అజయ్, శ్రీను, పాల్గొన్నారు.



# రాజన్న భక్తులకు సింగరేణి రెస్క్యూ సేవలు




**యైటింక్లయిన్కాలనీ, (ది క్రైమ్ న్యూస్):** బుధవారం వేములవాడ రాజరాజేశ్వరుని దేవస్థానంలో అంగరంగ వైభవంగా జరిగే మహా శివరాత్రి వేడుకలకు హాజరయ్యే భక్త జనులకు సేవలందించేందుకు గాను మంగళవారం సింగరేణి రామగుండం రీజియన్ నుండి రెస్క్యూ బృందం బయలుదేరి వెళ్లింది. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఇ.ఓ విజ్ఞప్తి మేరకు సింగరేణి సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆదేశాల మేరకు, 18 మంది సభ్యులతో కూడిన రెస్క్యూ బృందం వెళ్లింది. వారు 3రోజుల పాటు దైవ దర్శనం కోరకు వచ్చే భక్త జనులకు రెస్క్యూ కవరేజ్, ప్రధమ చికిత్స సేవలు అందించడం జరుగుతుందని రామగుండం రెండవ ఏరియా డిజిఎం పర్సనల్ అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ తెలిపారు.

# పకడ్బందీగా మహాశివరాత్రి ఏర్పాట్లు

## - సీఐ నరేందర్



**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 25, (ది క్రైమ్ న్యూస్):** మహాశివరాత్రి వేడుకల్లో భక్తసంద్రానికి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని లక్షెట్టిపేట సీఐ నరేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శివరాత్రి సందర్భంగా గోదావరి నది వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ నరేందర్ మాట్లాడుతూ.. నీటిమట్టం ఎక్కువగా ఉన్నందున లోతట్టు ప్రాంతాలు భక్తులు స్నానాలకు వెళ్లకూడదని, గోదావరి వద్ద గజ ఈత గాళ్లను అందుబాటులో ఉంచామన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రతీక సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. భక్తులు దొంగల బారిన పడకుండా తమ వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ నరేందర్ తో పాటు ఎస్సై సతీష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నెలలుగా జీతాలు చెల్లించని ప్రభుత్వం

- వేతనాలు రాక సమస్యలు ఎదుర్కొంటున్న 1962 సిబ్బంది
- ఉద్యోగాలను వదిలి వెళ్లిపోతున్న 1962 సిబ్బంది




**ధర్మపురి,ఫిబ్రవరి 25,( ది క్రైమ్ న్యూస్ ):** క్షేత్ర స్థాయిలో మూగ జీవాలకు రాష్ట్ర వ్యాప్తంగా 400మంది సిబ్బంది వైద్య సేవలు అందిస్తూ పాడి రైతుల మన్ననలు పొందిన 1962 పశు సంచార వాహన సిబ్బంది కొన్ని నెలలుగా జీతాలు రాక ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతు న్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం 2017 వ సంవత్సరంలో గ్రామాల్లో మూగజీవాల వైద్య సేవల కోసం 1962 పశు సంచార వాహన సేవలను నియోజకవర్గా నికి ఒకటి చొప్పున రాష్ట్రవ్యాప్తం గా 100 వాహనాలు ఏర్పాటు చేసింది, సంచార పశువైద్య వాహనాల ద్వారా పాడి రైతుల రక్షణ మూగజీవాల వైద్య సేవలతో అందరి మన్ననలు పొందింది. క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్న 1962 సిబ్బందికి జీతాలు సమయానికి రాక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతు న్నారు. గత కొన్ని నెలలుగా ప్రభుత్వం నిధులు విడుదల చేయక పోవడంతో జీవికే యాజమాన్యమే జీతాలు చెల్లిస్తూ వస్తున్న ప్రభుత్వం నుంచి బడ్జెట్ కేటాయింపులు లేకపోవడంతో కొన్ని నెలలుగా 1962 సిబ్బందికి జీతాలు అందక ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకు పోతున్నారు. అంబులెన్స్‌లో ఆధునీకరణ మందులు లేవు, పాడైపోయిన వాహనాలు. వైద్యులు సిబ్బంది జీతాలు చెల్లించడానికి ప్రత్యేకమైన బడ్జెట్ నిధులు విడుదల చేయలేదని ఉద్యోగాలను వదిలి వెళ్లిపోతున్నట్లు సిబ్బంది పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మార్వో దిలీప్ కుమార్





**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 25, (ది క్రైమ్ న్యూస్):** పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఈ నెల 27 న నిర్వహించనున్న పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఎమ్మార్వో కుమార్ దిలీప్ కుమార్, సీఐ నరేందర్ సంబంధిత అధికారులతో మంగళవారం పరిశీలించారు. అనంతరం ఎమ్మార్వో మాట్లాడుతూ.. ఈ నెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా గట్టి నిఘా పెట్టాలని, డబ్బు, మద్యం, ఇతర ఆభరణాలు పరికరాల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయకుండా జాగ్రత్త పడాలని, ఎప్పటికప్పుడు దాడులు నిర్వహిస్తూ వాటిని నిరోధించాలన్నారు. ఎన్నికల నిబంధనలు తప్పకుండా పాటించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో తో పాటు సీఐ నరేందర్, ఎస్సై సత్తిష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నడ్డిలు ఇరగొడుతున్న నల్ల... రోడ్డు..!!

## • రోడ్డు వేసి ప్రాణాలను కాపాడండి • ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు వినతిపత్రం



**ధర్మారం,ఫిబ్రవరి,25 (ది క్రైమ్ న్యూస్):** అధ్వానంగా రోడ్డు ఉండటం వలన నడ్డిలు ఇరగొడుతున్న నల్ల రోడ్డు.. ప్రమాదాలకు నిలయంగా మారటం వలన పత్తిపాక యువత ప్రమాదాలు జరగకుండా పలుమార్లు సొంత ఖర్చులతో గుంతలు పూడ్చుడం జరిగింది, చత్రపతి శివాజీ జయంతి వేడుకలకు హాజరైన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రం అందించిన యువకులు ధర్మారం మండలంలోని మల్లాపూర్ ఎక్స్ రోడ్ నుండి పత్తిపాక నర్సింగాపూర్ ల్యగలమర్రి ఎల్లాపూర్ నక్కపల్లి మీదుగా చాలా ఉర్లకు వెల్లె ప్రధాన ఆర్ అండ్ బి రోడ్డు అధ్వానంగా తయారైంది నిత్యం రద్దీగా ఉండి రోడ్ పైన వెల్లె వాహన దారులు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా ఉన్నాయి ఒకటి కాదు రెండు కాదు ఐదు కిలోమీటర్ల మేర మట్టి రోడ్ వలె తయారై గుంతలు ఏర్పడటం వలన ఎదురు ఎదురు గా వాహనాలు తాకి ప్రమాదాలు జరుగి స్పాట్ లో ప్రాణాలు కోల్పోతున్నారు. తూ. తూ.. మంత్రంగా మరమ్మతులు చేసి చేతులు దులుపుకుంటున్నారు పత్తిపాక గ్రామంలో జరిగే లక్ష్మి నరసింహ స్వామి జాతర ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు జాతరకు రావటం జరుగుతుంది కాబట్టి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ముందస్తుగా సంబంధిత అధికారులు స్పందించి కొత్తగా రోడ్ వేసి వాహన దారుల ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు



యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, పత్తిపాక

రి.నెం. 963/2024

తేది: 19/02/2025

విషయం :- ... మరమ్మత్తుల గురించి

For YUVASHAKTHI YOUTH WELFARE ASSOCIATION Pathipaka, (Regd.No: 963/2024)

President General Secretary

YUVASHAKTHI YOUTH WELFARE ASSOCIATION PATHIPAKA Regd.No: 963/2024

# ఉద్యమ నాయకులు వై అశోక్ కుమార్‌ని గెలిపించండి

- ఉపాధ్యాయ సమస్యలు తెలిసినటువంటి విజ్ఞానవంతులను ఎన్నుకోండి
- శాసనమండలి పంపించవలసిన బాధ్యత ప్రతి ఒక్క ఉపాధ్యాయునిది
- బి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము రమేష్

**జమ్మికుంట ఫిబ్రవరి 25 (ది క్రైమ్ న్యూస్):** ఫిబ్రవరి 27వ తారీకు నాడు ఉపాధ్యాయ మిత్రులందరు ఆలోచించి ఓటు వేయవలసి ఉంటుందని,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ లో పోటీ చేసే వ్యక్తులు ఈసారి కార్పొరేట్, రియల్ ఎస్టేట్ రంగాల నుండి రావడం ద బాధాకరమైన విషయమని ఉపాధ్యాయ సమస్యలు తెలిసినటువంటి విజ్ఞాన వంతులను ఎన్నుకొని శాసనమండలి పంపించవలసిన ఆవశ్యకత ప్రతి ఒక్క ఉపాధ్యాయుని పైన ఉందని గత 36 సంవత్సరాలుగా ఉపాధ్యాయ రంగంలో ఉంటూ ఉపాధ్యాయ సమస్యల పైన పూర్తి అవగాహన కలిగిన వై. అశోక్ కుమార్ అనే నాకు మీ మొదటి ప్రధాన్యత ఓటు వేసి గెలిపించి ఉపాధ్యాయ సమస్యల పైన గొంతు విప్పి మాట్లాడేందుకు అవకాశం కల్పించగలరని జమ్మికుంట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వై అశోక్ కుమార్ తెలియజేశారు. అనేక ఉపాధ్యాయ సంఘాలు మద్దతు ఇచ్చి వారిని



శాసనమండలి పంపేందుకు సంసిద్ధంగా ఉన్నాయని ఉపాధ్యాయులు అందరూ ఆలోచించి ఓటు వేయాలని బి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము రమేష్ తెలిపినారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిలబడిన తిరుపతి టి పి టి ఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి గుంటి ఎల్లయ్య, టిపిటిఎఫ్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి అవినాష్, టి పి టి ఎఫ్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు సిహెచ్ పోశయ్య, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి పరశురాములు, టి పి టి ఎఫ్ సీనియర్ ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు పూల రాజమౌళి, దేవానందం, సార్వభద్రస్వామి, నేదురు కనకయ్య, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలపై సబ్బని ప్రభావం!

## • 20వేల మందితో వెంకట్ జూమ్ మీటింగ్ • అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా కార్యాచరణ

**జమ్మికుంట ఫిబ్రవరి 25 (ది క్రైమ్ న్యూస్):** ప్రముఖ సామాజికవేత్త, మల్టీ నేషనల్ కంపెనీ జెన్ ప్యాక్ట్ గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ ప్రభావం గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బలంగా పడే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. వెంకట్ 20వేల మంది పట్టభద్రులతో జూమ్ మీటింగ్లో పలు విషయాలపై దిశా నిర్దేశం చేసినట్టు తెలుస్తోంది. ఉమ్మడి మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, జిల్లాల పరిధిలోని పట్టభద్రులు పెద్ద ఎత్తున ఆన్లైన్ జూమ్ మీటింగ్ లో పాల్గొని సబ్బని వెంకట్ సందేశాన్ని తీసుకున్నట్టుగా సమాచారం. ప్రస్తుతం ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు నిరుద్యోగ సమస్యలపై పోరాడే సామర్థ్యము ఉండకపోవచ్చు అని, అసలు వారు సమస్యల పరిష్కారంపై పోరాడగలరా? నిరుద్యోగులకు సంబంధించిన నోటిఫికేషన్లు అభివృద్ధి తదితర విషయాలపై బలంగా నిలబలగలరా? అంశాలపై ప్రశ్నలు సంధించినట్టుగా సమాచారం. ఎమ్మెల్సీ



ఎన్నికల పోలింగ్కు గంటల వ్యవధి ముందర అభ్యర్థులకు సబ్బని వెంకట్ టెన్షన్ కుట్టుకుందనే చర్చ సైతం రాజకీయ వర్గాల్లో జరుగుతుండడం గమనార్హం. దీంతోపాటు ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల్లో ఎవరికి ఓటు వేయాలని విషయంలో.. సబ్బని వెంకట్ కోడ్ లాంగ్వేజ్ లో సందేశం పంపిస్తారా? ఒకవేళ పంపితే అది ఏ మేరకు ఎవరి పేరు ప్రభావితం చూపుతుంది? అనేది చర్చనీయాశంగా మారింది. నిరుద్యోగ సమస్యల మీద చిత్తశుద్ధితో పోరాడే వారికి మాత్రమే పట్టభద్రులు నిరుద్యోగులు మద్దతు తెలుపాలనే విధంగా సభని వెంకట్ చివరకు సందేశం ఇస్తారా అనే చర్చ కూడా జరుగుతూ ఉండడం ద్వారా ఎమ్మెల్సీ అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నట్టుగా.. రాజకీయ వర్గాల్లో టాప్ నడుస్తోంది. మొత్తంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూస రాజకీయానికి చెక్ పెట్టేలా సభను వెంకట్ వ్యూహం ఉంటుందనేది వారి అనుచరు ద్వారా తెలుస్తోంది.

## ఘనంగా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వెడుకలు ఘనంగా నిర్వహించారు.జిల్లా కేంద్రం లోని మాజీ ఎమ్మెల్యే నివాసం వద్ద పెద్దపల్లి మాజీ ఎంపీపీ బండారి స్రవంతి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జనహృదయ నాయకుడు, పెద్దపల్లి అభివృద్ధి ప్రదాత హరిత మిత్ర అవార్డు గ్రహీత, బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండి రాబోయే రోజులలో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మరింత సేవ చేయాలని మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య, మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, సలేంద్ర రాములు, కొయ్యడ సతీష్ ,ముత్యం లక్ష్మణ్ గౌడ్, ఉత్కము ప్రదీప్, బొంకూరి సంపత్, లవన్ కుమార్, కొయ్యడ శ్రీనివాస్ పెగడ అంజయ్య, బుర్ర నరేష్,ప్రశాంత్ , బి ఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని దాసరి మనోహర్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.



## అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించుకుందాం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 25:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరుస్తున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించుకుందామని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు పిలుపునిచ్చారు. మంగళవారం కమాన్ పూర్ మండల కేంద్రముతో పాటు వివిధ గ్రామాల్లోని పట్టభద్రులను కలిసి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పట్టబద్రులను కోరారు. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో ని పట్టా బద్రులను కలవడం జరుగుతోందని తెలిపారు. ఈనెల 27న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి ప్రతి ఒక్క పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ ప్రచారంలో సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, మాజీ ఉపసర్పంచ్ బొజ్జ సాగర్, సామ్రాట్ రాజేష్, అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకోవాలి

### - సామాజిక కార్యకర్త. పీక కిరణ్

**భూపాలపల్లి/మహా ముత్తారం/ఫిబ్రవరి - 25:(ది క్రైమ్ న్యూస్):** ఈనెల 27న జరగబోయే కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సామాజిక కార్యకర్త పీక కిరణ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు అనేది వజ్రాయుధం లాంటిదని దానిని మనము తప్పకుండా వినియోగించు కోవాలని అంతేకాకుండా పట్టభద్రుల సమస్యలపై కౌన్సిల్లో గలం వినిపించే వ్యక్తికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని పీక కిరణ్ పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు.



## బేగంపేటలో కరెంటు స్తంభాల ఏర్పాటు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 25:** రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని బాపురావు పల్లె ఎస్సీ కాలనీలో మంగళవారం కరెంటు స్తంభాలను ఏర్పాటు చేసినట్లు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కల్వల శంకర్ తెలిపారు.గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాసరి శివ గ్రామంలోని మధ్య స్తంభాలు విరిగిపోయే దశలో ఉన్న స్తంభాలు ఎక్స్టెన్షన్ స్తంభాల సమస్యని ఎన్పీడీసీఎల్ చైర్పర్సన్ దృష్టికి తీసుకువెళ్లడంతో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు బేగంపేట గ్రామానికి నలభై విద్యుత్ స్తంభాలు మంజూరైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కల్వల శంకర్, దాసరి శివ, ముత్తె చంద్రమౌళి, ఇల్లందుల సంజీవ్, నర్సయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

### - డిఆర్డీవో పిడి కళిందిని





**ముత్తారం. ఫిబ్రవరి,25 (ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్, ముత్తారం గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలను, జడ్పీహెచ్ఎస్ పాఠశాలను, కేజీబీవీ పాఠశాలలో డిఆర్డీవో పిడి కళిందిని మధాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు.మెనూ ప్రకారం భోజనంవండారాలేదాఅని పరిశీలించారు.ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ.. నాణ్యమైనా భోజనాన్ని అందించాలని ఇందులో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. పదో తరగతి, ఇంటర్ విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం ముత్తారంలో సీఎంఈజీపీ కింద ఏర్పాటుచేసిన అనుము రామస్వామి డైరీ ఫాంను సందర్శించారు. అనంతరం ముత్తారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో, ఎంపీవో,కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారులు పాటించవలసిన జాగ్రత్తల గురించి తగిన సూచనలుచేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్, ఎంపీవో గోవర్ధన్, ఏపీఎం పద్మ, మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

- పోలీసుల సూచనలు పాటిస్తూ ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి
- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్




**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** రామగుండం కమిషనరేట్ పరిధిలో పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, కమిషనరెట్ అధికారుల సమన్వయంతో కలిసి ఎన్నికలు నిర్వహణ చేపడుతున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. కమీషనరేట్‌లోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్స్ వ్యాప్తంగా పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు 108, లొకేషన్లు 36 ఉన్నాయని తెలిపారు. ఇందులో పెద్దపల్లి జోన్ వ్యాప్తంగా ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు 50 కాగా లొకేషన్లు 15 ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా మంచిర్యాల జోన్ వ్యాప్తంగా ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు 58 కాగా, లొకేషన్లు 21 ఉన్నాయని తెలిపారు. అన్ని పోలింగ్ స్టేషన్లకు నెంబర్ మార్క్ చేయడం జరిగిందని, పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్, జియో ట్యాగింగ్ పూర్తి చేయడం జరిగిందని, రూట్ మొబైల్స్ 19, స్ట్రైకింగ్ ఫోర్స్ 17, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ 05, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి టీమ్స్ 07 ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి పని చేస్తున్నాయని తెలిపారు. ఏసిపిలు 5, సిఐలు 21, ఎస్ఐలు 37, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుళ్లు 111, కానిస్టేబుళ్లు 198, ఆర్మడ్ సెక్షన్ 17.5 సెక్షన్స్ , హెచ్‌జిఎస్ 78 మొత్తం పోలీస్ అధికారులు, సిబ్బంది 560 మందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఏసిపిలు డివిజన్ల పరిధిలో, సిఐలు సర్కిల్ పరిధిలో బందోబస్తు పర్యవేక్షణ చేస్తారని సిపి తెలిపారు. కమిషనరేట్ పరిధిలో పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల ఈ సందర్భంగా ఈ నెల 27న పోలింగ్ ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు ఈ నెల 25 సాయంత్రం 4 గంటల నుండి ఈ నెల 28 ఉదయం 8 గంటల వరకు పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల చుట్టూ 163 బిఎన్ఎస్ఎస్ 2023 సెక్షన్ అమలు చేస్తున్నట్లుగా సిపి తెలిపారు. ఐదుగురు కానీ, అంతకంటే ఎక్కువ మంది కానీ గుంపులు గుంపులుగా తిరగవద్దని, పార్టీ జెండాలు, పార్టీ గుర్తులు, ప్లే కార్డ్స్ ధరించవద్దని, ప్రదర్శించవద్దని తెలిపారు. మైకులు, లౌడ్ స్పీకర్లు వాడరాదని, పాటలు, ఉపన్యాసాలు ఇవ్వకూడదని, ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం లాంటివి నిర్వహించడం నేరంగా పరిగణించడంతోపాటు సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిపి హెచ్చరించారు. ఓటు హక్కు కలిగిన పట్టభద్రులు, ఉపాధ్యాయులు, పోలీసుల సలహాలు, సూచనలు పాటించి ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించాలని సూచించారు.

# గుడుంబా నిర్మూలనకు కృషి చేశాం

- తొర్రూరు ఎక్సైజ్ ఇన్చార్జి సీఐ ఆర్. ప్రవీణ్



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** తొర్రూరు ఎక్సైజ్ పరిధిలోని పలు ప్రాంతాలలో గుడుంబా నిర్మూలనకు పూర్తిస్థాయిలో కృషి చేశామని ఎక్సైజ్ జనగాం ఏపీఈఎస్, తొర్రూరు ఎక్సైజ్ ఇన్చార్జి సిఐ రాజేశుని ప్రవీణ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఇన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.బి.కమలహాసన్ రెడ్డి ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ వరంగల్ డిప్యూటీ కమిషనర్ జి. అంజన్ రావు ఆధ్వర్యంలో జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహించిన దాడులలో 96 కేసులు నమోదు చేసి 117 మంది వ్యక్తులను అరెస్టు చేసి 584 లీటర్ల నాటుసారాయి,3477 కేజీల నల్ల బెల్లం, 261 కేజీల పట్టిక స్వాధీనం చేసుకొని 5130 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 32 వాహనాలను సీజ్ చేయడం జరిగిందన్నారు.217 మంది వ్యక్తులను తహసిల్దార్ ల ముందు బైండ్ ఓవర్ చేయడం జరిగిందని, 16 మంది వ్యక్తులపై బ్రిచ్ కేసులు నమోదు 6 గురు వ్యక్తులను రిమాండ్ చేసి రూ.2 లక్షల 30 వేల జరిమానా కట్టించినట్లు తెలిపారు. జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి. కిరణ్ ఆధ్వర్యంలో వివిధ నేరాలపై పట్టుబడిన 59 వాహనాలకు వేలం వేయడం జరిగిందన్నారు. గత 11 నెలల కాలంలో తొర్రూరు ఎక్సైజ్ పరిధిలోని పలు ప్రాంతాలలో గుడుంబాను పూర్తిగా నిర్మూలించేందుకు తన వంతు కృషి చేశానని అన్నారు. గుడుంబా తయారు, రవాణా చేసిన, నల్ల బెల్లం అమ్మిన రవాణా చేసిన చర్యలు తప్పదన్నారు. గుడుంబా రహిత ప్రాంతంగా మార్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. చట్ట విరుద్ధంగా గుడుంబా అమ్మిన రవాణా చేసిన నల్ల బెల్లం అమ్మిన, రవాణా చేసిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా దాడులు నిర్వహించి గుడుంబా నియంత్రణకు కృషిచేసిన ఎక్సైజ్ ఎస్సైలు, సిబ్బందిలను అభినందించారు.ఈ సమావేశంలో తొర్రూరు ఎక్సైజ్ ఎస్సైలు ఎం.రవళి రెడ్డి, ఎన్. శంకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను సందర్శించిన ఎం.పి.డి.ఓ ప్రవీణ్ కుమార్



**ధర్మారం, ఫిబ్రవరి 25 (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక పాఠశాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఐ. ప్రవీణ్ కుమార్ సందర్శించారు. పాఠశాలకు నూతనంగా మంజూరైనా అదనపు తరగతి గదికి పంచాయితీ రాజ్ డి.యీ రాజమౌళి, ఏ.యీ రాజశేఖర్ లతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. అనంతరం పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో నిర్వహిస్తున్న కిచెన్ గార్డెన్ ను సందర్శించి నిర్వాహకులను అభినందించారు అనంతరం పాఠశాల ఆవరణలో పరిశుభ్రతను, సానిటేషన్ ను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతులకు ప్రాధాన్యతనిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన ఉచిత మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, రెండు జతల యూనిఫామ్ లు, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో గుణాత్మక విద్యను అందిస్తుందని కావున ప్రతీ ఒక్కరూ తమ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లయ్య, ఉపాధ్యాయులు గంద్రాతి శ్రీలత, గ్రామ పంచాయితీ సెక్రెటరీ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు అనేది పట్టబద్రులకు వజ్రాయుధం దానిని సరైన వ్యక్తిని ఎన్నుకోవడానికి ఉపయోగించండి

- స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు





**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి25(ది క్రైమ్ న్యూస్):** ప్రమాదంలో గాయపడిన పట్టభద్రుడు స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు చివరి రోజు కరీంనగర్ జిల్లాలోని వివిధ కళాశాలలో పాఠశాలల్లోని పట్టభద్రులను కలిసి ఓట్లన్న అభ్యర్థించారు సమస్యల పట్ల పోరాడే వ్యక్తిత్వం తనదని ప్రతి ఒక్కరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపిస్తే పట్టబదురులకు ఆరు సంవత్సరాల సేవ చేస్తానని వారి సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తినని పట్టబద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నానని డాక్టర్ల పర్యవేక్షణలోనే వీల్ చైర్ లో ఉండి ప్రచారం కొనసాగిస్తున్నానని ప్రతి ఒకరు తనకు మద్దతు ఇచ్చి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# మహిళల్లో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన పెంచెందుకు

- జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి






**శామీర్ పేట,ఫిబ్రవరి 25 (ది క్రైమ్ న్యూస్):** ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం 2025 లో భాగంగా ప్రజలలో, ముఖ్యంగా మహిళల్లో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన పెంచెందుకు సోమవారం ఆర్బీఐ సూచనల మేరకు మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ 2కె వాక్ ను నిర్వహించారు. 2కె వాక్ ను జిల్లా అదనపు కలెక్టరు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సంవత్సరం ఈ కార్యక్రమానికి థీమ్ "మహిళా శ్రేయస్సు" అని ఆర్థిక ప్రణాళిక, సూక్ష్మ పొదుపులు, నష్ట తగ్గింపుపై దృష్టి సారించాలనేది ముఖ్యఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా సంక్షేమాధికారి, బిసి వెల్ఫేర్ అధికారి, ఎస్సీ వెల్ఫేర్అధికారి, డిఆర్డిఓ, ఎల్డిఎం, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుక పులి సరోత్తం రెడ్డిని గెలిపించండి



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ శాసనమండలి బీజేపీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ ఆద్వర్యంలో తొర్రూరు పట్టణంలో స్థానిక ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థల్లో విస్తృత ప్రచారం చేయడం జరిగింది.ఈసందర్భంగా బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ మాట్లాడుతూ గత మూడున్నర దశాబ్దాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఉపాధ్యాయ అధ్యాపక విద్యార్థి నిరుద్యోగుల కోసం అనేక ఉద్యమాలు చేసిన పులి సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.డీఎల పేరుతో, పీఆర్సీ, జీవోల పేరుతో ఉపాధ్యాయ అధ్యాపక వర్గాలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కారు, నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి పదిహేను నెలలు పూర్తయినా ఇంత వరకూ ఆ హామీ గురించి ఆలోచన కూడా చేయడం లేదని రేపు జరుగబోయే శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల మండల కన్వీనర్ పల్లె కుమార్, బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్ , జిల్లా నాయకులు వివిధ మోర్చాల బాధ్యులు గడల శేఖర్,చెన్నోజు విజయ్ కుమార్,నూకల నవీన్, కుమ్మరికుంట్ల శివ, పప్పుశెట్టి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా




**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం తొర్రూరు ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తయిన ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విస్మరించిందన్నారు ఆర్టీసీని ప్రభుత్వంలో వెంటనే విలీనం చేయాలని డిమాండ్ చేశారు, ఎలక్ట్రికల్ ప్రైవేట్ బస్సులను రద్దుచేసి ఆర్టీసీ ఎలక్ట్రికల్ బస్సులను కొనుగోలు చేయాలని, కార్మికులకు పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమ్మెలో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు కార్యక్రమంలో జేఏసీ నాయకులు జై యాదగిరి, చారి, బాబు ,సరియా కె.వి రమణ బిఆర్ చందర్ ,రమేష్ సిహెచ్ వనజ ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభివృద్ధిని చూసి కాంగ్రెస్కే పట్టంకట్టాలి

## • టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలకేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో మంగళవారం ప్రైవేట్ ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 56 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందని, మరిన్ని ఉద్యోగాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్య నిర్మూలనకు పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టభద్రులు మద్దతు తెలపి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని మహేష్ కుమార్ గౌడ్ కోరారు. ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులను నిలపలేని బీఆర్ఎస్ కాంగ్రెస్ పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని, ఎమ్మెల్సీ ఎన్నికల కోసం బీఆర్ఎస్ – బీజేపీ పార్టీలు దోస్తీ కట్టి పార్లమెంట్ ఎన్నికల మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరోక్షంగా బీఆర్ఎస్ బీజేపీకి మద్దతిస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్, బీజేపీ కుట్రలను పట్టభద్రులు చిత్తు చేయాలని బీజేపీ నాయకులకు మతం పేరిట రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందడం ఆనవాయితీగా మారిందని విమర్శిస్తూ వాళ్ళ కుట్రలను పట్టభద్రులు చిత్తు చేయాలని కోరారు. తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయినా బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత 15 నెలలుగా ప్రభుత్వ అభివృద్ధి పనులు చూసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి ఓట్లేసి గెలిపించాలని బీజేపీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 35 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందని ఇచ్చిన హామీల న్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరు స్తున్నదన్నారు. ప్రతిపక్షాలు మాయమాటలకు మోసపోకుండా అభివృద్ధి, ఉద్యోగాల కల్పనకు పాటుపడుతున్న కాంగ్రెస్ కు ఎన్నికల్లో మద్దతు తెలపాలని మంత్రి పొన్నం కోరారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యల పరిష్కారం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో నిరుద్యోగ యువతకు తీరని అన్యాయం జరిగిందని, ఉద్యోగాలు కల్పించాలన్న సోయి కేసీఆర్ ప్రభుత్వానికి లేకుండా పోయిందని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోగానే 35 లక్షలకు పైగా ఉద్యోగావకాశాలు కల్పించిందని గుర్తు చేస్తూ నిరుద్యోగులకు భరోసా కల్పిస్తున్న ప్రభుత్వానికి మద్దతుగా కాంగ్రెస్ అభ్యర్థికి ఓట్లేసి గెలిపించాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, నాయకులు మామిడి అనిల్ కుమార్, బండారి రమేశ్ గౌడ్, గంకిడి లక్ష్మారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, పోలు రాము, పోలు రమేశ్, రాములు యాదవ్, ఆశిఖ్ పాషా, ఎస్. లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి..

### - జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం



**జమ్మికుంట ఫిబ్రవరి 25 (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీజారిటీతో గెలిపించాలని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం పట్టపద్రులకి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట లో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులకు ట్యూషన్ చెప్పుకునే స్థాయి నుండి విద్యా వ్యవస్థ స్థాపించి అనేకమంది విద్యార్థులను ప్రయోజకులను చేసి ఉన్నత స్థాయిలో నిలబడటంలో నరేందర్ రెడ్డి కృషి చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఇచ్చిన అనేక హామీలను ఒకటిగా ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే దిశగా అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందని రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసి పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ప్రతి పేదవాడికి అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తుందని, గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా ప్రజలను మభ్యపెట్టి 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నారని ఇదేగా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రేషన్ కార్డులను దరఖాస్తులు స్వీకరణ చేస్తుందని త్వరలోనే ప్రతి ఒక్క కుటుంబానికి కొత్త రేషన్ కార్డు మంజూరు చేస్తుందని అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎలక్షన్ లప్పుడు మాత్రమే తెలంగాణలో హడావిడి చేస్తుంది తప్ప పేదలకు బిజెపి ప్రభుత్వం చేసింది ఏం లేదని అన్నారు. తెలంగాణలో బిజెపికి ఉనికి ఏమాత్రం లేదని ఎమ్మెల్సీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డిని పట్టభద్రులు మేధావులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పుల్లూరి స్వప్న-సదానందం పట్టభద్రులను కోరారు. రానున్న రోజుల్లో విద్యార్థులు పట్టబద్రులు రైతులు పేర్కొన్న సమస్యలను ప్రజలకు అందుబాటులో ఉండి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు సహాయ సహకారాలతో వారి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు.

# మానకొండూర్‌లో ఆకట్టుకున్న మండలస్థాయి సైన్స్ పేస్ట్, క్రాఫ్ట్ మేళా




**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండలస్థాయి సైన్స్ పేస్ట్, క్రాఫ్ట్ మేళాను మంగళవారం మధ్యాహ్నం నిర్వహించారు. మండలంలోని శ్రీనివాస్ నగర్, లలితాపూర్, దేవంపల్లి, గట్టుదుద్దెనపల్లి, లింగాపూర్, వెల్ది, యాదవనగర్, పోచంపల్లి గ్రామల ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులు, కేజీబివి, ఆదర్శ పాఠశాల 6, 7తరగతి విద్యార్థులు ఈ ఎగ్జిబిషన్‌లో పాల్గొన్నారు. పాఠశాలలను నాలుగు కాంప్లెక్స్ లుగా ఏర్పాటు చేసి వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించగా యాదవనగర్ పాఠశాల ప్రథమ, దేవంపల్లి పాఠశాల ద్వితీయ, లింగాపూర్ పాఠశాల తృతీయ స్థానాల్లో నిలవగా ఆర్ట్స్, క్రాఫ్ట్ విభాగంలో శ్రీనివాస్ నగర్ కేజీబివి పాఠశాల ప్రథమ, మానకొండూర్ బాలికల ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానాల్లో నిలవగా, టిఎల్ఎం విభాగంలో పోచంపల్లి ప్రాథమిక పాఠశాల ప్రథమ, గట్టుదుద్దెనపెల్లి ప్రాథమిక పాఠశాల ద్వితీయ స్థానాలుగా నిలవగా, ఉన్నత పాఠశాల ఎక్సిబిషన్ విభాగంలో చెంజర్ల ప్రథమ, అన్నారం ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సైన్స్ అధ్యక్షులు జయపాల్ రెడ్డి, తహశీల్దార్ బండి రాజేశ్వరి, ఎంపీడీవో వి.వరలక్ష్మీ హాజరై వివిధ విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ మధుసూదనాచారి, వివిధ కాంప్లెక్స్ ల ప్రధానోపాధ్యాయులు డి.శ్రీనివాస్, ఎస్.వెంకటరాంరెడ్డి, రాజ బానుచంద్ర ప్రకాష్, ఆర్.శ్రీనివాస్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎంఆర్సీ సిబ్బంది, బోదనేతర సిబ్బంది, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మండల నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే కవ్వంపల్లి సమావేశం



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సమావేశమయ్యారు. పలువురు అందుబాటులో లేని పట్టబద్రులకు స్వయంగా ఫోన్ చేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టి.తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు మన్మథరెడ్డి, కోండ్ర సురేష్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 14 నెలలుగా నిరుద్యోగ భృతి ఇవ్వనోళ్లు పట్టభద్రుల సమస్యలు పరిష్కరిస్తారా...

### - కాంగ్రెస్ సర్కార్ ఒక్కో నిరుద్యోగ పట్టభద్రునికి రూ.54 వేలు బాకీ చెల్లించాల్సి ఉంది
### - నిరుద్యోగ పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కిగుణపాఠం చెప్పాలి
### - బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్



కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి25(ది క్రైమ్ న్యూస్): అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల్లో భాగంగా నిరుద్యోగుల కు ప్రతి నెల రూ 4 వేలు అందిస్తామని హామీ ఇచ్చి నేడు నిరుద్యోగులందరిని మోసం చేసిందని , నిరుద్యోగుల ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 14 నెలలైనా నిరుద్యోగ భృతి ఇవ్వలేని దుస్థితిలో ఉందని, ఒక్కో నిరుద్యోగికి రూ.54 వేలు ప్రభుత్వం బాకీ పడిందని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ తెలిపారు. మంగళవారం కరీంనగర్ లోని బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ భృతి ఇవ్వలేనోళ్లు నిరుద్యోగ పట్టభద్రుల సమస్యలు ఎలా పరిష్కరిస్తారని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి, ఏటా జాబ్ క్యాలెండర్ లాంటి ప్రధాన అంశాలతో నిరుద్యోగ యువతీ యువకులను నిలువునా మోసం చేసిందన్నారు. పట్టభద్రుల సమస్యల పట్ల గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని , అందుకే నేడు మొఖం లేక ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి కి వచ్చిందన్నారు. గత సీఎం కెసిఆర్ అడుగు జాడల్లోనే సీఎం రేవంత్ రెడ్డి నడుస్తున్నారని పేర్కొన్నారు. పట్టభద్రుల సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు . కాంగ్రెస్ పాలనలో పట్టభద్రులకు ఏ లాంటి న్యాయం జరిగే పరిస్థితి కనబడడం లేదన్నారు. నిరుద్యోగ సమాజానికి అండగా నిలిచి, పట్టభద్రుల సమస్య పరిష్కారం కోసం గళం విప్పింది, కొట్లాడింది, ఉద్యమించింది, కేవలం బిజెపి, బీజేవైఎం మాత్రమేనన్నారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం కేవలం బిజెపితోనే సాధ్యమన్నారు. అందుకే జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి అంజి రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఆనాడు 317 జీవో కు వ్యతిరేకంగా కొట్లాడి, ఉపాధ్యాయులకు అండగా నిలిచిన బిజెపికి నేడు ఉపాధ్యాయులు అందరూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్యకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఈసందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్, రాష్ట్ర కార్యదర్శి యువ క్రాంతి, కార్యాలయం కార్యదర్శి అరవింద్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ్డు అశోక్, గుండారపు సంపత్, తోట సాయి, అజయ్, సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పారపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ఈసంపల్లి మహేష్, జోన్ అధ్యక్షులు పొన్నాల రామ్, శ్రీమంతుల అక్షయ్, తోట సతీష్‌లు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా సర్దార్ రవీందర్ సింగ్‌ను గెలిపించండి



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ కి మద్దతుగా మన్నెంపల్లి గ్రామంలో మంగళవారం గ్రామ యువకులు విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. పట్టభద్రుల ఓటర్ల ఇంటికి వెళ్లి ఎన్నికల కరపత్రాలు పంచుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిస్తే 1రూపాయికి 5 లక్షల ఇన్సూరెన్స్ పట్టభద్రులందరికీ చేపిస్తానని రవీందర్ సింగ్ ఇచ్చిన హామీనీ పట్టభద్రులకు గుర్తు చేస్తూ మొదటి ప్రాధాన్యత ఓటు రవీందర్‌సింగ్‌కు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సుధగోని సదయ్య గౌడ్, బీనపల్లి సంపత్, బూడిద రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు సహకరించండి

### - ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**శంకరపట్నం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలకేంద్రంలోని వేంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో మంగళవారం పట్టభద్రులు, పార్టీశ్రేణులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టభద్రులు అండగా ఉండి ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డికి వేయాలని కోరారు. పోలింగ్ రోజున పట్టబద్రులంతా ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లేలా చూడాల్సిన బాధ్యత పార్టీ నాయకులపై ఉందని పట్టబద్రుల ఇళ్లకు వెళ్లి ఓటు వేశారో లేదో వాకబు చేస్తూ పోలింగ్ ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి పార్టీ శ్రేణులకు సూచించారు. పలువురు పట్టబద్రులకు స్వయంగా ఫోన్ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుదు బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## మండల వ్యాప్తంగా పట్టభద్రులంతా బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి వైపే: బిజెపి మండలాధ్యక్షుడు కంది రాజి రెడ్డి

**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలోని అన్ని గ్రామాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం మంగళవారం చివరి రోజు కావడంతో గ్రామాల్లోని బిజెపి నాయకులు విస్తృతంగా ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండలాధ్యక్షులు కంది రాజీ రెడ్డి మాట్లాడుతూ.....మండల వ్యాప్తంగా దాదాపు 3500లకు పైగా పట్టభద్రుల ఓటర్లు ఉండగా ప్రచారం నిర్వహిస్తున్నప్పుడు పట్టభద్రులంతా బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమయిల్ అంజిరెడ్డికే మద్దతు తెలుపుతూ ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారని మానకొండూర్ మండలం నుండి మంచి ఆదరణ లభిస్తూ అంజిరెడ్డి మెజార్టీ ఓట్లు సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను అందించాలి

### -మండల వ్యవసాయాధికారి అనూష



**ముత్తారం.ఫిబ్రవరి.25.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని ముత్తారం,అడవి శ్రీరాంపూర్, మచ్చుపేట గ్రామాల్లోని ఎరువులు, విత్తన దుకాణాల్లో మండల వ్యవసాయాధికారి అనూష మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా దుకాణాల్లో నిల్వ ఉన్న ఎరువులు పరిశీలించారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను అందించాలని, రశీదులు ఇవ్వాలని సూచించారు. ఎంఆర్పి ధరల ప్రకారమే ఎరువులను, విత్తనాలను విక్రయించాలని, ఎవరైనా అధిక ధరలకు విక్రయిస్తే తగిన చర్యలుంటాయని అన్నారు.

# కృషి, పట్టుదల, క్రమశిక్షణతో పదవ తరగతిలో విజయం సాధించాలి

**• భవిష్యత్తులో ఏమి చదవాలి అనే లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలి • మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం**



**శామీర్ పేట, ఫిబ్రవరి 25 (ది క్రైమ్ న్యూస్)** : కృషి, పట్టుదల, క్రమశిక్షణే మీ విజయానికి కారణమని, పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించి, భవిష్యత్తు లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఇదే స్ఫూర్తితో చదువుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం విద్యార్థులకు బోధించారు. మంగళ వారం షామీర్పేట్ మండలంలోని తుర్కపల్లి లో గల కూకట్పల్లి జూబ్లీహిల్స్ కుత్బుల్లాపూర్ నాంపల్లి లకు కలిపి నిర్వహిస్తున్న మహాత్మా జ్యోతిబా పూలే, బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ (బాలుర) స్కూల్, జూనియర్ కాలేజీని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ కృషి, పట్టుదల, క్రమశిక్షణతో పదవ తరగతిలో విజయం సాధించి భవిష్యత్తులో ఏమి చదవాలి అనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆదిశగా ముందుకు వెళ్లాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం విద్యార్థులకు సూచించారు. పదవ తరగతిలోని ప్రతి విద్యార్థితో ముచ్చటించారు. భవిష్యత్తులో ఏమి చదువుతారని, ఏగ్రూపు తీసుకుంటారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. విద్యార్థులతో కలిసి కలెక్టర్ రాత్రి భోజనం చేశారు. భోజన శాలలో టేబుల్లు, కుర్చీలు విద్యార్థులకు సరిపడా ఏర్పాటు చేయాలని కలెక్టరు ప్రిన్సిపల్ కు సూచించారు. తరగతి గదులలో పనిచేయని ఫ్యాన్లను వెంటనే మరమ్మతు చేయించాలని ప్రిన్సిపల్ను ఆదేశించారు మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈరోజు మెనులో ఏమి వండారని వంటలను పరిశీలించారు. స్కూలు కాలేజీ కలిపి మొత్తం ఎంత మంది విద్యార్థులున్నారని, ఇంటర్ లో ఏఏ గ్రూపులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ మార్కులను సాధించే విద్యార్థులకు భవిష్యత్తులో చదువుకునే కోర్సులపై మార్గదర్శకం అందిస్తూ వారికి అవసరమైన స్టడీ మెటీరియల్ను అందుబాటులో ఉంచాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు యాదిరెడ్డి ఎంపీడీవో మమతా బాయ్ డి సి ఓ రాజేష్ ఆర్ సి ఓ వెంకటేశ్వరరావు ప్రిన్సిపల్ షీలా, తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని గెలిపించాలి

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**ధర్మారం ఫిబ్రవరి 25 (ది క్రైమ్ న్యూస్):** మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డి కి వేసి అత్యధిక భారీ మెజారిటీతో ఎమ్మెల్సీగా గెలిపించాలని పట్టబద్రులను కోరిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉండి తెలంగాణలో చేసిన అభివృద్ధి ఏమిటో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చెప్పాలని,దేవుడిని పేరు చెప్పి ఓట్లు అడిగే పార్టీ మాది కాదని, చేసిన పనిని చెప్పుకొని ఓట్లు అడిగే పార్టీ మాదని, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం యువతను ఆదుకుంటాం 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అని చెప్పి అధికారంలో కొనసాగడం జరుగుతుందని, ఇప్పటికు తెలంగాణ రాష్ట్రంలో ఒక్క నిరుద్యోగికి ఉద్యోగం ఇవ్వలేదని, నీళ్లు, నిధులు నియామకాలు అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకుంటే అప్పుడు అధికారంలోకి వచ్చిన బి.ఆర్ ఎస్ పార్టీ నిరుగ్యోగుల గురించి కనీసం పట్టించు కోలేదని, ఏ ప్రభుత్వం చెయ్యలేని విధంగా అధికారంలోకి వచ్చిన 14 నెలల లోపల 56 వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందు తుందని, ఉద్యోగాలు కల్పించడమే కాకుండా ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ను కూడా విడుదల చేసి యువతకు అండగా ఉండటం జరుగుతుందని, పట్టభద్రులైన ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నామని ప్రతి ఒక్కరూ ఆలోచించి నరేందర్ రెడ్డి సీరియల్ నెంబర్ 2 పైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపుకు సహకరించండి

**- మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు**



**తిమ్మాపూర్(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ లోని మాజి వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు నివాసంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చివరిరోజు కావడంతో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు గ్రామంలోని పట్టభద్దలతో తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు మంగళవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ......ఉపాధ్యాయుడిగా జీవితాన్ని ప్రారంభించి విద్యాసంస్థలను నెలకొల్పి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాక నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్య, మద్యతరగతి కుటుంబానికి చెందిన విద్యార్థులకు ఫీజులలో వెసులుబాటును కల్పిస్తూ ఎంతో మంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చి దిద్దిన ఉదార స్వభావం కలిగిన వ్యక్తి వూట్కూరి నరేందర్ రెడ్డి అని కొనియాడారు. రానున్న రోజుల్లో నిరుద్యోగుల సమస్యలపై పోరాడుతూ విద్యా, ఉద్యోగాలను మరింత మెరుగుపరడానికి రాజకీయ అరంగేట్రం చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించేందుకు సహకరించాలని పట్టభద్రులైన ఓటర్లను శ్రీనివాస్ రావు కోరారు. కార్యక్రమంలో గ్రామంలోని పట్టభద్రులు,శ్రీనన్న యువసేన సభ్యులు హాజరయ్యారు.

# విశ్వహిందూ పరిషత్ సమరసతా కుంభమేళ యాత్ర



**రామగిరి, (ది క్రైమ్ న్యూస్) ఫిబ్రవరి 25:** మంథని నుంచి విశ్వహిందూ పరిషత్ సమరసతా యాత్ర మొదలైంది. 21 వ తారీకు సాయంత్రం 7 గంటలకు ప్రారంభమైన ఈ యాత్ర 25 వ తారీకున మళ్ళీ మంథనికి రావడంతో ముగిసింది. ఈ యాత్రలో అనేక పుణ్యక్షేత్రాలు ముందుగా మహారాష్ట్ర నాగపూర్ లోని రాంటెక్, మధ్యప్రదేశ్ లోని నర్మదానది, ఉత్తరప్రదేశ్ లోని ప్రయగ్ రాజ్ కుంభమేళాలో పుణ్య స్నానాలు ఆచరించి, మధ్యప్రదేశ్ లోని మయ్యర్ లో శారదా మాతా శక్తి పీఠం దర్శించుకొని, మహారాష్ట్ర లోని చంద్రపూర్ లో మహంకాళి అమ్మవారిని దర్శించుకొని మంథని చేరుకోవడం జరిగింది. రాంటెక్ ఆలయంలో భజన కార్యక్రమాలు నిర్వహించి,నర్మదానది తీరంలో హారతి కార్యక్రమంలో పాల్గొనడం అలాగే మహంకాళి అమ్మవారి ఆలయంలో భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ఆలయంలో విశ్వహిందూ పరిషత్ ప్రకండ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్‌కి ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించడం ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ యాత్రలో కులాలకు,వర్గాలకు,ప్రాంతాలకు అతీతంగా, కులము ప్రాంతము, భాషేధైన మనమంతా ఈ భూమి బిడ్డలం హిందువులం ప్రియ బంధువులం అనే గొప్ప సంకల్పంతో ఈ యాత్ర సాగింధని ఇలాంటి కార్యక్రమాలు ద్వారా హిందువులలో ఉన్న అనైక్యత దూరం చేయడమే సంకల్పంగా స్వయసేవకులు పనిచేస్తున్నారని రాష్ట్రీయ స్వయమేవక్ సంఘ్ మంథని ఖండ కర్యవాహ ఈ యాత్ర గురించి మాట్లాడారు. ఈ యాత్రలో 52 మంది భక్తులు విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు ఉన్నారు. ఈ యాత్రలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఖండ భౌధిక్ ప్రాముఖ్ కెక్కర్ల అనిల్ కుమార్, శ్రీ సరస్వతి శిశుమందిర్ కార్యదర్శి మాడిషెట్టి సురేందర్ , విశ్వహిందూ పరిషత్ ప్రచార ప్రముఖ్ తుర్పాటి రాము, ఖండ సహా సేవా ప్రముఖ లింగం శంకర్ ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించండి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 25:** రామగిరి మండలం ఆదివారం పేట గ్రామం లో పట్టభద్రుల ఎలక్షన్స్‌లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా"వి"నరేందర్ రెడ్డి ని గ్రాడ్యుయేట్స్ మీ అమూల్యమైన ఓట్లు రెండవ నెంబర్ పైన వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ముత్తారం మండలం మాజీ జెడ్పీటీసీ మైదం భారతి-వరప్రసాద్ కోరారు. అలాగే గ్రామంలోని పట్టభద్రుల ప్రతి గడప కీ వెళ్లి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముత్తారం మండలం మాజీ జెడ్పీటీసీ మైదం భారతి-వరప్రసాద్, గ్రామ అధ్యక్షులు మైదం బుచ్చయ్య, మాజీ సర్పంచ్ వేపచెట్టు రాజేశం, ఉప సర్పంచ్ అట్టే తిరుపతి రెడ్డి, నాయకులు చింతల శ్రీనివాస్ రెడ్డి, కిషన్ రెడ్డి, చెవుల కోటి,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోడిశేల సంతోష్, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు కన్నూరి శ్రీకాంత్, కోశాధికారి కన్నూరి వంశీ అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి సిపిఎం పార్టీ మద్దతు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 25:** మంథనిలోనీ ప్రజా సంఘాల కార్యాలయంలో సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈనెల 27న జరిగే కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థిని ఓడించాలని కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఈ సమావేశంలో పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. బిజెపి ప్రభుత్వం గత ఎన్నికల హామీలలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి ఉద్యోగాల భర్తీ లో ఘోరంగా వైఫల్యం చెందిందని అన్నారు. ఈ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తుందని లాభాల బాటలో ఉన్న ఎల్ఐసిని వంద శాతం ప్రైవేట్ పరం చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవవిలంబిస్తున్న బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. విద్యావంతుడు విద్యారంగా సమస్యలు నిరుద్యోగ సమస్యలు ఈ ప్రాంత సమస్యలు శాసనమండలిలో లేవనెత్తి ఈ ప్రాంత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని కాబట్టి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి గెలిపించాలని నియోజకవర్గ పట్టబద్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు గొర్రెంకల సురేష్, బావు రవి, మంథని లింగయ్య, ఎరుగుగురాళ ప్రసాద్, అక్కపాక దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

**- ఏసిపీ మడత రమేష్**



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 25:** విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాల సాధనకు మార్గం ఏర్పాటు చేసుకోవాలని గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ అన్నారు. మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఏసీపీ మాట్లాడుతూ తల్లి తండ్రులు ఎంతో కష్ట నష్టాలకు ఓర్చి పిల్లలను ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరికను నిజం చేయాల్సిన బాధ్యత పిల్లలపై ఉందన్నారు. నేటి కాలంలో సెల్ ఫోన్లు మంచికి బదులు చేడుకే ఎక్కువ ఉపయోగిస్తున్నారాన్నారు. తప్పుఒప్పులు తెలుసుకొని మంచి వ్యక్తులుగా సమాజం గర్వించే విధంగా ఎదగలన్నారు. కళాశాలలో అధ్యాపకులు చెప్పిన ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. తప్పులు చేస్తేనే తమ దగ్గరకు వస్తారని, ఎలాంటి తప్పులు చేయకుండా ఉంటేనే పోలీస్ స్టేషన్ గడప తొక్కే అవసరం ఉండదన్నారు. నేటి విద్యార్థి దశలో చేసే కొన్ని అనవసర పనులు తాత్కాలికంగా ఆనందం ఇచ్చినా భవిష్యత్తును నాశనం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో తాజా,మాజీ ప్రిన్సిపాళ్ళు సయ్యద్ సలీం, అంబరీష్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.


# విశ్వజ



## మహిళల పీరియడ్స్ సమయంలో ఆ నొప్పికి వంటింటి చిట్కానే బెస్ట్ మెడిసిన్..!

అసలే వేసవికాలం. బయట అడుగుపెట్టాలంటే పట్టపగలే చుక్కలు కనిపిస్తున్నాయి. ఎండ వేడిమికి పలు ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తే అవకాశాలున్నాయి. ఇక మహిళలు బయలాజికల్ సమస్యలతో ఈ వేసవికాలంలో మరింత ఎక్కువగా బాధపడుతుంటారు. సాధారణంగా పీరియడ్స్ సమయంలో మహిళలు మరింత చికాకుగా కనిపిస్తారు. ఓవైపు మండే ఎండలు మరో వైపు పీరియడ్స్ సమస్యతో వారు ఉక్కిరిబిక్కిరై పోతుంటారు. నెలసరి సమయంలో తలెత్తే పొత్తు కడుపు నొప్పి సమస్యతో ఎక్కువగా బాధపడుతుంటారు. అలాంటి సమస్య తలెత్తినప్పుడు వంటింటి చిట్కాతో ఉపశమనం పొందొచ్చు. నెలసరి సమయంలో మహిళలు పలు శారీరక సమస్యలకు గురవుతుంటారు. అందులో ప్రధానంగా పొట్ట నొప్పి, వీపు నొప్పి, తలనొప్పి, కాళ్ల నొప్పులు వంటివి ఉంటాయి. ఇక శక్తి స్థాయిలు తగ్గడం, అలసట నీరసం వంటివి కూడా వస్తాయి. కొంతమంది మహిళలైతే పీరియడ్స్ సమయంలో వాంతులు చేసుకుంటారు. ఈ సమయంలో మైగ్రేన్ సమస్య తీవ్రంగా ఉండే అవకాశం ఉంటుంది. ఇక మరికొందరు నిరాశలో మునిగిపోతారు. రక్తస్రావం గురించి భయపడుతారు. నెలసరి సమయంలో హాజరవ్వాల్సిన కొన్ని ముఖ్య కార్యక్రమాలకు కూడా దూరంగా ఉంటారు. ఇక ఇతర సమస్యల గురించి చెప్పాలంటే నిద్రలేమి, అధిక రక్తస్రావం, అసాధారణ రక్తస్రావం అంటే చాలా తక్కువగా లేదా చాలా ఎక్కువగా రక్తస్రావం కావడం వంటివి ఎదుర్కొంటారు.గర్భాశయ కణజాలం శరీరంలోని ఇతర ప్రాంతాల్లో పెరగడం వల్ల కడుపు నొప్పి ఎక్కువగా ఉండటం అధిక రక్తస్రావంకు దారి తీస్తుంది. అయితే వంటింటి చిట్కాతో కడుపు నొప్పి నుంచి ఉపశమనం పొందొచ్చు. ఒక గ్లాసు వేడి నీటిలో ఒక స్పూన్ అల్లం మరియు అర స్పూన్ పసుపు వేయాలి. 10 నిమిషాల పాటు అలాగే ఉంచి ఆ తర్వాత అర స్పూన్ నిమ్మరసం, తేనే వేసి బాగా కలపాలి. ఇప్పుడు బాగా మిక్స్ అయిన ఈ ద్రవాన్ని త్రాగాలి.ఇలా చేస్తే ఎలాంటి కడుపునొప్పి ఉండదు సరికదా రక్తస్రావం కూడా కంట్రోల్ అవుతుంది. ఈ వంటింటి చిట్కా గురించి మీ మహిళా స్నేహితులకు కూడా తెలియజేయడం వల్ల ఉపయోగం ఉంటుంది.

## 6 గంటలు కంటే తక్కువ నిద్రిస్తున్నారా..? తస్మాత్ జాగ్రత్త



రోజుకు మీరు ఎన్ని గంటలు నిద్రపోతున్నారు? పగలు ఎన్ని గంటలు? రాత్రి ఎన్ని గంటలు? కనీసం ఆరు గంటలైన నిద్రపోతున్నారా? లేదంటే.. మీ హెల్త్ డేంజర్ జోన్ లో ఉన్నట్టే. అవును. ఇది నిజమేనని ఓ అధ్యయనం వెల్లడించింది. నిద్ర తక్కువ పోవడం వల్ల కలిగే నష్టాలు: అలసట: నిద్ర తక్కువగా పోవడం వల్ల శరీరం అలసిపోతుంది, శక్తి లేకపోవడం, ఏకాగ్రత మందగించడం, నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు వస్తాయి. నిద్ర తక్కువగా పోవడం వల్ల శరీరంలోని హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది, దీని వల్ల బరువు పెరగడం, జీవక్రియ మందగించడం వంటి సమస్యలు వస్తాయి. రోగనిరోధక శక్తి తగ్గడం: నిద్ర తక్కువగా పోవడం వల్ల శరీరంలోని రోగనిరోధక శక్తి తగ్గుతుంది, దీని వల్ల జలుబు, ఫ్లూ వంటి అంటువ్యాధులు సులభంగా సోకే అవకాశం ఉంది. గుండె జబ్బులు: నిద్ర తక్కువగా పోవడం వల్ల గుండె జబ్బుల వచ్చే ప్రమాదం పెరుగుతుంది. మధుమేహం: నిద్ర తక్కువగా పోవడం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అధిక రక్తపోటు: నిద్ర తక్కువగా పోవడం వల్ల అధిక రక్తపోటు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. పుట్టుకతో వచ్చే లోపాలు: గర్భిణీ స్త్రీలు నిద్ర తక్కువగా పోతే పుట్టుకతో వచ్చే లోపాలు కలిగిన పిల్లలను కనడానికి అవకాశం ఉంది. మానసిక నష్టాలు: ఆందోళన: నిద్ర తక్కువగా పోవడం వల్ల ఆందోళన, ఒత్తిడి పెరుగుతాయి. విచారం: నిద్ర తక్కువగా పోవడం వల్ల విచారం, నిరాశ వంటి మానసిక సమస్యలు వస్తాయి. జ్ఞాపకశక్తి లోపం: నిద్ర తక్కువగా పోవడం వల్ల జ్ఞాపకశక్తి, ఏకాగ్రత తగ్గుతాయి. నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బంది: నిద్ర తక్కువగా పోవడం వల్ల సరైన నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. మానసిక స్థితి మార్పులు: నిద్ర తక్కువగా పోవడం వల్ల మానసిక స్థితిలో మార్పులు రావచ్చు, కోపం, చిరాకు పెరగడం వంటివి జరుగుతాయి. సామాజిక నష్టాలు: పనితీరు తగ్గడం: నిద్ర తక్కువగా పోవడం వల్ల పనితీరు దెబ్బతింటుంది, పొరపాట్లు చేసే అవకాశం పెరుగుతుంది. నిద్ర తక్కువగా పోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం పెరుగుతుంది, ముఖ్యంగా వాహన ప్రమాదాలు. సంబంధాలు దెబ్బతినడం: నిద్ర తక్కువగా పోవడం వల్ల చిరాకు, కోపం పెరుగుతాయి. నిద్ర తక్కువగా పోవడం వల్ల కలిగే నష్టాలను నివారించడానికి చిట్కాలు: ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోయి, ఒకే సమయానికి లేవడానికి ప్రయత్నించండి. పడుకోవడానికి ముందు కనీసం ఒక గంట ముందుగా ఎలక్ట్రానిక్ పరికరాలను ఆపివేయండి.పడుకోవడానికి ముందు కాఫీ, ఆల్కహాల్ వంటి ఉద్దీపకాలను తీసుకోవడం మానుకోండి. నిద్రపోయే గది చీకటిగా, నిశ్శబ్దంగా, చల్లగా ఉండేలా చూసుకోండి.

## ఈ కేఫ్ చాలా 'స్పెషల్'




'మిట్టి' అంటే మట్టి.ఈ మట్టి మీద పుట్టిన అందరికీ ఈ మట్టి మీద ఉన్న అన్ని ఉపాధుల్లో హక్కు ఉంది. కాని దివ్యాంగులకు చాలా చోట్లడోర్లు క్లోజ్ అయి ఉంటాయి.అందుకే 24 ఏళ్ల అలినా ఆలమ్ దివ్యాంగుల కోసమే నడిచే, వారే యజమానులుగా మారే కేఫ్‌లను'మిట్టి కేఫ్' పేరుతో స్థాపించింది.ఇప్పటికి 4000 మంది దివ్యాంగులు ఉపాధి ?పొందారు.సాక్షాత్తు సుప్రీంకోర్టు జడ్జీనే ఈ ప్రయత్నాన్ని మెచ్చుకుని సుప్రింకోర్టు ప్రాంగణంలో మిట్టి కేఫ్‌కు చోటు ఇచ్చారు.అలినా ఆలమ్ తన టీనేజ్‌లో కోల్‌కటాలోని నానమ్మ దగ్గర పెరిగింది. నానమ్మకు వెన్ను సమస్య వచ్చినప్పటి నుంచి ఆమెకు కదలడం, సొంత పనులు చేసుకోవడం చాలా కష్టమవడం గమనించింది. అది అలినా ఆలమ్ మనసులో ముద్ర పడింది. బెంగళూరుకు చదువుకోవడానికి వచ్చాక చదువులు, ర్యాంకులు అన్నీ అవయవాలు సక్రమంగా ఉన్నవారిని అందలం ఎక్కించేలా ఉన్నాయి కాని ఏ ఉ?ధి రంగమూ దివ్యాంగులకు మేము పని ఇస్తాం అనడం కనిపించలేదు. దివ్యాంగులు ఆత్మాభిమానంతో జీవించాలంటే వారికి సానుభూతి కంటే ఉపాధి కల్పించడమే చాలా ముఖ్యం అనుకుంది. 'నేనే దివ్యాంగులకు పని ఇస్తాను' అని నిశ్చయించుకుంది. 'నీ దగ్గర ఏముందని వారికి పని ఇస్తావు?' అని ఫ్రెండ్స్ అడిగారు. 'సంకల్పం ఉంది' అని చెప్పింది అలినా. 2017లో మొదటి కేఫ్.. దివ్యాంగులకు పని ఇవ్వడమే కాదు... ఆ పని నలుగురి కంటా పడేలా చేయాలి... వారితో నలుగురూ మాట్లాడేలా ఉండాలి... ఈ ప్రయత్నాన్ని చూసి నలుగురూ తమ తమ రంగాల్లో అలాంటి వారికి పని ఇచ్చేలా ఉండాలి అనేది అలినా ఆలోచన. ఇందుకు 'కేఫ్' తెరవడం సరైనదనిపించింది. అప్పటికి చదువుకుని ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్న అలినా ఇలాంటి ప్రయత్నానికి అండగా నిలిచే సేవాసంస్థ దేశ్‌పాండే ఫౌండేషన్‌ను కలిసి ఆలోచన చెప్పింది. నిధులు తీసుకుని ఉత్తర కర్నాటకలోని హుబ్లీలో తొలి 'మిట్టి కేఫ్' తెరిచింది. అందుకు ఊరిలో ప్రతి వీధి తిరిగి దివ్యాంగులకు ఉద్యోగం, ఉ?ధి అని చెప్పింది. కొందరు సందేహంగా చూశారు. కొందరు అపనమ్మకంతోనే వచ్చారు. నడక వీలుకాని వారు, బధిరులు, అంధులు, మరుగుజ్జులు, గూని బాధితులు... వీరు వచ్చి ఉత్సాహంగా పనిలో జాయిన్ అయ్యారు. మిట్టి కేఫ్‌లో టీ, కాఫీ, శాండ్ విచ్, సాదా సీదా భోజనం దొరికేలా మెనూ తయారు చేసింది అలినా. ఆ మెల్లగా అయినా సరిగ్గా చేయడం నేర్చుకున్నారు. వారికే మొత్తం నిర్వహణ, ఆదాయ పంపకం అప్పజెప్పి మరో మిట్టి కేఫ్ కోసం సాగి?యింది అలినా. ఆహ్వానించే ప్రయత్నం.. ఒక పని సఫలం కావాలంటే సరిగ్గా వివరించే ప్రయత్నం చెయ్యాలి... ఉద్దేశం పరిశుభ్రంగా ఉండాలి. అలినా ఆలోచన, ఆచరణలో చిత్తశుద్ధి ఉన్నాయి. అందుకే కార్పొరేట్ సంస్థలు, ఎయిర్?ర్టల యాజమాన్యాలు అందరూ ఆమెను ఆహ్వానించారు. బెంగళూరు ఎయిర్?ర్ట్, ముంబై ఎయిర్‌పోర్ట్‌లతో ?టు పెద్ద పెద్ద ఆస్పత్రులలో కూడా మిట్టి కేఫ్‌లు ఏర్పాటయ్యాయి. 'ఇప్పటికి దేశంలో 41 చోట్ల మిట్టి కేఫ్‌లు ఉన్నాయి. ఇవి ఇంకా పెరుగుతాయి. సుప్రీంకోర్టు ప్రాగణంలో కూడా మాకు చోటు దక్కడం గొప్ప విషయం' అంటుంది అలినా. ఈ కేఫ్‌ల ద్వారా ఇప్పటికి 4000 మంది దివ్యాంగుల ముఖాల్లో చిరునవ్వు వచ్చింది. ఆత్మాభిమానం తొణికిసలాడింది. వెతికి, శిక్షణ ఇచ్చి'కేఫ్ పని అయినా శిక్షణ అవసరం. అందుకే నేను దేశంలోని కొన్ని ఎన్‌జిఓలను కాంటాక్ట్ చేసి ఆయా ?ంతాల్లోని దివ్యాంగులను గుర్తించేలా చేశాను. అంతే కాదు ఇళ్ల నుంచి తరిమేస్తే రోడ్ల మీద భిక్షాటన చేస్తున్న దివ్యాంగులను కూడా గుర్తించాను. ఒక పట్టణంలో ఒక సమూహం సిద్ధంగా ఉంది అని అర్థమయ్యాక వారికి అక్కడి వ్యక్తుల చేత రెండు నెలల ?టు ట్రయినింగ్ ఇప్పించి మిట్టి కేఫ్‌లు స్థాపిస్తున్నాను. అందుకు దాతలు ముందుకొస్తున్నారు. ఒకసారి కేఫ్ స్థాపించాక దాని మీద అధికారం ఆ దివ్యాంగులదే' అంటుంది అలినా. 'మా మిట్టి కేఫ్ స్టాఫ్ మిగిలిన రెస్టరెంట్ల స్టాఫ్ అంత వేగంగా పని చేయక?వచ్చు. చెప్పింది మెల్లగా అర్థం చేసుకోవచ్చు. కాని వారు పని గొప్పగా చేస్తారు. మీరు మెచ్చుకునేలా చేస్తారు' అంటుంది అలినా. వీరు అమ్మే 'కుల్హాద్ చాయ్'కి మంచి డిమాండ్ ఉంది. అన్నట్టు ఇక్కడ మెనూ బ్రెయిలీలో కూడా ఉంటుంది. ఇలాంటి కేఫ్‌ను ప్రతి ఊరికి ఆహ్వానించండి.

## మామిడిపండులా మీ చర్మం కూడా మెరిసిపోవాలంటే?

### మామిడిపండు ఇలా ఉపయోగించండి

వేసవిలో మామిడి పండ్ల రుచిని ఆస్వాదించడానికి ప్రతి ఒక్కరూ ఎదురుచూస్తుంటారు. ప్రస్తుతం మార్కెట్లో ఎక్కడ చూసినా మామిడి పండ్లు నోరూరిస్తూ కనబడుతున్నాయి. మామిడి పండ్లను నేరుగా తిని ఆస్వాదించడం ఒక ఎత్తు అయితే వాటిని వివిధ రకాలుగా వండి తినడం మరో ఎత్తు. ఉదాహరణకు షర్బత్ నుండి ఐస్ క్రీం వరకు, పుడ్డింగ్ నుండి స్వీట్స్ వరకు – మామిడి పండ్లను వివిధ రుచికరమైన వంటకాలను తయారు చేయడానికి ఉపయోగిస్తారు. చెరుకు రసం ఎక్కువగా తాగితే డీహైడ్రేషన్..! ఐసీఎమ్మార్ హెచ్చరిక..! మామిడికాయ ముక్కను నోట్లో పెట్టుకోగానే మనస్సు ఆహ్లాదకరంగా మారుతుంది. కానీ మామిడి మనస్సు మరియు ఆత్మను జాగ్రత్తగా చూసుకోవడమే కాకుండా, చర్మాన్ని కూడా జాగ్రత్తగా చూసుకుంటుంది. ఇందులో ఎటువంటి సందేహం లేదు. పండిన మామిడితో చర్మ సంరక్షణ చాలామందికి కొత్తగా అనిపించవచ్చు. అయితే వేసవిలో చర్మ సమస్యలకు చాలా సింపుల్ సొల్యూషన్స్ మామిడిపండులో దాగి ఉన్నాయి. ఏవైనా చర్మ సమస్యలు, మామిడిని ఎలా ఉపయోగించాలో ఇక్కడ తెలుసుకుందాం. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎలా తెలివిగా పెంచాలి ఇంట్లో బొద్దింకలతో విసిగిపోయారా? వీటిని ఎలా వదులుకోవాలనేగా మీ బాధ? ఇలా తరంగొట్టండి గ్లోయింగ్ స్కిన్ కోసం ఒక్కొక్కొక్కరి చర్మం ఒక్కో విధంగా ఉంటుంది. చర్ రకాన్ని బట్టి ప్యాక్ వేసుకోవచ్చు. అయితే చర్మం ఎలా ఉన్నా ప్రతి ఒక్కరూ కోరుకునే చర్మ సంరక్షణ మాత్రమే. చర్మం మెరుస్తూ ఉండాలని కోరుకుంటారు. మరి చర్మ మెరుస్తూ ఉండాలంటే ఈ ప్యాక్ వేసుకోవాలి. ఎలా ఉపయోగించాలి? ఈ ప్యాక్ చేయడానికి, 1 పండిన మామిడి, 1 చెంచా పెరుగు మరియు 3 చెంచాల ముల్తానీ మిట్టిని తీసుకొని బాగా మిక్స్ చేయండి. మీ ముఖాన్ని శుభ్రం చేసి ప్యాక్ వేయండి. దీన్ని 20 నిమిషాలు ఆరనివ్వండి, ఆపై ప్యాక్‌ను కడగాలి. స్కిన్ టాన్ తొలగించడానికి వేసవిలో చర్మానికి టాన్ అతిపెద్ద శత్రువు. ఒక్కసారి బయట ఎండలో ఉంటే చర్మం మాడిపోతుంది. నల్లగా మారుతుంది. కాలిన గాయాలను తొలగించుకోవడానికి చాలా మంది మళ్లీ పార్లర్‌కు వెళతారు.

# మార్కెట్

## స్మార్ట్‌వాచీలకు గిరాకీ నై

న్యూఢిల్లీ : దేశంలో స్మార్ట్‌వాచీలకు గిరాకీ తగ్గిపోయింది. గత ఏడాది భారత్‌కు వాటి సరఫరా 30 శాతం పడిపోయింది మరి. వినియోగదారులకు సంతృప్తికర అనుభవం లేకపోవడం, కొరవడిన కొత్తదనం తదితర కారణాలే ఇందుకు కారణమని సోమవారం కౌంటర్‌పాయింట్ రిసెర్చ్ నివేదిక తెలిపింది. ఇది ఫైర్ బోల్ట్, బోట్, నాయిస్ కంపెనీలకు ఎదురుదెబ్బగా పేర్కొన్నది. ఫైర్ బోల్ట్ దిగుమతులు 54 శాతం పడిపోగా, బోట్ 47 శాతం, నాయిస్ 26 శాతం దిగజారాయి. నిరుడు దేశీయ స్మార్ట్‌వాచీ మార్కెట్‌లో నాయిస్ వాటా 27 శాతంగా ఉంటే, ఫైర్ బోల్ట్ 19 శాతం, బోట్ 13 శాతంగానే ఉన్నా యి. 2023లో ఫైర్ బోల్ట్ వాటా 30 శాతంగా, బోట్ వాటా 17 శాతంగా ఉండ టం గమనార్హం. అయితే 2024లో టైటాన్‌కు చెందిన ఫాస్ట్‌ట్రాక్ స్మార్ట్‌వాచీల సరఫరా దేశీయ మార్కెట్‌లో 35 శాతం పెరగడం విశేషం. అలాగే రూ.20 వేలకుపైగా ధర కలిగిన స్మార్ట్‌వాచీలకూ మార్కెట్‌లో డిమాండ్ పెరిగిందని కౌంటర్‌పాయింట్ చెప్పింది.




## 4.23 లక్షల కోట్లు హైట్

### భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు




ముంబై : దేశీయ స్టాక్ మార్కెట్లలో వరుస నష్టాలు కొనసాగుతున్నాయి. దీంతో మదుపరుల సంపద కూడా లక్షల కోట్ల రూపాయల్లో ఆవిరైపోతున్నది. సోమవారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 856.65 పాయింట్లు లేదా 1.14 శాతం పతనమై 75వేల మార్కుకు దిగువన 74,454.41 వద్ద ముగిసింది. ఫలితంగా బీఎస్ఈ నమోదిత సంస్థల మార్కెట్ విలువ ఈ ఒక్కరోజే రూ.4,22,983.08 కోట్లు హరించుకుపోయి రూ.3,97,97,305.47 కోట్ల (దాదాపు రూ.398 లక్షల కోట్లు) వద్ద నిలిచింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 242.55 పాయింట్లు లేదా 1.06 శాతం కోల్పోయి 22,553. 35 వద్ద నిలిచింది. అమ్మకాల ఒత్తిడి.. ఉదయం ఆరంభం నుంచే సూచీలు భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. సమయం గడుస్తున్నకొద్దీ మదుపరులు పెట్టుబడుల ఉపసంహరణలకే పెద్దపీట వేశారు. దీంతో నష్టాలు మరింత పెరిగిపోయాయి. ఒకానొక దశలోనైతే సెన్సెక్స్ 923.62 పాయింట్లు దిగజారడం గమనార్హం. నిజానికి గత ఐదు రోజులుగా ఈక్విటీలు నేలచూపుల్నే చూస్తున్నాయి. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 1,542.45 పాయింట్లు, నిఫ్టీ 406.15 పాయింట్లు క్షీణించాయి. దీంతో ఆయా సంస్థల మార్కెట్ విలువ కూడా భారీగానే ఆవిరైపోతున్నది. ఐటీ షేర్లు ఢమాల్.. హెచ్‌సీఎల్ టెక్, టీసీఎస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా తదితర ఐటీ రంగ షేర్లకు మదుపరులు దూరంగా ఉన్నారు. ఫలితంగా ఐటీ సూచీ 2.65 శాతం పడిపోయింది. జొమాటో, భారతీ ఎయిర్‌టెల్, టాటా స్టీల్, ఎన్టీపీసీ షేర్లూ కోలుకోలేకపోయాయి. రంగాల వారీగా టెలికం 2.26 శాతం, మెటల్ 2.16 శాతం, కమోడిటీస్ 1.53 శాతం, యుటిలిటీస్ 1.42 శాతం కుప్పకూలాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ 1.31 శాతం, మిడ్‌క్యాప్ సూచీ 0.78 శాతం మేర నిరాశపర్చాయి. ఇదీ సంగతి.. భారతీయ స్టాక్ మార్కెట్ల నష్టాలకు ప్రధాన కారణాల్లోకి వెళ్తే.. అంతర్జాతీయ స్టాక్ మార్కెట్లు ముఖ్యంగా అమెరికా ఈక్విటీ నష్టాల ప్రభావం స్పష్టంగా కనిపించింది. దక్షిణ కొరియా, చైనా, హాంకాంగ్ వంటి ఆసియా దేశాల సూచీలూ నిరాశపర్చాయి. అలాగే విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) అదే పనిగా తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటుండటం కూడా దెబ్బతీసింది.

## బంగారం ధర మళ్లీ పెరిగిందండోయ్..!

హైదరాబాద్‌లో తులం ధర ఎంతకు చేరిందంటే..?

రూపాయి పతనం నేపథ్యంలో వరుసగా రెండోరోజూ బంగారం ధర పెరిగింది. పసిడి ధర రూ.250 పెరగడంతో తులం ధర రూ.89,350కి చేరుకుందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రూ.250 పెరిగి పది గ్రాములకు రూ.88,950కి చేరుకుంది. ఇక వెండి ధరలు మాత్రం రూ.500 తగ్గి కిలోకు రూ.99,500 పలుకుతున్నది. డాలర్ ఇండెక్స్ పెరుగుల కారణంగా వెండి ధర తగ్గిందని మెహతా ఈక్విటీస్ లిమిటెడ్ కమోడిటీస్ వైస్ ప్రెసిడెంట్ రాహుల్ కలాంత్రి పేర్కొన్నారు. ట్రంపు సుంకాల భయాలు, ఒత్తిడి కారణంగా ప్రపంచ ఈక్విటీ మార్కెట్లు సైతం ఇబ్బందులుపడుతున్నాయి. అయితే, యూఎస్ ట్రెజరీ దిగుబడిలో తిరోగమనం వెండి ధరలు పెరుగుదల తక్కువగానే ఉండవచ్చని అంచనా. వాణిజ్య సుంకాలపై అనిశ్చితి మధ్య.. యూఎస్ డాలర్‌తో పోలిస్తే మంగళవారం రూపాయి 51 పైసలు తగ్గి రూ.87.23 వద్ద ముగిసింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో ఏప్రిల్ డెలివరీకి సంబంధించిన బంగారం కాంట్రాక్ట్ ధర 10 గ్రాములకు రూ.275 పెరిగి రూ.86,459కి చేరుకుంది. అదే సమయంలో కామెక్స్ బంగారం 2,930 నుంచి 2,955 మధ్య ట్రేడయ్యింది. మరోవైపు మార్చి డెలివరీకి సంబంధించిన వెండి ఫ్యూచర్స్ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో కిలోకు రూ.241 పెరిగి రూ.95,330కి చేరుకుంది. హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ కమోడిటీ అనలిస్ట్ సౌమిల్ గాంధీ మాట్లాడుతూ.. మంగళవారం విడుదల కానున్న సీబీ కన్స్యూమర్ కాన్ఫిడెన్స్ ఇండెక్స్, రిచ్‌మండ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఇండెక్స్‌తో సహా స్థూల డేటా.. బులియన్ ధరలకు దిశానిర్దేశం చేసే యూఎస్ ఫెడరల్ రిజర్వ్‌లోని కొంతమంది సభ్యుల ప్రసంగాల కోసం వ్యాపారులు ఎదురు చూస్తున్నారన్నారు. దేశంలోని వివిధ నగరాల్లోని ధరలను పరిశీలిస్తే.. చెన్నైలో 22 క్యారెట్స్ గోల్డ్ రూ.80,750 ఉండగా.. 24 క్యారెట్స్ పసిడి ధర రూ.88,090 ధర పలుకుతున్నది. ముంబయిలో 22 క్యారెట్స్ బంగారం రూ.80,750 ఉండగా.. 24 క్యారెట్ల పుత్తడి రూ.88,090 ధర ఉన్నది. ఇక హైదరాబాద్‌లో 22 క్యారెట్స్ గోల్డ్ రూ.80,750 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి రూ.88,090 పలుకుతున్నది. ఇక హైదరాబాద్‌లో కిలో వెండి రూ.1.08లక్షలు పలుకుతున్నది.



# కోటప్పకొండలో శివరాత్రి సందడి

## ప్రభలతో కొండకు చేరుకున్న భక్తులు

## దక్షిణామూర్తిగా విరాజిల్లుతున్న స్వామి



గుంటూరు : కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి సన్నిధిలో భక్తుల కోలాహలం నెలకుంది. కోటయ్య స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని కోటయ్య తిరునాళ్ల మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బుధవారం శివరాత్రి దర్శనాలకు భారీగా ఏర్పాట్లు చేశారు. భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ స్తంభించకుండా పోలీసు శాఖ చర్యలు తీసుకుంది. ప్రభుత్వం తరపున ఏటా తిరునాళ్ల రోజున పట్టు వస్త్రాలను అందజేస్తారు. సంప్రదాయానికి అనుగుణంగా ఈ ఏడాది స్వామికి ప్రభుత్వం నుంచి పట్టు వస్త్రాలను దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమర్పించనున్నారు. తెల్లవారు జాము నుంచే వేలాదిగా భక్తులు కోటప్పకొండకు తరలి వచ్చి స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. మహాశివరాత్రి రోజున శ్రీ త్రికోటేశ్వరస్వామి సన్నిధిలో జరిగే తిరునాళ్ల మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మొక్కుబడి ప్రభలతో భక్తులు కొండకు తరలివచ్చారు. నరసరావుపేట నుంచి చిన్నారులు కాలి నడకన ప్రభలతో కోటయ్య సన్నిధికి చేరుకున్నారు. శీఘ్ర దర్శనం, ఉచిత దర్శనం, ప్రత్యేక దర్శనం క్యూలైనలను ఏర్పాటు చేశారు. ఉచిత దర్శనం క్యూలైనలో భక్తుల రద్దీ నెలకుంది. నరసరావుపేట పురపాలక సంఘం ప్రభ కోటప్పకొండకు చేరుకుంది. కొండ దిగువన తలనీలాలు సమర్పించేందుకు ఏర్పాట్లు చేశారు.

ఆలయ ఈవో రామ కోటిరెడ్డి, పాలక మండలి ఛైర్మన రామక్రిష్ణ కొండలరావు దేవస్థానం వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించారు. కోటప్పకొండ తిరుణాళ్లకు రాష్ట్ర పండుగ హోదా ఉండటంతో ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రి స్వామికి పట్టు వస్త్రాలను సమర్పించనున్నారు. నరసరావుపేట డిపో నుంచి ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులను కోటప్ప కొండకు నిర్వహిస్తున్నది. తిరునాళ్ళ రోజున నరసరావుపేట, చిలకలూరిపేట డిపోల నుంచి బస్సులు ఏర్పాటు చేస్తున్నారు. దక్షయజ్ఞం అనంతరం ఈశ్వరుడు సతీ వియోగంతో ప్రశాంతత కోసం త్రికూటాద్రి (కోటప్పకొండ) పర్వతం పైన 12 ఏళ్లు వటుడిగా తపమాచరిస్తుండగా, సదాశివుని అనుగ్రహం కోసం బ్రహ్మ, విష్ణు, సకల దేవతలు, రుషి పుంగవులు స్వామి కటాక్షం కోసం అక్కడ తపమాచరించి ప్రసన్నుడిగా స్వామిని దర్శించుకుని జ్ఞాన దీక్ష పొందారు. అందు వల్లే ఈ క్షేత్రం మహాపుణ్యక్షేత్రంగా విరాజిల్లుతోంది. బ్రహ్మచారి అయిన దక్షణామూర్తి క్షేత్రం కావడంతో ఇక్కడ కళ్యాణోత్సవాలు నిర్వహించరు. ధ్వజ స్తంభం కూడా ఉండదు. ఎటువైపు చూసినా మూడు శిఖరాలుగా కోటప్పకొండ కన్పిస్తుంది. అందుకే కొండపై వెలసిన స్వామికి త్రికూటేశ్వరుడు అని పేరు వచ్చింది. ఈ మూడు శిఖరాలకు బ్రహ్మ, విష్ణు, రుద్ర శిఖరాలు అని పిలుస్తారు. బ్రహ్మ శిఖరంపై బ్రహ్మ నివసించాడని ప్రతీతి. జ్యోతిర్లింగం ఈ ప్రాంతంలో లేకపోవటంతో బ్రహ్మ ఈశ్వరుని గురించి తపస్సు చేయగా అప్పుడు స్వామి ప్రత్యక్షమై బ్రహ్మ కోరిక తీర్చుటకు జ్యోతిర్లింగంగా వెలిశాడు. ఆ జ్యోతిర్లింగమే భక్తుల పూజలందు కుంటున్న కోటేశ్వర లింగం. కోటప్పకొండ వద్ద ఉన్న కొండకావూరులోని గొల్లభామ ఆనందవల్లి త్రికోటేశ్వరునికి పూజలు చేయగా ఈశ్వరుడు జంగందేవర రూపంలో ప్రత్యక్షమైనట్టు స్థల పురాణం చెపుతోంది. ఆనందవల్లి పాప వినాచన దూన వద్దకు వెళ్లి తీర్థం రుద్ర శిఖరానికి తెచ్చి జంగమయ్యకు అభిషేకాధిపూజలు చేసింది. ఆమెను పరీక్షించేం దుకు ఎన్ని విధాలా కష్ట పెడుతున్నప్పటికీ పూజలు మాననం దునే ఆనందవల్లి ఇంటికి వస్తాను, అక్కడే వ్రతం ఆచరించమని జంగమయ్య ఆమె వెనుకనే బయలుదేరాడు. ఎలాంటి పరిస్థితుల్లోను వెను దిరిగి చూడవద్దని చెప్పగా ప్రళయ ధ్వనులకు తాళలేక బ్రహ్మశిఖరం వద్ద వెను దిరిగి చూసింది. జంగమయ్య అక్కడే శిలగా మారాడు. ఆ చోటనే కోటేశ్వరాలయం నిర్మించ బడింది. ఈ ఆలయానికి దిగువ భాగాన గొల్లభామ శిలగా మారిన ప్రాంతంలో ఆనందవల్లి గుడి నిర్మించారు. విష్ణుశిఖరంలో దక్ష యజ్ఞంలో పాల్గొన్న దేవతలు, రుషులు పాప విమోచనం పొందిన పవిత్ర స్థలంలో పాప విమోచనేశ్వర స్వామి ఆలయం ఉంది. ఆరు వందల అడుగుల ఎత్తులో త్రికోటేశ్వర స్వామి దేవాలయం ఉంది. ఘాట్ రోడ్డు నిర్మాణంతో ఈ క్షేత్రానికి వచ్చే భక్తుల సంఖ్య నానాటికి పెరుగు తోంది. చారిత్రక త్రికోటేశ్వర ఆలయం క్రీస్తు శకం 1172 నాటికే ప్రసిద్ధి చెందినట్లు వెలనాటి చోళ రాజైన కుళొత్తుంగా చోళరాజు, సామంతుడు మురంగినాయుడు వేయించిన శాసనాల ద్వారా తెలుస్తోంది.

# పుణ్యస్నానాలకు రాజమండ్రి గోదావరి తీరం సిద్ధం

రాజమహేంద్రవరం : మహాశివరాత్రికి రాజమహేంద్రవరం గోదావరి ఘాట్‌ల వద్ద స్నానం ఆచరించేందుకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని నగరపాలక సంస్థ అధికారులు తెలిపారు. .పుష్కరాలరేవు, గౌతమి ఘాట్, వీఐపీ ఘాట్‌లను అధికారులు పరిశీలించారు.అలాగే నగరంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా రేవులకు వెళ్లే మార్గాల్లో ట్రాఫిక్ పోలీసులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతీ రేవులోను ప్రజలకు సూచనలు ఇచ్చే పబ్లిక్ అడ్రాసింగ్ సిస్టమ్ ఉండాలని అధికారులను ఆదేశించారు. కార్పొరే షన్, మెడికల్, ఫిషరీస్, పోలీస్, విద్యుత్ శాఖల అధికారులతో జాయింట్ కంట్రోల్ కమిటీని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఘాట్‌లో పారిశుధ్యం బాగుండాలని, రేవుల్లో గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని, భక్తులకు ఎలాంటి అసౌ కర్యం కలుగకుండా జాయింట్ కంట్రోల్ కమిటీ 24గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అధికారుల పర్యవేక్షణ అత్యంత కీలకమని చెప్పారు. మహిళలు బట్టలు మార్చుకునేందుకు తాత్కాలిక గదులు ఏర్పాటు చేయాలన్నారు.

# మండలిలో వైసిపి ,టిడిపిల మధ్య మాటల యుద్ధం

## గవర్నర్‌కు ధన్యవాద తీర్మానంలో వైకాపా విమర్శలు

## తిప్పికొట్టిన మంత్రి లోకేశ్

అమరావతి : ఏపీ శాసనమండలిలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాల తీర్మానంపై చర్చలో భాగంగా కూటమి, వైసీపీ ఎమ్మెల్సీల మధ్య రగడ చోటు చేసుకుంది. వాడీ వేడీ చర్చ జరగింది. అధికార పార్టీ తీరును ఎమ్మెల్సీ వదురు కళ్యాణి ఎండగట్టారు. హామీలు ఇచ్చి అమలు చేయలేదని, వలంటీర్లను తొలగించారని, ఇష్టం వచ్చినట్లుగా విద్యుత్ చార్జీలు పెంచారని అన్నారు. అలాగే ఉద్యోగాల కల్పన అంశంపై మండలిలో వైసీపీ.. టీడీపీ మధ్య మాటల యుద్ధం నడిచింది. గవర్నర్ ప్రసంగం అంశంలో తెలుగు.. ఇంగ్లీష్‌లో ప్రచురణల మధ్య తేడా ఉంది అంటూ గందరగోళం నెలకొంది. ప్రజలను ఇబ్బంది పెడుతూ సుపరిపాలన అని చెప్పడం కూటమి ప్రభుత్వానికి ఎంత వరకు సమంజసమని వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్సీ కల్యాణి ప్రశ్నించారు. గవర్నర్‌తో అబద్దాలు చెప్పించారని మండిపడ్డారు. నాలుగు లక్షల మంది ఉద్యోగాలు కల్పించామని స్పష్టంగా గవర్నర్ ప్రసంగంలో ఉందని వైసీపీ ఎమ్మెల్సీ అన్నారు. దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ.. 'మేము ఉద్యోగాలు ఇచ్చామని ఎక్కడా చెప్పలేదు.. ఉద్యోగ అవకాశాలు కల్పించామనే చెప్పాం.. నియమించామని చెప్పలేదు' అని స్పష్టం చేశారు. వైసీపీ సభ్యులు వాస్తవాలు మాట్లాడాలన్నారు. వాకౌట్ చేయొద్దని.. అన్నింటిపైనా చర్చిద్దామని తెలిపారు. ఇంగ్లీష్ మీడియం కావాలని అంటారు... మళ్ళీ ఇంగ్లీష్‌లో చెప్తే ఇబ్బంది అంటారని మంత్రి అన్నారు. గవర్నర్ ప్రసంగం తెలుగు అనువాదంలో తేడా ఉందని.. తప్పుంటే మార్చుకుంటామని చెప్పండి అని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏపీ ఎంపీలపై ఆధారపడి ఉందంటూ వైసీపీ ఎమ్మెల్సీ చేసిన వ్యాఖ్యలను మంత్రి లోకేష్ తప్పుబట్టారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రానికి మద్దతు తెలిపామని స్పష్టం చేశారు. కేంద్రం మెడలు వంచి నిధులు తీసుకొస్తామని ఆనాడు పులివెందుల ఎమ్మెల్యే అన్నారని.. ఏమైందని అని ప్రశ్నించారు. ఐదేళ్లలో రాష్ట్రానికి చేసిందేంటి అని వైసీపీని నిలదీశారు. ఆనాడు రాష్ట్రాన్ని కాపాడాలని ప్రధాని మోదీని చంద్రబాబు, పవన్ కోరారని.. దానిలో భాగంగా ఇప్పుడు రైల్వేజోన్‌ను తీసుకొచ్చామని.. పోలవరం నిధులు, అమరావతికి నిధులు తీసుకొచ్చామని తెలిపారు. విశాఖ ఉక్కును కాపాడింది ఎన్డీఏ ప్రభుత్వమన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం ఏపీకి చాలా చాలా అవసరమన్నారు. ఎలాంటి కండిషన్లు పెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాలకు కోసం టీడీపీ, జనసేన చేరామని.. అన్‌కండిషనల్‌గా మద్దతు తెలుపుతామన్నారు. ఐదేళ్లలో వైసీపీ తీసుకురాని నిధులను.. తొమ్మిది నెలలో రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. అలాగే వైసీపీ నేతలకు కూడా మంత్రి స్టాం÷-రగ్ వార్నింగ్ ఇచ్చారు. ఎవరైతే చట్టాలను ఉల్లంఘించి టీడీపీ నేతలు, కార్యకర్తలపై దాడి చేశారో వారిని వదిలే ప్రసక్తే లేదని.. మార్క్ మై వర్డ్స్ అంటూ హెచ్చరించారు. ఏపీ శాసనమండలిలో ఇంగ్లీష్ మీడియంపై రగడ చోటు చేసుకుంది. ఇంగ్లీష్ మీడియం లేకుండా సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు ఎలా వస్తాయని వైసీపీ ఎమ్మెల్సీ మాధవ్ ప్రశ్నించగా.. హోంమంత్రి అనిత ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. వైసీపీ సభ్యులు తెలుగును అవమానిస్తున్నారని మండిపడ్డారు. తెలుగు మీడియంలో చదువుకున్న ఎంతో మంది ఉన్నత స్థానానికి వెళ్లారని.. ఆ విషయం వైసీపీ ఎమ్మెల్సీలకు తెలియదా అంటూ మండిపడ్డారు. వెంటనే వైసీపీ సభ్యులు తమ మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతకుముందు మంత్రులు గొట్టిపాటి, డోలా బాలవీరాంజనీయ స్వామి,తదతరులు కూడా వైసిపి అతస్యాల ప్రచారాన్ని ఖండించారు. అయితే మంత్రులు పదేపదే లేచి అడ్డుకోవడంపై ఛైర్మన్ మోషెన్ రాజు అభ్యంరతం వ్యక్తం చేశారు.

# మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబు

## పలు ఆలయాల్లో ప్రత్యేకంగా శివరాత్రివేడుకలు

కడప : జిల్లాలో ప్రసిద్ధి గాంచిన శైవక్షేత్రం పొలతల. పార్వతీ సమేత మల్లికార్జునస్వామి దేవస్థానం మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు ముస్తాబైంది. పెండ్లిమర్రి మండలం గంగనపల్లె గ్రామ పంచాయతీ శేషాచల పర్వత శ్రేణుల్లోని పాలకొండల్లో పొలతల మల్లికార్జునుడు కొలువై ఉన్నాడు. ఇక్కడికి వచ్చే భక్తుల కోర్కెలు తీరుస్తూ కొంగు బంగారంగా విరాజిల్లుతున్నాడు. ప్రతి ఏటా శివరాత్రి పర్వదినం రోజు రాష్ట్ర నలుమూలల నుంచే కాక కర్ణాటక నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. ఈ క్షేత్రంలో మల్లికార్జునుడితో పాటు పార్వతీదేవి, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఏడుగురు అక్కదేవతలు, పులిబండెన్న, వినాయక, సుబ్రమణ్యస్వామి, కాశిరెడ్డినాయనస్వాములు నిత్యం ప్రజలచే పూజలు అందుకుంటున్నారు. పొలతల క్షేత్రంలో గత కొన్ని సంవత్సరాల నుంచి కాశిరెడ్డినాయన ఆశ్రమం వారు నిత్యాన్నదానం నిర్వహిస్తున్నారు. కాశిరెడ్డినాయన కూడా ఈ క్షేత్రంలో పర్యటించి పూజలు నిర్వహిం చారని ఆలయ పెద్దలు తెలియజేశారు. మహాశివరాత్రి సందర్భంగా లక్షల మంది భక్తులకు అన్నిరకాల వంటలను అన్నదాన సత్రం సిద్ధం చేస్తుంది. పొలతలకు చేరే మార్గం పొలతలకు వెళ్లేందుకు ఆర్టీసీ వారు బస్సులను ఏర్పాటు చేశారు. కడప, ప్రొద్దుటూరు, పులివెందుల, రాయచోటిల నుంచి బస్సు సౌకర్యం కలదు. కడప నుంచి మూలవంక మీదుగా 22 కిలోమీటర్ల దూరంలో పొలతల క్షేత్రం ఉంది. పులివెందుల వైపు నుంచి వచ్చే వారు వెల్లటూరు మీదుగా చేరవచ్చు. పొలతల క్షేత్రంలో సోమవారం నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. బుధవారం మహాన్యాసపూర్వక రుద్రాభిషేకంతో పాటు 10 గంటలకు ముత్యాల తలంబ్రాలతో స్వామి వారి కల్యాణం ఉంటుందన్నారు. ఇకపోతే లంకమల అభయారణ్యంలో వెలసిన నిత్యపూజస్వామి ఆలయం భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతోంది. మండలంలోని వంతాటిపల్లె గ్రామానికి 13 కిలోమీటర్ల దూరంలోని లంకమల అభయారణ్యంలో 600 ఏళ్ల క్రితమే ఉద్భవలింగం వెలసినట్లు ప్రచారం. ఈ ఉద్భవలింగానికి ప్రతినిత్యం సమీప కొలనులో అక్కదేవతల స్నానాలు చేసి ఎంతో పవిత్రంగా పూజలు నిర్వహించేవారని ప్రతీతి. 1500వ సంవత్సరంలో పెన్నానది ఒడ్డున ఉన్న మూలపల్లె గ్రామానికి చెందిన అయ్యావారురెడ్డి స్వామి బాలుడుగా ఉన్నప్పుడు గోవుల మందలో నుంచి ఒక గోవు అదృశ్యమై ప్రతిరోజూ ఉద్భవలింగం వద్దకు వెళ్లి పాలు ఇచ్చి వచ్చేది. ఆ దృశ్యాన్ని అయ్యావారురెడ్డి స్వామి చూసి మరుసటి రోజున ఆవును వెంబడించి ఉద్భవలింగం ఉన్న చోటును కనుగొన్నారు. ఈ గోవు పాలను ప్రతినిత్యం నిత్యపూజస్వామి స్వీకరించే వారని ఒక కథ ప్రచారంలో ఉంది. అనంతరం పరమేశ్వరుడు అయ్యావారురెడ్డి స్వామి వారికి నాలుకపై బీజాక్షరాలు రాసి భక్తుడిగా చేసుకున్నారని పూర్వీకులు చెబుతున్నారు. మహాశివరాత్రి పర్వదినాన, కార్తీక మాసాల్లో స్వామికి వైభవంగా పూజలు జరుగుతాయి. నిత్య పూజ స్వామి వద్దకు వెళ్లే భక్తులు మొదట పంచలింగాల స్వామికి పూజలు నిర్వహిస్తారు. అక్కడ చెన్నకేశవ స్వామి ఆలయం, అక్కదేవతల విగ్రహాలకు పూజలు చేస్తారు. అక్కడి నుంచి నాలుగు కిలోమీటర్ల దూరంలో కొండవాలు కింద వెలసిన ఉద్భవలింగం కొండ లోపలిభాగంలో శివపార్వతుల విగ్రహాలు ఉన్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా నిత్య పూజస్వామిని దర్శించుకునేందుకు జిల్లా నుంచే కాకుండా కర్నూలు, అనంతపురం, చిత్తూరు, నెల్లూరు తదితర దూర ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారు. భక్తులు పంచలింగాల గుడి వద్ద దారి పొడవునా అన్నదానం, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేస్తారు.

# గవర్నర్ ప్రసంగం సందర్భంగా వైకాపా తీరు గర్హనీయం

## సభ్యత మరచి ప్రవర్తించిన మాజీ సిఎం

## స్పీకర్ అయ్యన్నపాత్రుడు అసహనం

అమరావతి : అసెంబ్లీలో వైకాపా సభ్యుల ప్రవర్తనపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాల రెండోరోజు సభ ప్రారంభం కాగానే ఆయన మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం సమయంలో వైకాపా సభ్యులు వ్యవహరించిన తీరు సరికాదన్నారు. సీఎంగా పనిచేసిన వ్యక్తి సభ్యత మరిచి ప్రవర్తించారని జగన్‌ను ఉద్దేశించి అయ్యన్న వ్యాఖ్యానించారు. తన పార్టీ సభ్యుల తీరును నియంత్రించాల్సింది పోయి కూర్చుని నవ్వుకుంటారా? అని నిలదీశారు. బొత్స వంటి సీనియర్ నేత పక్కనే ఉండి కూడా జగన్ చేసేది తప్పని చెప్పలేదని ఆక్షేపించారు. రానున్న రోజుల్లో ఇలాంటివి జరగడానికి వీల్లేదని.. ఇకనైనా జగన్ విజ్ఞతతో వ్యవహరించాలన్నారు. ఇదిలావుంటే 'సాక్షి' మీడియాకు ప్రివిలేజ్ నోటీసులు ఇవ్వాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిర్ణయించారు. సభా హక్కుల కమిటీకి ఆ పత్రిక కథనాలను రిఫర్ చేశారు. ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు జరగకుండా రూ.కోట్లు వెచ్చించారంటూ తప్పుడు కథనం రాశారని నందికొట్కూర్ ఎమ్మెల్యే జయసూర్య సభ దృష్టికి తీసుకొచ్చారు. సాక్షి మీడియాపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో స్పీకర్ స్పందిస్తూ సభా హక్కుల కమిటీకి రిఫర్ చేశారు.

# సభలో జగన్ తీరు సరికాదు

## 11 సీట్లు వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలి

## జగన్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే గంటా

విశాఖపట్టణం : ఏపీ అసెంబ్లీలో వైసీపీ సభ్యులు ప్రవర్తించిన తీరు ఇప్పుడు రాష్ట్రంలో హాట్‌టాపిక్ నిలిచింది. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని చెప్పిన జగన్ పీచేముడ్ అన్నట్లుగా సోమవారం శాసనసభకు వచ్చారు. కానీ గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో వైసీపీ సభ్యులు గందరగోళం సృష్టించినప్పటికీ జగన్ నవ్వుతూ కూర్చున్నారే తప్ప వారిని అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. సభలో జగన్ ప్రవర్తించిన తీరుపట్ల అధికారపక్షం తీవ్రస్థాయిలో విరుచుకుపడుతోంది. కేవలం అటెండెన్స్ కోసమే జగన్ అసెంబ్లీకి వచ్చారని ధ్వజమెత్తుతోంది. ఈ వ్యవహారంపై తాజాగా టిడిపి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ రావు స్పందిస్తూ.. జగన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు.ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సీనియర్ మోస్ట్ రాజకీయ నాయకులని.. జగన్‌కు చంద్రబాబు సమకాలీకుడు కాదని ఆయన గ్రహించాలన్నారు. 11 సీట్లు వచ్చిన జగన్ అసెంబ్లీలో మూసుకొని కూర్చోవాలంటూ కామెంట్స్ చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పు ను స్వాగతించకుండా జగన్ వ్యవరిస్తున్న తీరు సరికాదన్నారు. జగన్ ప్రజల సమస్యలు గాలికొదిలేసి ప్రతిపక్ష హోదా కోసం ఆరాటపడుతున్నారని మండిపడ్డారు. 11 సీట్లు ఉన్న జగన్‌కు ప్రతిపక్ష హోదా అడిగే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. ఆనాడు అసెంబ్లీలో చంద్రబాబు మీద, ప్రతిపక్ష హోదాపై జగన్ మాట్లాడిన వీడియో క్లిప్స్‌ను ఈ సందర్భంగా గంటా మీడియా సమావేశంలో ప్రదర్శించారు. జగన్ వైఖరి నచ్చకపోవడం వల్లనే విజయ సాయి రెడ్డి వెళ్లి పోయారని... ఇంకా ఎంతో మంది పార్టీ వీడడానికి రెడీగా ఉన్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అనర్హత వేటు నుంచి తప్పించుకోవడానికి జగన్ నిన్న అసెంబ్లీకి వచ్చారని గంటా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ఈనెల 27న జరుగుతోందన్నారు. పాకలపాటి రఘువర్మకు కూటమి పార్టీలు మద్దతు ప్రకటించామని తెలిపారు. ఆయనను అందరూ గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయుల పాత్ర సమాజంలో ఎంతో ఉందన్నారు. వైసీపీ హయాంలో విద్యాశాఖ, ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్యం వహించిందని అన్నారు. ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద పెట్టిన ఘనత జగన్ సర్కార్ దే అంటూ మండిపడ్డారు. విద్యా రంగం అభివృద్ధి కోసం రఘువర్మను గెలిపించాలని కోరారు.

# కోటప్పకొండకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

## రద్దీకి అనుగుణంగా ప్రత్యేక ట్రిప్పులు

గుంటూరు : కోటప్పకొండ తిరునాళ్ల సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లాలో ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండతో పాటు ఇతర ఆలయాలకు సోమవారం నుంచి అదనపు బస్సులను నడపనున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. భక్తులకు రద్దీకి అనుగుణంగా బస్సులను ఏర్పాటు చేశామన్నారు. నరసరావుపేట, చిలకలూరిపేట, కోటప్పకొండ కింద, పైనతో పాటు ఇతర శైవక్షేత్రాలలో మొత్తం క్యాంపులను ఏర్పాటు చేసి నిరంతరం సిబ్బంది పర్యవేక్షించనున్నట్లు ఆర్ఎం తెలిపారు. అలానే మార్గమధ్యంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు మొబైల్ టీమ్‌లను ఏర్పాటు చేశారు. కోటప్పకొండ పైకి, కిందకి రాకపోకల కోసం ప్రత్యేకంగా బస్సులను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. సాధారణ భక్తులతో పాటు వీఐపీల కోసం ప్రత్యేక బస్సులను కేటాయించినట్లు ఆర్ఎం తెలిపారు. రెండు మూడు రోజుల పాటు భారీ సంఖ్యలో బస్సులను తిప్పుతారు. గుంటూరు నుంచి చిలకలూరిపేట మీదుగా కోటప్పకొండకు చేరుకునే వీలుంది. గుంటూరు నుంచి నరసరావుపేట మీదుగా కోటప్పకొండకు వెళ్లవచ్చు.అటు చిలకలూరిపేట రోడ్డులో, ఇటు నరసరావుపేట వైపు కూడా ప్రత్యేకంగా బస్‌స్టేషన్ ఏర్పాటు చేసారు. వందలాది బస్సులు వెంట వెంటనే తిరుగుతుంటాయి. రాత్రి అయ్యేసరికి కొండ వద్ద జనసంద్రమై ఉంటుంది.కార్తీకమాసంలో కొండ పైకి సోమవారం, ఆదివారం రోజుల్లో బస్సులు తిరుగుతాయి. నరసరావుపేట, కోటప్పకొండ, చిలకలూరిపేటకు నిత్యం బస్సులు తిరుగుతుంటాయి.

# పట్టిసీమలో శివరాత్రి వేడుకలు

## దైవదర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు

ఏలూరు : మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టిసీమలో సకల ఏర్పాట్లు చేశారు. .పోలవరం మండలం పట్టిసీమ రేవులో దైవదర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ఉత్సవ కమిటీ నిర్వాహకులు అన్నారు. తాటాకు పందిళ్లకు, మరుగుదొడ్లు, లైటింగ్, బారికేడ్లను ఏర్పాటు చేశారు. అందరి సహకారంతో ఉత్సవాలను విజయవంతం చేస్తామని, అందుకు అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేసామని అన్నారు. గూడెం మండలం వీరంపాలెంలోని బాలాత్రిపుర సుందరీదేవి పీఠంలో మహాశివరాత్రి ఉత్సవాలు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించనున్నారు. స్వామివారి దర్శనార్థం ఆలయానికొచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ప్రాంగణంలో అన్ని ఏర్పాట్లు చేశారు. మంగళ వాయిద్యాలతో వేదమంత్రాలతో ఆలయ ప్రదక్షిణ, యాగశాల ప్రవేశం, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచన, దీక్షాధారణ, మహావిద్య పారాయణ, వేదపారాయణ, సర్వదేవతా ఆవాహనం, గోపూజ, సూర్యనమస్కారాలు, మహాలింగార్చన, స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం, మేథా సరస్వతి అమ్మవారికి లక్షపుష్పార్చన, విశ్వేశ్వరస్వామివారికి లక్ష బిల్వార్చన, ఆధ్యాత్మిక ఉపన్యాసం, భూప్రస్తార శ్రీచక్రార్చనతో ఉత్సవాలను ప్రారంభిస్తారు. తెల్లవారుజాము నుంచి స్పటికలింగేశ్వర స్వామివారికినదీ జలాలతో అభిషేకాలు, 5 గంటల నుంచి భక్తులకు స్వామివారి దర్శనం, వేదపారాయణ, రుద్రపారాయణ, రుత్వికులతో మహన్యాస పఠనం, మహాదేవునికి 12 రకాల విశేష ద్రవ్యాలతో మహాకుంభాభిషేకం చేస్తారు. విశ్వేశ్వర స్వామివారికి 11 లక్షల రుద్రాక్షలతో అర్చన, సర్వదేవతా హోమం, సంపూర్ణ పూర్ణాహుతి ఉంటుందని నిర్వాహకులు వెల్లడించారు.

# మన్నేపల్లిలో శివరాత్రి రోజు విష్ణుపూజ

గుంటూరు : శివరాత్రి రోజు పరమశివుడికి పూజలు జరగడం సహజం. కానీ బొల్లాపల్లి మండలం మన్నేపల్లిస్వామి ఆలయంలో తిరునాళ్ల, వేంకటేశ్వరస్వామి కల్యాణం నిర్వహించడం ప్రత్యేకత. ఇక్కడ శ్రీనివాసుడు మీసాలతో భక్తులకు దర్శనమిస్తాడు. స్వామిని కొలిచినవారికి సంతాన భాగ్యం కలుగుతుందని నమ్మకం. శివరాత్రి సందర్భంగా గుడికి వచ్చే భక్తుల కోసం దేవాదాయశాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. వినుకొండకు 46కి.మీ దూరంలో బొల్లాపల్లి మండలం రావులాపురం పంచాయతీ పరిధిలోని కొండపైన మన్నేపల్లి పేరుతో వేంకటేశ్వరస్వామి వెలిశాడని భక్తుల నమ్మకం. శ్రీమహావిష్ణువు శ్రీనివాసుని అవతారంలో కలియుగ వైకుంఠం తిరుమలకు చేరడానికి ముందుగా ఈ కొండకు వచ్చారని ప్రతీతి. శివరాత్రి సందర్భంగా గుంటూరు జిల్లాతో పాటు ప్రకాశం జిల్లా నుంచి వేలాదిగా భక్తుల తరలివస్తారు. శ్రీనివాసుడితోపాటు లక్ష్మినరసింహస్వామి, ఆదిలక్ష్మీ అమ్మవారు విగ్రహాలు ఉన్నాయి. అందుకే ఇది మన్నేపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంగా ప్రసిద్ధికెక్కింది. వినుకొండ డిపో నుంచి నేరుగా దేవాలయం వరకు తిరునాళ్ల రోజు బస్సులు తిరుగుతాయి.

# యాగంటిలో శివరాత్రి ఏర్పాట్లు

కర్నూలు : శివరాత్రిని పురస్కరించుకొని యాగంటి క్షేత్రం ఉమామహేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈవో తెలిపారు. క్యూలైన్ల వెంట చలువ పందిళ్లు, అవసరమైన చోట శామియానాలు, లైటింగ్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. దాతల సహకారంతో మజ్జిగ పాకెట్లను భక్తులకు అందించనున్నట్లు తెలిపారు. వివిధ ప్రాంతాలనుంచి వచ్చే భక్తులు వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేశామన్నారు. ఆలయంలో శానిటైజేషన్ పూర్తి చేసి అవసరమైన చోట టస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేశామన్నారు. భక్తుల స్నానాల కోసం ప్రత్యేక ట్యాంకులు, కొళ్ళాయి సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవసరమైన భక్తులకు ఉచితంగా మందులు పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేశామన్నారు.



# మీడియాను షేక్ చేసిన నాని

## హిట్ దిథర్ట్ కేస్ టీజర్‌తో మెప్పించిన నాని

నేచురల్ స్టార్ నాని పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన 'హిట్: ది థర్డ్ కేస్' టీజర్‌తో ఫ్యాన్స్‌ను మెప్పించడే కాకుండా సోషల్ మీడియాను షేక్ చేశారు. టీజర్ విడుదల తర్వాత సినిమాపై విపరీతమైన బజ్ క్రియేట్ అయింది. విడుదలైన 24 గంటల్లోనే మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకొని రికార్డులు సొంతం చేసుకుంటోంది. ఈ మధ్యనే విడుదలైన విజయ్ దేవరకొండ 'కింగ్ డమ్' టీజర్ యూట్యూబ్ వ్యూస్‌ను 'హిట్ 3' బీట్ చేసింది. విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'కింగ్‌డమ్'. పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సినిమా టీజర్ ఇటీవల విడుదలైంది. ఎన్టీఆర్ చెప్పిన వాయిస్ ఓవర్‌తో మొదలైన ఈ టీజర్ సినిమాపై అంచనాలు పెంచింది. ఇప్పటివరకు దీనికి 15 మిలియన్ల వ్యూస్ వచ్చాయి. నాని హీరోగా రూపొందుతున్న 'హిట్ 3' టీజర్ ప్రస్తుతం ట్రెండ్ క్రియేట్ చేస్తోంది. కేవలం 24 గంటల్లోనే 16 మిలియన్లకు పైగా వ్యూస్ సొంతం చేసుకుంది. దీంతో విజయ్ దేవరకొండ రికార్డును నాని బీట్ చేశారంటూ అభిమానులు పోస్టులు పెడుతున్నారు. నాని హీరోగా రూపొందుతున్న ఈ చిత్రానికి శైలేశ్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో నాని పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో అర్జున్ సర్కార్‌గా కనిపించనున్నారు. మే 1న ఈ చిత్రం విడుదల కానుంది.



# నేను లింగ వివక్షను ఎదుర్కొన్నా : జ్యోతిక

ప్రముఖ నటి జ్యోతిక గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. తెలుగుతో పాటు తమిళం హిందీ సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో మాస్, ఠాగూర్, షాక్ వంటి సినిమాల్లో నటించి సూపర్ హిట్లు అందుకుంది. తమిళ హీరో సూర్యను ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈ భామ ఆ తర్వాత చెన్నైకి షిఫ్ట్ అయ్యింది. అయితే దాదాపు 26 ఏండ్ల తర్వాత మళ్లీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది జ్యోతిక. ఇప్పటికే రాజ్ కుమార్ రావు నటించిన శ్రీకాంత్ సినిమాతో పాటు షైతాన్ సినిమాలో హీరోయిన్‌గా నటించి ప్రశంసలు అందుకుంది. ఇక ఆమె ప్రధాన పాత్రలో తెరకెక్కిన తాజా వెబ్ సిరీస్ 'డబ్బా కార్టెల్' ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఫిబ్రవరి 28 నుంచి ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది జ్యోతిక. తాజాగా ఒక ప్రమోషన్‌లో మాట్లాడుతూ.. తాను కూడా లింగ వివక్షను ఎదుర్కొన్నట్లు తెలిపింది. లింగ వివక్ష అనేది ప్రస్తుతం రోజువారిలో జరిగే ఒక విషయంగా మారిపోయింది. నేను సూర్యను పెళ్లి చేసుకున్నా కూడా సమాజంలో ఇప్పటికి లింగ వివక్షను ఫేస్ చేస్తూనే ఉన్న. నేను ఎప్పుడైన ఇంటర్వ్యూలలో సూర్యని పెళ్ళి చేసుకున్నందుకు అదృష్టవంతురాలిని అని చెబితే.. ప్రజలు సూర్య చాలా మంచి వాడు అంటారు. అదే విషయంలో సూర్య నన్ను పెళ్లి చేసుకుని అతడు సంతోషంగా ఉన్నాడని చెబితే.. సూర్య ఎంత మంచి వాడు భార్య గురించి ఇంతలా ఆలోచిస్తున్నాడు అంటారు. ఇందులో నేను ఎక్కడ కనిపించను. ఎందుకంటే సమాజం అలా చిత్రీకరిస్తుంది. చివరికి వస్తువుల విషయంలో కూడా మేము లింగ వివక్షను ఎదుర్కొంటాం. నేను ఒక కారు లేదా ఇంకా ఏదైన వస్తువు కొన్నప్పటికి దాని ఫీచర్లు చూడాల్సింది వేరొకరు అనే ధోరణి ఉంది. ఎందుకంటే ఆడవాళ్లు బాగా నిర్ణయాలు తీసుకోలేరు అనే చిన్నచూపు ఉంటుంది. కొన్నిసార్లు అయితే ఇది మా గుర్తింపుకి కూడా సంక్షోభం కలిగించే స్థాయికి చేరుకుంటుందని ఆమె పంచుకుంది.



# మోదీ పిలుపు... రజనీకాంత్, చిరంజీవిని నామినేటెడ్ చేసిన మోహన్‌లాల్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఊబకాయంపై పోరాడాలని ప్రజలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 24, 2025న మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా.. ఊబకాయం సమస్యను ప్రస్తావించి, దీన్ని ఎదుర్కోవడానికి తక్కువ నూనె వాడాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా, మోహన్‌లాల్‌తో సహా 10 మంది ప్రముఖులను ఈ ఉద్యమంలో భాగం కావాల్సిందిగా నామినేట్ చేశారు. అయితే ప్రధాని మోదీ తనను నామినేట్ చేయడంపై తాజాగా స్పందించారు మోహన్ లాల్. ఊబకాయం సమస్యపై పోరాటానికి నాయకత్వం వహిస్తున్నందుకు ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు. ఇలాంటి ఆలోచనలతోనే ఆరోగ్యకరమైన భారతదేశాన్ని రూపొందించగలం. అధిక నూనె వినియోగాన్ని తగ్గించడం వలన ఊబకాయం నుంచి బయటపడడంతో పాటు సరైన దిశగా ఒక అడుగు ముందుకు వేయవచ్చు. ఈ మిషన్‌లో చేతులు కలిపేందుకు నేనూ 10 మందిని నామినేట్ చేస్తున్నా. అంటూ అగ్ర నటుడు చిరంజీవితో పాటు సూపర్ స్టార్ రజనీకాంత్, దుల్కర్ సల్మాన్, ఉన్ని ముకుందన్, దర్శకుడు ప్రియ దర్శన్, టోవినో థామస్, మేయర్ రవి, మంజు వారియర్, కళ్యాణి ప్రియదర్శన్‌లను నామినేట్ చేశాడు మోహన్ లాల్.





# సుప్రీంకోర్టులో దిల్‌రాజ్‌కు రిలీఫ్

మిస్టర్ పర్‌ఫెక్ట్' కాపీరైట్ కేసు సుదీర్ఘ కాలంగా కొనసాగుతోంది. దర్శకుడు దశరథ్, నిర్మాత దిల్‌రాజు తన నవల 'నా మనసు కోరింది నిన్నే' సినిమాను రూపొందించారని ముమ్మిడి శ్యామల రాణి ఫిర్యాదు చేశారు. సినిమా 2011లో విడుదల కాగా, 2017లో ఫిర్యాదు నమోదు అయింది. శ్యామలారాణి ఫిర్యాదుపై ట్రయల్ కోర్ట్‌లో విచారణ జరిగింది. 2019లో దిల్ రాజు, దశరథ్‌లపై చర్యలు తీసుకోవాలని ట్రయల్ కోర్ట్ ఆదేశించింది. ట్రయల్ కోర్ట్ ఇచ్చిన ఆదేశాలను కొట్టి వేయాలంటూ నిర్మాత దిల్ రాజు, దర్శకుడు దశరథ్‌లు సుప్రీం కోర్ట్‌ను ఆశ్రయించారు. వీరి తరపున ప్రముఖ లాయర్ నిరంజన్ రెడ్డి సుప్రీం కోర్ట్‌లో వాదించారు. సుప్రీం కోర్ట్‌లో దిల్ రాజు, దశరథ్‌కి ఊరట లభించింది. కాపీ రైట్ కేసులో తాత్కాలిక స్టే విధించిన సుప్రీం కోర్టు ధర్మాసనం సీరియస్ వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. ఈ సమస్యను త్వరగా చర్చల ద్వారా పరిష్కరించుకోవడం కోసం ప్రయత్నించాలని, లేదంటే ముందు ముందు మీ పిటీషన్‌దారులు ఇబ్బందుల్లో పడతారని నిరంజన్ రెడ్డితో అన్నారట. కాపీరైట్ చట్టం కింద నమోదు అయిన కేసు కాల పరిమితి ముగిసిన కారణంగా కేసు కొట్టి వేయాలని నిరంజన్ రెడ్డి సుప్రీం ధర్మాసనం ముందు వాదించారని తెలుస్తోంది. సుప్రీం కోర్ట్ ధర్మాసనం మాత్రం ఈ వివాదానికి చర్చల ద్వారా పరిష్కారంకు ప్రయత్నాలు చేయాలని సూచించింది. సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న ఈ వివాదానికి చర్చల ద్వారా పరిష్కారం సాధ్యమేనా అనేది చూడాలి. ప్రభాస్ హీరోగా కాజల్ అగర్వాల్, తాప్సి హీరోయిన్స్‌గా నటించిన 'మిస్టర్ పర్‌ఫెక్ట్' సినిమాను దశరథ్ దర్శకత్వంలో దిల్ రాజు నిర్మించారు. 2011, ఏప్రిల్ 20న విడుదలైన ఈ సినిమా సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకుంది. సాధారణంగా సినిమా విడుదలైన వెంటనే కాపీరైట్ వివాదం మొదలవుతుంది. కానీ మిస్టర్ పర్‌ఫెక్ట్ విడుదలైన దాదాపు ఏడేళ్లకు శ్యామలారాణి మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో నిర్మాత, దర్శకుడిపై ఫిర్యాదు చేసింది. తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఎన్నో సినిమాలకు కాపీరైట్ వివాదం చుట్టుముట్టిన విషయం తెల్సిందే. అయితే కొన్నాళ్ల తర్వాత చర్చల ద్వారా పరిష్కారం లేదంటే, మరో విధంగా పరిష్కారం చేయడంతో వివాదం సద్దుమణుగుతుంది. కానీ మిస్టర్ పర్‌ఫెక్ట్ సినిమా విడుదల అయ్యి దాదాపుగా 15 ఏళ్లు అవుతున్నా వివాదం కంటిన్యూ అవుతుంది. ప్రస్తుతానికి తాత్కాలిక స్టే లభించినా ముందు ముందు ఎలాంటి పరిస్థితులను నిర్మాత దిల్ రాజు, దర్శకుడు దశరథ్ ఎదుర్కోవాల్సి వస్తుందో అనేది చూడాలి.



# తప్పుడు వార్తలు ప్రచారం చేయడం సిగ్గుచేటు : ప్రీతిజింటా

పార్టీపై బాలీవుడ్ ప్రముఖ నటి ప్రీతి జింటా తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యూ ఇండియా కో ఆపరేటివ్ బ్యాంక్‌లో ఆమె తీసుకున్న రూ.18 కోట్ల రుణం మాఫీ అయ్యేందుకు నటి తన సోషల్ మీడియా ఖాతాలను బీజేపీకి అప్పగించిందని కేరళ కాంగ్రెస్ పార్టీ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ చేసిన ఆరోపణలపై నటి తాజాగా స్పందించింది. ఈ మేరకు హస్తం పార్టీపై తీవ్ర స్థాయిలో మండిపడింది. తన సోషల్ మీడియా ఖాతాలను తానే సొంతంగా నిర్వహించుకుంటున్నానని స్పష్టం చేసింది. ఎవరికీ ఇవ్వలేదని తెలిపింది. తన రుణాన్ని ఎవరూ మాఫీ చేయలేదని పేర్కొంది. పదేండ్ల కిందటే బ్యాంకు నుంచి తాను రుణం తీసుకొని తీర్చేశానని స్పష్టం చేసింది. కాంగ్రెస్ పార్టీ చేసిన పోస్ట్ చూసి తాను షాక్ అయ్యానని చెప్పింది. తనపై ఇలా తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. కాగా, సోమవారం కేరళ కాంగ్రెస్ పార్టీ ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టింది. నటి ప్రీతి జింటా తన సోషల్ మీడియా ఖాతాలను బీజేపీకి అప్పగించినందుకు న్యూ ఇండియా కో ఆపరేటివ్ బ్యాంక్‌లో ఆమె తీసుకున్న రూ.18 కోట్ల రుణం మాఫీ అయ్యిందని ఆ పోస్ట్‌లో ఆరోపించింది. గత వారం ఆ బ్యాంకును మూసేయడంతో డిపాజిటర్లు రోడ్డున పడ్డారని పేర్కొంది. ఈ మేరకు ఈ పోస్ట్‌కు ప్రీతి జింటా ఫొటోను చూడా జత చేసింది. దీనిపై నటి తాజాగా స్పందించింది.



# జపాన్‌కు వెళ్లనున్న దేవర

కొరటాల శివ, ఎన్టీఆర్ కాంబోలో దేవర చిత్రం వచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని దక్కించుకుంది. ఇక ఈ చిత్రాన్ని ఇప్పుడు జపాన్ ఆడియెన్స్ ముందుకు తీసుకు రాబోతోన్నారు. ఈ క్రమంలో జపాన్ మీడియాతో వీడియో మీటింగ్ అరేంజ్ చేశారు. ఇలా జూమ్ మీటింగ్‌లోనే వారితో ముచ్చటించాడు ఎన్టీఆర్. ఇక ప్రస్తుతం ఎన్టీఆర్ దుబాయ్‌లోని పెళ్లి వేడుకల్లో సందడి చేస్తున్న సంగతి తెలిసిందే. నిర్మాత మహేష్ రెడ్డి కొడుకు నితేష్ రెడ్డి, కీర్తి పెళ్లి వేడుకల్లో టాలీవుడ్ టాప్ స్టార్లంతా కూడా సందడి చేస్తున్నారు. చూస్తుంటే ఎన్టీఆర్ అక్కడి నుంచే ఇలా ప్రమోషన్స్‌లో పాల్గొన్నట్టుగా కనిపిస్తోంది. మరి ఎన్టీఆర్ హైదరాబాద్‌లో ఎప్పుడు ల్యాండ్ అవుతాడో చూడాలి. దుబాయ్ నుంచి జపాన్‌కు వెళ్లి అక్కడే ప్రమోషన్స్‌లో సందడి చేస్తాడేమో చూడాలి. ఇక్కడ అయితే ప్రశాంత్ నీల్ ఆల్రెడీ సినిమా షూటింగ్ స్టార్ట్ చేశాడు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్‌ను షూట్ చేస్తున్నట్టుగా కనిపిస్తోంది. గుంపు, లాఠీ ఛార్జ్, పోలీసుల గొడవ సీన్లను ప్రశాంత్ నీల్ ప్లాన్ చేశాడని ఫోటో ద్వారా అర్థం అవుతోంది. ఇక ఎన్టీఆర్ మాత్రం ఇప్పుడు వార్ 2, నీల్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసుకునే పనిలో పడ్డాడు. ఈ రెండు ప్రాజెక్టుల తరువాత మళ్లీ కొరటాల శివ దేవర 2తో బిజీ అవుతాడని సమాచారం. అంతలోపు ఇతర దర్శకులు కథలు ఏమైనా పట్టుకొస్తే.. కొత్త ప్రాజెక్టుల్ని కూడా ప్రకటిస్తాడేమో చ్డూడాలి. తమిళం నుంచి అయితే వెట్రి మారన్ మన ఎన్టీఆర్‌తో పని చేసేందుకు రెడీగా ఉన్న సంగతి తెలిసిందే.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com